తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.APTEL / 2013 /50370

మంగళవారం 12.03.2024 | సంపుటి : 10 సంచిక : 242 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్







# కాంగ్రెస్‌లో బీఆర్‌ఎస్‌ఎల్పీ విలీనం?

## పార్లమెంట్ ఎన్నికల తర్వాత ముహూర్తం ఖరారు

### ఈ విషయాన్ని ముందే తేల్చిచెప్పిన జనంసాక్షి



రాజకీయ పునరేకీకరణ పేరిట ప్రతిపక్షమేలేకుండా చేయాలని భావించిన కేసీఆర్‌ను అదే వ్యూహంతో దెబ్బతీసేలా కాంగ్రెస్ ప్రణాళికలు రచిస్తోంది. బీఆర్‌ఎస్‌ఎల్పీని కాంగ్రెస్‌లో విలీనం చేసేందుకు అన్నివిధాలా రంగంసిద్ధం చేస్తోంది. ఈ అంశాన్ని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగానే ప్రస్తావించిన 'జనంసాక్షి' చెప్పినట్టుగానే రాష్ట్ర రాజకీయాల్లో త్వరలో భారీ మార్పులు జరగబోతున్నాయి. ఇప్పటికే పలువురు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ కావడం, ఇంకొందరు పరోక్షంగా ఆయనతో టచ్‌లోకి వెళ్లడం, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు పెద్దఎత్తున 'గులాబీ'ని వీడటం విలీన సంకేతాలను వెల్లడిస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికల అనంతరం బీఆర్‌ఎస్ ఎల్పీ విలీనానికి ముహూర్తం పెట్టినట్టు విశ్వసనీయంగా తెలుస్తుండగా.. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పట్టు కోసం కాంగ్రెస్ వ్యూహాలు రచిస్తోంది.

**ఇప్పటికే సీఎంతో రేవంత్‌తో టచ్‌లోకి పలువురు 'గులాబీ' ఎమ్మెల్యేలు**

**లోక్‌సభ ఎన్నికల్లో అంతర్గత సహకారానికి అంగీకారం**

**గ్రేటర్ పరిధిపైనే ప్రధాన దృష్టిపెట్టిన అధికార పార్టీ**

స్పెషల్ కరస్పాండెంట్/హైదరాబాద్ (జనంసాక్షి)

లోక్‌సభ ఎన్నికలకు ముందు బీఆర్‌ఎస్‌కు మరింత గడ్డు పరిస్థితులు ఎదురుకానున్నాయి. రెండ్రోజుల క్రితం ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మరికొందరు కీలక నేతలు బీఆర్‌ఎస్‌ను వీడి బీజేపీలో చేరడం ఆ పార్టీలో కలకలం రేపుతోంది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూడా కొంద రు ముఖ్య బీఆర్‌ఎస్ నేతలు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్, బీజే పీలో కి వెళ్లారు. జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్, పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేయడం సం చలనంగా మారింది. ఇదే బాటలో మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, కోనేరు కోనప్ప, తీగల కృష్ణారెడ్డి, తాజాగా

మిగతా 2లో..

## టీ'సాట్‌ను విస్తరించాలి

వ్యవసాయం, వైద్యంపైనా ప్రసారాలు చేయాలి

మీడియా అకాడమితో కలిసి పని చేయాలి

మీడియా అకాడమి చైర్మన్ శ్రీనివాసరెడ్డి

టీ'సాట్ సీఈవోగా బాధ్యతలు స్వీకరించిన బోదనపల్లి వేణుగోపాల్‌రెడ్డి



12లో

## ధరణిలో లక్ష అర్జీల పరిష్కారం

నిషేధిత భూముల్ని కేటీఆర్ కుటుంబానికి బదలాయించారు • ధరణి కమిటీ వెల్లడి

హైదరాబాద్(జనంసాక్షి): భూహక్కుల విషయంలో 2014 వర కూ అందరికీ సమాన న్యాయం ఉండే దని, ధరణి వల్ల 2015 తర్వాత రైతు లు భూహక్కుల్ని కోల్పోయారని ధరణి కమిటీ వ్యాఖ్యానించింది. సోమవారం కమిటీ సభ్యులు మీడియాతో మాట్లా డారు. గత ప్రభుత్వం

మిగతా 2లో..



# అమల్లోకి సీఏఏ..

## నోటిఫికేషన్ జారీచేసిన కేంద్ర హోంశాఖ

## సార్వత్రిక ఎన్నికల ముందు కేంద్రం కీలక నిర్ణయం


## నాలుగేళ్ల తర్వాత వాస్తవ రూపంలోకి చట్టం

న్యూఢిల్లీ(జనంసాక్షి):సార్వత్రిక ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వివాదా స్పద పౌరసత్వ సవరణ చట్టం- సీఏఏ 2019ను అమ ల్లోకి తెస్తూ కేంద్ర హోంశాఖ సోమవారం సాయంత్రం నోటిఫై చేసింది. ఈ చట్టం విధివిధానాలు, అమలు నిబంధనలను వెల్లడించింది. దీంతో నాలుగేళ్ల తర్వాత చట్టం వాస్తవ రూపంలోకి వచ్చింది. ఫలితంగా త్వర లోనే భారత పౌరసత్వ జారీ ప్రక్రియ ప్రారంభం కానుం ది. "నిబంధనలు ఇప్పటికే రూపొందించాం. ఈ ప్రక్రి యను చేపట్టడానికి ఒక ఆన్‌లైన్ పోర్టల్‌ను సైతం త యారు చేశాం. ప్రయాణ పత్రాలు లేకుండా భారత్‌లోకి అడుగు పెట్టిన వారు వచ్చిన ఏడాదిని చెబితే సరిపో తుంది. దరఖాస్తుదారులు మరే ఇతర పత్రాలను




సమర్పించాల్సిన అవసరం లేదు. ప్రక్రియ అంతా ఆన్‌లై న్‌లోనే ముగుస్తుందని అని కేంద్ర హోంశాఖ అధి కారు లు తెలిపారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్,

మిగతా 2లో..



# మేం గేట్లెత్తితే కారు పార్టీ ఖాళీ అవుతుంది జాగ్రత్త!

- సర్కారుపై కుట్రలు చెయ్యొద్దు • మరో గ్యారెంటీ అమలు
- ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని ప్రారంభించిన రేవంత్‌రెడ్డి
- ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు
- రూ.22,500 కోట్లతో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం
- భద్రాచలం రిటైనింగ్ వాల్‌కు రూ.500 కోట్లు
- మణుగూరు ప్రజాదీవెన సభలో ముఖ్యమంత్రి ప్రకటన

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(జనంసాక్షి): భారాస, భాజపా ఒక్కటై పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించా లని, తమ ప్రభుత్వాన్ని కూల్చేయాలని చూస్తున్నాయని సీఎం రేవం త్‌రెడ్డి ఆరోపించారు.మేం గేట్లు తెరిస్తే భారాసలో కేసీఆర్ కుటుంబ సభ్యులు తప్ప ఎవరూ ఉండరని వ్యాఖ్యానించారు. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి కాంగ్రెస్ 14 ఎంపీ సీట్లను గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చింది పార్టీ కార్యకర్తలే. ఖమ్మం జిల్లాలోని మొత్తం 10 సీట్లలో 9 స్థానాల్లో మమ్మల్ని గెలిపిం చినందుకు ప్రజలకు ధన్యవాదాలు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ఖమ్మం నుంచే ప్రారంభించాం. ఈ ఇళ్లు పేదలకు దేవాలయాలు. వీటి నిర్మా ణానికి రూ. 22,500 కోట్లు కేటాయించాం.

మిగతా 2లో..




## ఎన్నికల బాండ్ల వివరాలు ఇవ్వాల్సిందే

నేటిలోగా సమర్పించాలని ఎస్‌బీఐకి సుప్రీం ఆదేశాలు

అదనపు సమయం కోరడంపై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి

దిల్లీ(జనంసాక్షి):ఎన్నికల బాండ్ల వివరాల వెల్ల డికి భారతీయ స్టేట్ బ్యాంకు (ఎస్‌బీఐ) అదనపు స మయం కోరడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. మంగళవారంలోగా విరాళాల వివ రాలు వెల్లడించాలని ఆదేశించింది. ఈ మేరకు బ్యాంకు చేసిన అభ్యర్థనను తోసిపుచ్చింది. అలాగే ఆ సమాచారాన్ని మార్చి 15 సాయంత్రం 5 గంటల్లోగా బహిర్గతపర్చాలని ఈసీకి స్పష్టం చేసింది. ఎన్నికల

మిగతా 2లో..

## ప్రొ॥ సాయిబాబాకు సుప్రీంలో ఊరట

విడుదలపై 'స్టే'కు నిరాకరణ

## 'మిషన్ దివ్యాస్త్ర' విజయవంతం

ఏకకాలంలో బహుళ లక్ష్యాల ఛేదన

## 'జాంగ్‌నన్'పై భారత్ వైఖరి వివాదాస్పదం

అది మా భూభాగం

ప్రధాని మోదీ 'అరుణాచల్' పర్యటనపై చైనా అక్కసు!

## బైడెన్ వ్యాఖ్యలు సరికాదు

అమెరికా అధ్యక్షుడిని తప్పుపట్టిన నెతన్యాహు

పై వార్తల వివరాలు 2లో



## యూపీలో ఘోర విషాదం

బస్సుపై తెగిపడిన కరెంటు తీగ

పలువురు సజీవదహనం

మరికొందరికి తీవ్రగాయాలు

గాజీపుర్(జనంసాక్షి):ఉత్తర్‌ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. గాజీపుర్ జిల్లాలో పెళ్లి బృందంతో వెళ్తున్న బస్సుపై హైటెన్షన్ కరెంట్ వైరు తెగి పడింది.దీంతో బస్సుకు మంటలు అంటు కు న్నాయి. ఈ ఘటనలో పలువురు సజీవ దహన మై నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదాన్ని గ మనించిన స్థానికులు వెంటనే మంటలను ఆర్పేం దుకు ప్రయత్నించారు.

మిగతా 2లో..



# ప్రొ॥ సాయిబాబాకు సుప్రీంలో ఊరట

### విడుదలపై ‘స్టే’కు నిరాకరణ


**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జి.ఎన్.సాయిబాబాకు భారత సర్వోన్నత న్యాయస్థానంలో ఊరట లభించింది. మావోయిస్టులతో సంబంధాల కేసులో అతన్ని నిర్దోషిగా ప్రకటిస్తూ బాంబే హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించాలని మహారాష్ట్ర చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తిరస్కరించింది.రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీలు పిటిషన్‌ను పరిశీలించిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం.. హైకోర్టు ఉత్తర్వులు హేతుబద్ధంగా ఉన్నట్లు ప్రాథమికంగా కనిపిస్తున్నాయని తెలిపింది. అయినప్పటికీ ప్రభుత్వ అప్పీలును విచారణకు స్వీకరిస్తున్నట్లు వెల్లడించింది.వీలైనంత తొందరగా ఈ పిటిషన్‌ను లిస్టింగ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు చేసిన మౌఖిక విజ్ఞప్తిని సుప్రీం ధర్మాసనం తోసిపుచ్చింది. తీర్పును వెనక్కి తీసుకోవడంలో ఎటువంటి తొందరపాటు ఉండకూడదని, అది వేరేలా ఉంటే పరిగణనలోకి తీసుకునేవాళ్లమని తెలిపింది. నిర్ణీత సమయంలోనే ఈ పిటిషన్ విచారణకు వస్తుందని స్పష్టం చేసింది. నిర్దోషిత్వం రుజువు చేసుకోవడానికి ఎంతో కష్టపడిన కేసు అని.. సాధారణంగా ఇటువంటి అప్పీల్‌ను ఈ న్యాయస్థానం కొట్టివేసి ఉండాల్సిందని అభిప్రాయ పడింది. ఇదిలాఉంటే, నిషేధిత మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయని 90 శాతం వైకల్యంతో వీల్‌ఛైర్‌కు పరిమితమైన సాయిబాబాను, మరో అయిదుగురిని మహారాష్ట్ర పోలీసులు 2014లోనే అరెస్టు చేశారు. ఈ కేసు విచారణను ఎన్ఐఏ చేపట్టగా.. 2017లో గడ్చిరోలి సెషన్స్ కోర్టు నిందితులందరికీ జీవితఖైదు విధించింది. సెషన్స్ కోర్టు తీర్పును సవాలు చేస్తూ నిందితులు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం 2022 అక్టోబరులోనే వారిని నిర్దోషులుగా ప్రకటిస్తూ.. వెంటనే జైలు నుంచి విడుదలకు ఆదేశించింది. ఈ తీర్పు వెలువడిన రోజే మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో నిందితుల విడుదలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. హైకోర్టు తీర్పును 2023 ఏప్రిల్‌లో పక్కనపెట్టింది. నిందితుల అప్పీళ్లపై మళ్లీ మొదట్నుంచీ విచారణ జరపాలని ఆదేశించడంతో మళ్లీ విచారణ చేపట్టిన బాంబే హైకోర్టు.. సాయిబాబా సహా మిగతా నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ మార్చి 5న తీర్పు వెలువరించింది. దీంతో ప్రొఫెసర్ సాయిబాబా విడుదలయ్యారు.

## ఎన్నికల కమిషనర్ల నియామకంపై సుప్రీంకు కాంగ్రెస్

**ఢిల్లీ(జనంసాక్షి):**సార్వత్రిక ఎన్నికలకు ముందు ఎన్నికల కమిషనర్ల నియామకం కొత్త వివాదానికి తెరలేపింది. కేంద్ర ఎన్నికల సంఘంలో ఖాళీ అయిన కమిషనర్ల పోస్టులను ఈ నెల 15వ తేదీలోగా భర్తీ చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రధాని మోదీ నేతృత్వంలోని కమిటీ వీరిని ఎంపిక చేయనుంది. అయితే, దీన్ని సవాల్ చేస్తూ కాంగ్రెస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. 2023 నాటి తీర్పును అనుసరించి ఈ నియామకాలు చేపట్టేలా ఆదేశాలివ్వాలంటూ పిటిషన్ దాఖలు చేసింది.గత నెల ఒక కమిషనర్ అనూప్ చంద్ర పాండే పదవీ విరమణ చేశారు. ఇటీవల మరో కమిషనర్ అరుణ్ గోయెల్ అనూహ్యంగా రాజీనామా చేశారు. దీంతో ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఒక్కరే మిగిలారు. ఈ క్రమంలోనే ఖాళీ అయిన స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్రం కసరత్తు మొదలుపెట్టింది. ప్రధాని మోదీ, కాంగ్రెస్ లోక్‌సభాపక్ష నేత అధీర్ రంజన్ చౌధరి, కేంద్ర మంత్రి సభ్యులుగా ఉన్న ఎంపిక కమిటీ మార్చి 15లోగా కొత్త కమిషనర్ల పేర్లను ఖరారు చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి.దీంతో ఈ ప్రక్రియను సవాల్ చేస్తూ మధ్యప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ నేత జయా ఠాకుర్ సుప్రీంకోర్టు పిటిషన్ దాఖలు చేశారు. ఈసీల నియామకాలపై 2023లో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అనుసరించి తాజా నియమకాలు చేపట్టేలా ఆదేశాలివ్వాలని పిటిషనర్ అభ్యర్థించారు.ఎన్నికల కమిషనర్ల నియామకాలపై పార్లమెంటులో చట్టం చేసేవరకు.. ప్రధానమంత్రి నేతృత్వంలో లోక్‌సభలో విపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) కలిసి సీఈసీ, ఈసీ నియామకాలు చేపట్టాలని 2023 మార్చిలో అత్యున్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. అయితే, గతేడాది డిసెంబరులో కేంద్రం దీనిపై కొత్త చట్టం అమల్లోకి తెచ్చింది. ఎంపిక కమిటీలో సీజేఐ స్థానంలో ప్రధాని సూచించిన కేంద్రమంత్రిని చేర్చింది.ఈ కొత్త చట్టాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఎంపిక కమిటీలో కేంద్రానికి ఎక్కువ అధికారం ఉంటే.. ఈసీ స్వతంత్రతకు ముప్పు వాటిల్లితుందని ఆరోపించాయి. దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశాయి. ఈ పిటిషన్లపై ఏప్రిల్‌లో విచారణ జరగనుంది.

# దేశ సాంకేతిక విప్లవంలో మహిళలే కీలకం: మోదీ

### మరింత విస్తరించనున్న డ్రోన్ సాంకేతికత
### సశక్తి నారీ వికసిత్ భారత్ కార్యక్రమంలో ప్రధాని
### మరోమారు తమదే అధికారమని ధీమా



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**భారత్‌లో సాంకేతిక విప్లవాన్ని మహిళలే ముందుండి నడిపిస్తారని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన ఢిల్లీలో జరిగిన సశక్తి నారీ వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. 21వ శతాబ్దంలో మహిళలు ఐటీ, స్పేస్, సైన్స్ రంగాల్లో ఎలా పేరు తెచ్చుకొంటున్నారో చూస్తున్నాం. ప్రపంచంలోనే కమర్షియల్ విమానాలను నడిపే మహిళా పైలట్ల సంఖ్య భారత్‌లోనే అత్యధికం. రానున్న రోజుల్లో దేశంలో డ్రోన్ సాంకేతికత మరింత విస్తరించనుంది. అసంఖ్యాక అవకాశాలు ’నమో డ్రోన్ దీదీ’లకు లభించనున్నాయి. గత పదేళ్లలో దేశంలోని స్వయం సహాయక బృందాల విస్తరణ అనేది ఓ పరిశోధించదగిన అంశం. అవి మహిళా సాధికారతలో చరిత్ర సృష్టించాయని ప్రధాని పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రతిపక్షాల తీరును మోదీ తప్పుపట్టారు. నేను మహిళల సాధికారతపై మాట్లాడిన ప్రతిసారీ కాంగ్రెస్ వంటి పార్టీలు అవహేళన చేస్తుంటాయి. మోదీ పథకాలు క్షేత్రస్థాయి అనుభవాలకు లభించిన ఫలితాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం లక్‌పతి దీదీల విజయగాథలను వెల్లడించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక బృందాలకు రూ.2,000 కోట్లు మూలధన సహాయ నిధిని అందించారు. దీంతోపాటు ఈ బృందాలకు రూ.8,000 కోట్లు విలువైన బ్యాంక్ రుణాలను అందించారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా 1,000 మంది మహిళలకు డ్రోన్లను పంపిణీ చేశారు. ఇప్పటికే వీటి వినియోగంపై వీరికి శిక్షణ ఇచ్చారు. ఈ పథకం కింద దాదాపు 15,000 స్వయం సహాయక బృందాలకు చెందిన మహిళలకు వ్యవసాయంలో వీటి వాడకంపై శిక్షణ ఇవ్వాలన్నది దీని లక్ష్యం. పంట పర్యవేక్షణ, ఎరువుల పిచికారీ, విత్తనాలు వేయటం వంటివి నేర్పిస్తారు.ముచ్చటగా మూడోసారి కేంద్రంలో బీజేపీ సర్కార్ అధికారంలోకి వస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. మూడోసారి తానే ప్రధానిగా బాధ్యతలు చేపడతానని.. మహిళలే ప్రాధాన్యతగా పథకాలు తీసుకొస్తామని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ఎల్పీ విలీనం..?

శానంపూడి సైదిరెడ్డి, జలగం వెంకట్రావ్, నగేష్, సీతారాం నాయక్‌లు పార్టీని వీడటం ‘గులాబీ’లో గుబులు రేపుతోంది. ఈ నేపథ్యంలోనే పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌రెడ్డితో టచ్‌లోకి వెళ్లడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. దీనిపై ఎలాంటి ప్రకటనలు విడుదలవుతున్నా తెలంగాణ అభివృద్ధి, పునర్నిర్మాణం కోసం అధికార పార్టీతో కలిసి పనిచేయాలనే ఆలోచనతో ఉన్నట్టు ఎమ్మెల్యే సన్నిహితులు బహిరంగంగానే చెబుతుండటం గమనార్హం.

#### నాటి వ్యూహాలే మళ్లీ రిపీట్..!

రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత రెండు పర్యాయాలు అధికారం చేజిక్కించుకున్న బీఆర్ఎస్ వ్యూహాన్నే కాంగ్రెస్ పునరావృతం చేయనున్నట్టు స్పష్టమవుతోంది. అధికార పార్టీ బలాన్ని పెంచుకునేందుకు ఇతర పార్టీ ఎమ్మె ల్యేలను స్వాగతించాలని కాంగ్రెస్ అధిష్టానం ఓ అంచ నాకు వచ్చినట్టు తెలిసింది. ఈ పరిస్థితి లోక్‌సభ ఎన్నికల్లోనూ కలిసొస్తుందనే సమీకరణాలను నేతలు ఇప్పటికే విశ్లేషిస్తున్నారు. ఈ మేరకు ఇతర ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకోవాలని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. అయితే గత కొన్నివారాల్లోనే దాదాపు పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎంతో భేటీ కావడం, అన్ని విషయాలు చర్చించుకుని చేరికకు రెడీ అయినట్టు విశ్వసనీయంగా తెలిసింది.హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో 29 సీ ట్లలో కాంగ్రెస్ మూడు సీట్లకే పరిమితం కాగా.. ఈ ప్రాంతా ల్లోనే భారీ చేరికలుండే అవకాశాలు కనిపిస్తున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇటు ఎమ్మెల్యేలు, అటు కా ర్పొరేటర్లపై దృష్టిసారించిన కాంగ్రెస్ అధిష్టానం.. నాలు గు ఎంపీ స్థానాల్లో పట్టు బిగించేందుకు ప్రణా ళికలు సిద్ధం చేస్తోంది.

#### ఎంపీ ఎన్నికల్లో సైలెంట్ సపోర్ట్

ఎన్నికల తర్వాతా లేక ముందే చేరిపోవాలా అన్న మీమాంస కొంతమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో కొనసాగుతుండగా ఎట్టకేలకు ఓ అంతర్గత అవగాహన కొచ్చినట్టు సమాచారం. కొన్ని పార్లమెంట్ నియోజకవర్గ స్థానాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌కు సహకరిం చేందుకు సిద్ధమయ్యారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల అ నంతరం అధికారికంగా హస్తం పార్టీ తీర్థం పుచ్చుకుం టామని అత్యంత సన్నిహితులతో చెబుతున్నట్టు తెలిసింది. అయితే గతంలో కొన్ని పార్లమెంట్ స్థానాల్లో ఈ తరహా సైలెంట్ సపోర్ట్ కొనసాగి ఎన్నికల ఫలితాలు తారుమారైనా ఉదాహరణలున్నాయి. ప్రస్తుతం ఇదే జరిగితే బీఆర్ఎస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో భంగపాటే ఎదురుకానుందని విశ్లేషకులు చెబుతున్నారు.

#### చట్టం ప్రకారమే విలీనం..?

కాంగ్రెస్‌లో చేరేందుకు దాదాపు పదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సిద్ధమైపోగా.. ఆ సంఖ్యను మరింత రెట్టింపు చేసేందుకు సీఎం వ్యూహంగా ఉన్నట్టు తెలుస్తోంది. బీఆర్ఎస్‌కు 38 మంది ఎమ్మెల్యేలు ఉండగా అందులో రెండింట మూడోవంతు ఎమ్మెల్యేలను ఆకర్షిం చాలనే పట్టుదలతో ఉన్నారు. ఇదే జరిగితే పార్టీ ఫిరా యింపుల చట్టం కింద మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడదు. ఈ లెక్కన 26 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యే లు కాంగ్రెస్‌లో చేరితే ఆ పార్టీ ఎల్పీని విలీనం చేయడం ఖాయం. ఇదే దిశగా సర్కారు యోచిస్తున్నట్టు సమాచారం.

# యూపీలో ఘోర విషాదం

సమాచారమందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మంటల్లో బస్సు పూర్తిగా కాలిపోయింది. ఘటన సమయంలో బస్సులో దాదాపు 35 మంది ప్రయాణికులున్నారు. ఇప్పటివరకు ఆరుగురి మృతదేహాలను వెలికి తీశారు. తీవ్రంగా కాలిన గాయాలపాలైన మరో 10 మందిని ఆసుపత్రికి తరలించారు. వీరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితులకు అవసరమైన సాయం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50వేల చొప్పు ఆర్థికసాయం అందిస్తామని వెల్లడించారు.

## యుద్ధంపై బైడెన్ వ్యాఖ్యలు సరికాదు

### అమెరికా అధ్యక్షుడిని తప్పుపట్టిన నెతన్యాహు

**జెరూసలెం(జనంసాక్షి):**హమాస్‌తో పోరు విషయంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ చేసిన వ్యాఖ్యలను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తప్పుపట్టారు. ’నేను మెజార్టీ ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటున్నానని, దేశ ప్రజల ప్రయోజనాలను దెబ్బతీస్తున్నాయని బైడెన్ భావిస్తే.. అది పూర్తిగా తప్పు’ అని వ్యాఖ్యానించారు. హమాస్ లెక్కల ప్రకారం.. గాజాలో 31వేలమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఖ్య గురించి ప్రశ్నించగా..’అది నాకెలా తెలుస్తుంది. మా సైనికులు 13వేలమంది మిలిటెంట్లను హతమార్చారు’ అని తెలిపారు. దాదాపు 1.3 మిలియన్ల పాలస్తీనీయులు ఆశ్రయం పొందుతున్న రఫా ప్రాంతాన్నీ ఇజ్రాయెల్ ఆక్రమించే అవకాశం ఉందన్న వార్తలపై బైడెన్ కీలక వ్యాఖ్యలు చేశారు. బెంజమిన్ వైఖరి సొంత దేశాన్నే గాయపరుస్తోందని ఆక్షేపించారు. గాజాలో పౌరుల మరణాల విషయంలో ఇజ్రాయెల్ నిబంధనలకు కట్టుబడటం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఇది చాలా పెద్ద పొరపాటని పేర్కొన్నారు. అయితే.. ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతు కొనసాగుతుందని చెప్పడం గమనార్హం. ఆ దేశ రక్షణ, అక్కడి పౌరుల భద్రత చాలా కీలకమని వ్యాఖ్యానించారు. తన అభిప్రాయాన్ని నేరుగా ఇజ్రాయెల్ వెళ్లి అక్కడి పార్లమెంటుకే తెలియజేయాలనుకుంటున్నానని బైడెన్ వెల్లడించారు. అయితే, ఆ పర్యటన ఎప్పుడు ఉంటుందనే విషయాన్ని మాత్రం స్పష్టంగా తెలియజే యలేదు.

# అమల్లోకి సీఏఏ..

అఫ్ఘానిస్థాన్ దేశాల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం పౌరసత్వాన్ని ఇచ్చేందుకు ఈ నిబంధనల్ని కేంద్రం రూపొందించింది. 2014 డిసెంబరు 31 కంటే ముందు ఈ మూడు దేశాల నుంచి మన దేశానికి వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్శీలకు ఇవి వర్తిస్తాయి.చట్టం 2019 డిసెంబరులో ఆమోదం పొందింది. దీనికి రాష్ట్రపతి సమ్మతి కూడా లభించింది. కానీ, ఇంతవరకు దీనిపై నిబంధనలు రూపొందించకపోవడం వల్ల ఈ చట్టం అమల్లోకి రాలేదు. పార్లమెంట్ నిబంధనల ప్రకారం, ఓ చట్టం రాష్ట్రపతి ఆమోదం పొందిన ఆరు నెలల లోపు విధివిధానాలు రూపొందించాల్సి ఉంటుంది. అలా కుదరని పక్షంలో గడువును పెంచడానికి లోక్‌సభ, రాజ్యసభలోని కమిటీల అనుమతిని తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో 2020 నుంచి తరుచుగా గడువు పెంపునకు అనుమతిని తీసుకుంటుంది.లోక్‌సభ ఎన్నికలకు ముందే 2019లో రూపొందించిన పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలు చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా కొద్ది రోజుల క్రితం తెలిపారు. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ ముస్లింలను తప్పుదారి పట్టిస్తూ, సీఏఏకు వ్యతిరేకంగా రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్, బంగ్లాదేశ్‌లో హింసను ఎదుర్కొని భారతదేశానికి వచ్చిన వారికి పౌరసత్వం ఇవ్వడానికి మాత్రమే సీఏఏ అమలవుతోందన్నారు. ఇది ఎవరి భారత పౌరసత్వాన్నీ లాక్కోవడానికి కాదని తెలిపారు.

## ఎన్నికల బాండ్ల వివరాలు ఇవ్వాల్సిందే

బాండ్ల వివరాలను వెల్లడి చేయడానికి గడువును జూన్ 30 వరకూ పొడిగించాలంటూ ఎస్‌బీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం సోమవారం విచారణ జరిపింది.రాజకీయ పార్టీలకు రహస్యంగా నిధులు అందించడానికి వీలు కల్పించే ఎన్నికల బాండ్ల పథకాన్ని గత నెల 15న సుప్రీంకోర్టు రద్దు చేసిన సంగతి తెలిసిందే. వాటి ద్వారా పార్టీలకు అందిన సొమ్ము, ఇచ్చిన దాతల వివరాలను ఈ నెల 6లోగా ఎన్నికల సంఘానికి అందించాలని నాడు ఎస్‌బీఐని ధర్మాసనం ఆదేశించింది. ఈ క్రమంలో మరింత గడువు కావాలంటూ ఎస్‌బీఐ సుప్రీంను ఆశ్రయించింది. దాతలు, గ్రహీతల వివరాలను వేర్వేరుగా భద్రపర్చామని, వాటిని మ్యాచ్ చేసి వివరాలను ఇచ్చేందుకు మరింత సమయం కావాలని బ్యాంకు తరఫు న్యాయవాది కోర్టును అభ్యర్థించారు.దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తాజాగా విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఎస్‌బీఐ తీరుపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది. “గత నెల ఇచ్చిన తీర్పు ప్రకారం విరాళాల వివరాలు వెల్లడించాలని మేం ఆదేశించాం. మీరు ఇలా అదనపు సమయం కోరుతూ మా దగ్గరకు రావడం చాలా తీవ్రమైన విషయం. మా తీర్పు స్పష్టంగా ఉంది. ఏ దాత నుంచి ఏ గ్రహీత ఎంత తీసుకున్నారన్న వివరాలను మ్యాచ్ చేసి మేం చెప్పమనలేదు. ఎన్ని బాండ్లను జారీ చేశారన్న వివరాలను ఉన్నది ఉన్నట్లుగా ఈసీకి ఇవ్వమని ఆదేశించాం. గత 26 రోజులుగా దీనిపై మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారు. ఆ సమాచారమేదీ మీరు చెప్పలేదు. మార్చి 12 సాయంత్రం పనిగంటలు ముగిసేలోగా దాతల వివరాలను మీరు ఈసీకి అందజేయాల్సిందే’ అని ఆదేశాలు జారీ చేసింది.

## ‘మిషన్ దివ్యాస్త్ర’ విజయవంతం

### ఏకకాలంలో బహుళ లక్ష్యాల ఛేదన..

**ఢిల్లీ(జనంసాక్షి):**రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ మరో ఘనత సాధించింది. ‘మిషన్ దివ్యాస్త్ర పేరుతో.. బహుళ లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యంతో రూపొందించిన ‘అగ్ని-5 క్షిపణిని మొదటిసారి విజయవంతంగా పరీక్షించింది.దీనిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తంచేశారు. డీఆర్‌డీవో శాస్త్రవేత్తలను ‘ఎక్స్’ వేదికగా అభినందించారు. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఈ అధునాతన క్షిపణిని ‘మల్టిపుల్ ఇండిపెండెంట్ టార్గెటబుల్ రీ-ఎంట్రీ వెహికల్ సాంకేతికతతో అభివృద్ధి చేశారు. దీనిద్వారా ఒకే క్షిపణి సాయంతో అనేక వార్‌హెడ్లను వేర్వేరు లక్ష్యాలపై ప్రయోగించవచ్చు. అణ్వాయుధ సామర్థ్యం ఉన్న ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి ‘అగ్ని-5’కి.. ఐదు వేల కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగల సత్తా ఉంటుంది.

## ధరణిలో లక్ష అర్జీల పరిష్కారం

రెవెన్యూ వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని, భారాస తీసుకున్న నిర్ణయాల వల్ల రైతులకు తీవ్ర ఇబ్బంది కలిగిందని అన్నారు. కోటి 35 లక్షల వ్యవసాయ భూమిని చెరసాలలో పెట్టారని, నిషేధిత జాబితాలో ఉన్న భూముల్ని కేటీఆర్ కుటుంబానికి బదలాయించారని తెలిపారు. “గత ప్రభుత్వం ఎవరినీ సంప్రదించకుండా భూరికార్డుల్ని ప్రక్షాళన చేసింది. ఈ ప్రక్రియను దివాళా తీసిన ఓ కంపెనీకి అప్పగించారు. ఎక్కడా జరగనటువంటి భూకుంభకోణం గత ప్రభుత్వం హయాంలో తెలంగాణలో జరిగింది”అని అన్నారు.

## ‘జాంగ్‌నన్’పై భారత్ వైఖరి వివాదాస్పదం

### అది మా భూభాగం
### ప్రధాని మోదీ ‘అరుణాచల్’ పర్యటనపై చైనా అక్కసు!

**బీజింగ్(జనంసాక్షి):**ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఇటీవల అరుణాచల్ ప్రదేశ్‌లో పర్యటించడంపై చైనా తన అక్కసు వెళ్లగక్కింది. ఈవిషయమై భారత్‌తో దౌత్యపరంగా తమ నిరసనను తెలియజేసినట్లు సోమవారం వెల్లడించింది.’జాంగ్‌నన్’ ప్రాంతం తమ భూభాగమని, అక్కడ భారత్ వేస్తోన్న అడుగులు.. సరిహద్దు వివాదాన్ని మరింత క్లిష్టతరం చేస్తాయని డ్రాగన్ విదేశాంగ ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్ పేర్కొనడం గమనార్హం. అరుణాచల్‌ను చైనా ‘జాంగ్‌నన్ (దక్షిణ టిబెట్)’గా పేర్కొంటోంది.”జాంగ్‌నన్ ప్రాంతం చైనాలో భాగం. చట్టవిరుద్ధంగా ఏర్పాటుచేసిన అరుణాచల్‌ను మేం ఎన్నడూ గుర్తించలేదు. దీన్ని తీవ్రంగా వ్యతిరే కిస్తున్నాం. ఇరుదేశాల సరిహద్దు సమస్య ఇంకా పరిష్కారం కాలేదు. జాంగ్‌నన్‌ను అభివృద్ధి చేసే హక్కు ఆ దేశానికి లేదు. ఇటువంటి చర్యలు సరిహద్దు వివాదాన్ని మరింత జటిలం చేస్తాయి. చైనా- భారత్ సరిహద్దులోని తూర్పు ప్రాంతంలో ఆ దేశ ప్రభుత్వాధినేత పర్యటనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నాం. ఈవిషయమై మా నిరసనను తెలియజేశాం” అని వెన్‌బిన్ తెలిపారు.చైనా- భారత్ సరిహద్దులోని తవాంగ్‌కు సైనిక బలగాలను, సాయుధ సంపత్తిని తరలించేందుకు ఉపయోగపడే ‘సేలా’ సొరంగ మార్గాన్ని ప్రధాని మోదీ శనివారం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇదిలాఉండగా.. అరుణాచల్ ప్రదేశ్‌లో మన నేతలు పర్యటించినప్పుడల్లా డ్రాగన్ అభ్యంతరం తెలుపుతోంది. అయితే.. ఈ రాష్ట్రం తమ అంతర్భాగమని భారత్ పలుమార్లు తేల్చి చెప్పింది. గతేడాది ఇక్కడి 11 ప్రాంతాలకు బీజింగ్ కొత్త పేర్లు పెట్టడాన్ని కూడా తీవ్రంగా ఖండించింది.



# మేం గేట్లెత్తితే కారు పార్టీ ఖాళీ అవుతుంది జాగ్రత్త!




గత ప్రభుత్వంలో హామీలను అమలు చేయకుండా కేసీఆర్ మోసం చేశారు. అందుకే ఖమ్మం జిల్లా ప్రజలు భారాసను 100 మీటర్ల గోతిలో పాతిపెట్టారు” అని సీఎం రేవంత్ అన్నారు. పేదల ఆత్మగౌరవ ప్రతీకలు ఇందిరమ్మ ఇళ్లని, పేదల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటనలో భాగంగా ఆరు గ్యారెంటీలలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని భద్రాచలం వేదికగా ఘనంగా ముఖ్య మంత్రి ప్రారంభించారు. యాదాద్రి నుండి భద్రాచలం చేరుకున్న ఆయన ముందుగా శ్రీరామచంద్ర మూర్తిని దర్శించుకొన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ గ్రౌండ్ లో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.తెలంగాణ వ్యాప్తంగా రూ.22,500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని, పేదలు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రతి శాసనసభ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. భద్రాచలంలో భద్రాద్రి రాముని సాక్షిగా, ఆయన ఆశీర్వాదం తీసుకొని ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల చిరకాల కోరిక, ప్రతి దళిత, గిరిజన, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇళ్లు అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. పేదవాళ్లు గ్రామాల్లో ఆత్మగౌరవంతో బతకాలి, పది మందిలో తలెత్తుకొని నిలబడాలంటే ప్రతి పేదవానికి ఇల్లు ఉండాలని ఆలోచించి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాది ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిన తర్వాత భద్రాచలంలో ఆడబిడ్డల ఆశీర్వాదంతో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు ఆడ బిడ్డల పేరుపై మంజూరు చేస్తామని, ఇంటి పట్టా ఆడ బిడ్డల పేరుపై ఉంటుందని, అలా ఉన్నప్పుడే ఆ కు టుంబం సమాజంలో గౌరవంగా బతకగలదని తమ ప్రభుత్వం నమ్మిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రాజశేఖ ర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లలోనే నేటికీ పేదలు ఉంటున్నారని అన్నారు.

#### వారు ఇళ్లు ఇచ్చిన గ్రామాల్లోనే కేసీఆర్, మోదీ ఓటు అడగాలి..

2014 ఎన్నికలకు ముందు డబ్బా ఇల్లు వద్దు... డబుల్ బెడ్‌రూం ఇల్లు ముద్దు.. కోడకు, కోడలు, పండగ రోజు బిడ్డ, అల్లుడు వస్తే ఎక్కడ ఉంటారు, గొర్రె, మేక పిల్లలు ఎక్కడ కట్టేస్తారంటూ ఇంటిపైన పేదలకు ఉండే కలలపైన కేసీఆర్ వ్యాపారం చేశారని విమర్శించారు. సొంత ఇల్లు లేక, కిరాయి కట్టలేక గుడిసెలోనో, వేరే ఇళ్లలోనో ఉన్న పేదలు కేసీఆర్ ఏదో చేస్తారని ఆశించారని, ఒక్కసారి కాదు చెప్పిన కథే చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ మోసాలకు, అబద్ధాలకు కాలం చెల్లిందని చెప్పి కేసీఆర్, బీఆర్ ఎస్‌ను బొందపెట్టి తెలంగాణ ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని, అందుకే తాము ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి భద్రాద్రి రామచంద్రుని ఆశీర్వాదంతో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఏ పథకం ప్రారంభించినా దానిని మొత్తం అమలుచేసే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని, హడావిడిగా ప్రారంభించి అటక మీద పెట్టే ప్రయత్నంచేయమని ఆయన స్పష్టం చేశారు. నాడు ఆకాశమే హద్దుగా ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఉన్న ఊళ్లలో కేసీఆర్ ఓట్లు వేయించుకోవచ్చని, ఇందిరమ్మ ఇళ్లు ఉన్న ఊళ్లలో తాము ఓట్లు వేయించుకుంటామని, ఇందుకు కేసీఆర్ సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాటలకు హద్దే లేదని, ఆయన మంచి డ్రెస్‌లు వేస్తూ, తియ్యతియ్యని మాటాలు చెబుతారని ముఖ్యమంత్రి విమర్శించారు. 2022 వరకు దేశంలోని పేదలందరికీ ఇళ్లు కట్టిస్తామని గత ఎన్నిలకు ముందు బీజేపీ మేనిఫెస్టోలో పెట్టారని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద వారు ఎక్కడి ఇళ్లు కట్టించారో బీజేపీ నాయకులు కిషన్‌రెడ్డి, లక్ష్మణ్, ఈటల రాజేందర్ చెప్పాలని ముఖ్య మంత్రి ప్రశ్నించారు.2014 ఎన్నికల ముందు సంవత్స రానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోదీ చెప్పారని, అలా చేసినట్లయితే ఈ పదేళ్లలో తెలంగాణకు కనీసం 60 నుంచి 70 లక్షల ఉద్యోగాలు వచ్చేవని అన్నారు.

#### భద్రాచలం రిటైనింగ్ వాల్‌కు రూ.500 కోట్లు...

కాంగ్రెస్‌కు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు బలమైన అనుబంధం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సభలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఉన్నారని, ఒకనాడు ఈ జిల్లాలో కాంగ్రెస్‌కు, కమ్యూనిస్టులకు ఎంత వైరుధ్యం ఉన్నా,ఎన్నో రకాల ఇబ్బందులు వచ్చినా ఈరోజు కలిసి ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేయాలని ఆలోచన చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన అయిదు గ్రామాలను తిరిగి భద్రాచలంలో కలపాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే పొడెం వీరయ్య కోరారని, రాముల వారి ఆలయం అభివృద్ధిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అడిగారని ముఖ్యమంత్రి తెలిపారు. గోదావరి ఉప్పొంగి ఏటా భద్రాచలం ఊళ్లోకి, ఇళ్లలోకి నీరు వస్తుండడంతో రిటైనింగ్ వాల్ కట్టాలని తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే నిర్ణయించి రూ.500 కోట్లు మంజూరు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజలు కష్టాలు తీర్చాల్సిన బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. సభ అనంతరం పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లెందు నియోజకవర్గాలకు చెందిన మహిళలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బట్టి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి, తుమ్మల, సీతక్క,కోమటి రెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లు ఎమ్మెల్యే లు పాయం వెంకటటేశ్వర్లు, జారే ఆదినారాయణ, కూనంనేని సంబశివరావు, కోరం కనకయ్య, తెల్లం వెంకట్రావు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు



**తెలంగాణ ప్రభుత్వము**
**పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ డిపార్టుమెంట్**
ఈ-ప్రొక్యూర్‌మెంట్ షార్టు టెండరు నోటీసు
NIT No. 1053 -1062/2023-24 తేది: 23.02.2024
పనుల సంఖ్య(42),పనుల పేర్లు: నిజామాబాద్ జిల్లాలో బోధన్ & నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎంపీల్యాడ్స్, సీడీపీ గ్రాంట్స్ 2022-23 కింద పనులు చేయుటకు టెండర్లు ఆహ్వానించడమైనది.మొత్తం ఈసీవీ రూ.93.25 లక్షలు. టెండరుదారులు టెండరు షెడ్యూళ్లను తేది: 12.03.2024 ఉ॥ 10.30 గం॥ల నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.మరియు నిట్ ఆన్‌లైన్‌లో ప్రచురణ తేది నుంచి ఏడు పనిదినములలోపు దరఖాస్తు చేసుకోవచ్చును. మిగతా అన్ని వివరాలకు ఆన్‌లైన్ ఈ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌ప్లేస్ అనగా **www.tender.telangana.gov.in**లో చూడవచ్చును.
**సం/- డిస్ట్రిక్ట్ పంచాయతీరాజ్ ఇంజినీరు, పీఐయూ నిజామాబాద్**
DIPR No.2954-DP/CL/ADVT/1/2023-24

# లఖ్‌పతి దీదీలు ఎందరో!

- రూ.లక్షకుపైగా సంపాదన ఉన్న మహిళల ఎంపిక
- త్వరలో సర్వే నిర్వహించనున్న అధికారులు



**నల్లగొండ బ్యూరో, మార్చి 11 (జనంసాక్షి) :** జీవనోపాధుల కల్పనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ (ఎన్‌ఆర్‌ఎల్‌ఎం) ద్వారా ప్రతి మహిళను లక్షాధికారులు చేసేందుకు లఖ్‌పతి దీదీ పథకానికి శ్రీకారం చుట్టింది. బ్యాంక్ లింకేజీ ద్వారా ఏటా రుణాలు పొందుతున్న వారిలో రూ.లక్షకు పైగా సంపాదన ఉన్న వారిని ఈ పథకానికి ఎంపిక చేయనున్నారు. రూ.లక్షకు చేరువగా ఉండి వ్యాపారం చేస్తున్న వారిని కూడా ఎంపిక చేయనున్నారు. ఈపథకం కింద ఆర్థిఖ ప్రోత్సాహం అందించడంతో పాటు స్వయం ఉపాధి పొందేలా శిక్షణ ఇవ్వనుంది.

**సిబ్బందికి శిక్షణ :** లఖ్‌పతి దీదీ కింద అర్హులైన స్వయం సహాయక సంఘాల సభ్యులను ఎంపిక చేసేందుకు ముందుగా గ్రామీణాభివృద్ధి సంస్థలో పనిచేసే సీవో, విఓఏలకు అధికారులు శిక్షణ ఇస్తున్నారు. అర్హులైన వారిని ఎలా ఎంపిక చేయాలి.. సర్వే చేసి నివేదిక ఇచ్చే అంశాలపై అధికారులు వివరిస్తున్నారు. ఇది చివరి దశకు చేరింది. త్వరలోనే సర్వే ఉంటుందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు చెబుతున్నారు.

**చివరి దశకు..:** స్వయం సహాయ సంఘాలకు ఏటా బ్యాంక్ లింకేజీ, స్త్రీ నిధి ద్వారా రూ.కోట్ల రుణాలు అందజేస్తారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రూ.2714.70 కోట్ల రుణం ఇవ్వాలని లక్ష్యం ఉండగా నల్లగొండలో 911 కోట్లు, సూర్యాపేటలో 1292.70 కోట్లు యాదాద్రి భువనగిరి జిల్లా 511 ప్రస్తుతం లక్ష్యం చివరి దశకు చేరింది. తీసుకున్న రుణాల్లో రూ.లక్షకు పైగా ఎంతమంది తీసుకున్నారనేది గుర్తిస్తారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారా లేదా.. వారి ఆర్థిక ఎదుగుదల, నిధుల వినియోగం, స్వయం ఉపాధి తదితర వివరాలు సేకరిస్తారు. స్వయం సహాయక సంఘాల్లో చేరక ముందు, చేరిన తర్వాత వచ్చిన మార్పులు, చేర్పులు, ఆర్థిక సమస్యలను పరిష్కరించ కుంటున్న తీరు.. తదితర అంశాలు కూడా సర్వే ద్వారా సేకరిస్తారు.

**ఉమ్మడి నల్గొండ జిల్లాలో మహిళా సంఘాల వివరాలు**

| వివరం | నల్గొండ | యాదాద్రి | సూర్యాపేట |
|---|---|---|---|
| మండల సమాఖ్యలు | 32 | 17 | 23 |
| గ్రామ సంఘాలు | 1194 | 479 | 562 |
| స్వయం సహాయక సంఘాలు | 28,800 | 12,884 | 17,835 |
| సభ్యులు | 2,90,000 | 1,81,476 | 1,50,000 |

# బాండ్ల వివరాలు బహిర్గతం చేయాలి

- సుప్రీంకోర్టు ఆదేశాలను ఎస్‌బీఐ ధిక్కరిస్తోంది
- అబిడ్స్ గన్‌ఫౌండ్రీ ఎస్‌బీఐ బ్యాంకు ముందు సీపీఐ(ఎం) నిరసన




**హైదరాబాద్, మార్చి 11 (జనంసాక్షి) :** రాజ్యాంగ విరుద్ధమైన ఎన్నికల బాండ్లు వివరాలను తక్షణమే బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తూ గన్ ఫౌండ్రీ ఎస్బీఐ కార్యాలయం ముందు సీపీఐ(ఎం) ఆందోళన నిర్వహించింది. సోమవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ అవినీతిని కాపాడేందుకు బాండ్ల వివరాలు దాచిపెడుతున్నారని అన్నారు. ఎన్నికల బాండ్లపై సుప్రీంకోర్టు ఆదేశాలను ఎస్.బీ.ఐ దిక్కరిస్తోందన్నారు. బీజేపీ పార్టీకి వివిధ సంస్థలతోపాటు అనేక మార్గాల్లో వచ్చిన బాండ్ వివరాలు, లెక్కలు తెలియజేయాలని చెప్పి ఎన్నికల కమిషన్ ఎస్బీఐ బ్యాంక్ ను కోరినా వాటిని దాచిపెడుతున్నారని తెలిపారు. ప్రతిరోజు దేశవ్యాప్తంగా ట్రాన్స్ఫర్ అవుతున్న లెక్కలు ఆన్లైన్లో కంప్యూటర్లో క్లియర్గా ఉ ంటాయని, వాటి వివరాలు ఇవ్వడం కోసం ఎస్ బీఐ బ్యాంకు నాలుగు నెలల సమయం కోరడం సరైన పద్ధతి కాదన్నారు. సాధారణ ప్రజలు, కార్మికులు, రైతులకు సంబంధించిన వివరాలు మాత్రం వెంటనే వస్తాయని, క్షణాలల్లో వారిపై చర్య దిగుతారని మండిపడ్డారు. కానీ బీజేపీ పార్టీకి సంబంధించిన వివరాలు ఇవ్వమని సుప్రీంకోర్టు అడిగినా ఎస్బీఐ చెర్మెన్ ఇవ్వడం లేదని ధ్వజమెత్తారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డిజి. నర్సింహారావు మాట్లాడుతూ ఎస్బీఐ బ్యాంకు ప్రజల బ్యాంకు తప్ప మోడీ బ్యాంకు కాదన్నారు. ఇప్పటికైనా వెంటనే ఎస్బీఐ చైర్మన్ ఎన్నికల బాండ్లపై బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనను మరింత ఉధృత్తం చేస్తామని హెచ్చరించారు.

# ప్రజా దర్బార్, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి పెట్టండి



- ధరణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష చేస్తా
- అధికారులు అన్ని వివరాలతో సిద్ధంగా ఉండాలి
- సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వండి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశం

**కరీంనగర్ బ్యూరో, మార్చి 11 (జనం సాక్షి) :** వివిధ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి ప్రజా దర్బార్ తోపాటు ప్రజావాణికి వచ్చే ఫిర్యాదుల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ప్రజా దర్బార్, ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో పెట్టవద్దని తెలిపారు. ధరణి పెండింగ్ దరఖాస్తులపై బుధవారం నుంచి సమీక్ష జరుపుతానని వెల్లడించారు. వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలు, తదితర అన్ని అంశాలతో ఆయా మండలాల అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి రోజు 20 దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష చేస్తానని తెలిపారు. ప్రతి ఫిర్యాదు పై పూర్తి వివరాలు తెలుసుకొని పేదలకు అండగా ఉండాలని పేర్కొన్నారు. అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈ అంశంలో నిర్లక్ష్యంగా మాత్రం ఉండవద్దని సూచించారు. ప్రజావాణికి జిల్లా వ్యాప్తంగా 330 దరఖాస్తులు వచ్చాయి.

**పోషణ్ పక్వాడా పోస్టర్ ఆవిష్కరణ**

మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరగనున్న పోషణ్ వారోత్సవాలను పురస్కరించుకొని రూపొందించిన పోషణ్ పక్వాడా పోస్టర్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులతో కలిసి ఆవిష్కరించారు. వారోత్సవాలను అందరూ విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డీఆర్వో పవన్ కుమార్, ఆర్డిఓ కె. మహేశ్వర్, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, మార్కెటింగ్ అధికారి పద్మావతి, మెప్మా పీడీ రవీందర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోల కేంద్ర సంఘం అధ్యక్షులుగా మారం జగదీశ్వర్ ఏకగ్రీవ ఎన్నిక




**కరీంనగర్ బ్యూరో, మార్చి 11 (జనం సాక్షి) :** హైదరాబాదు నాంపల్లి లోని స్థానిక టీఎన్జీవోల సంఘ భవనంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరూ ఏకగ్రీవంగా కరీంనగర్ జిల్లా ముద్దుబిడ్డ అయినా మారం జగదీశ్వర్ ని టీఎన్జీవోల కేంద్ర సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి ఎన్నికకు సహకరించిన ప్రతి రాష్ట్ర కార్యవర్గ సభ్యునికి మారం జగదీశ్వర్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి లక్ష్మణరావు నూతనంగా ఎన్నికైన మారం జగదీశ్వర్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా ఎంప్లాయి జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మారం జగదీశ్వర్ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ మారం జగదీశ్వర్ తాలూకా స్థాయి నుంచి జిల్లా కార్యదర్శిగా, జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, నేడు రాష్ట్ర అధ్యక్షులుగా అంచెలంచెలుగా ఎదిగారని టీఎన్జీవో సంఘానికి వారు చేసిన సేవలు స్లాగనీయమని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో కరీంనగర్ జిల్లా నాయకులు, తాలూకా అధ్యక్ష , కార్యదర్శులు, నాలుగో తరగతి నాయకులు, ఉమ్మడి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు , డిపార్ట్మెంట్ల అధ్యక్ష కార్యదర్శులు హాజరై వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా హైదరాబాద్ లో బాణా సంచాలు, టపాకాయలు పేల్చి, మిఠాయిలు పంచుతూ సందడి చేశారు. టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ ఉద్యోగుల సమస్యలపై పోరాడి సాధించే దిశగా ప్రభుత్వంతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించే విధంగా అడుగులు వేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంఘం లక్ష్మణరావు, కేంద్ర సంఘంనాయకులు నాగుల నరసింహస్వామి, ఉపాధ్యాయుల చంద్రశేఖర్, హరికృష్ణ, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, అర్బన్ అధ్యక్షులు సర్దార్ హర్మిందర్ సింగ్, రూరల్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, జిల్లా నాయకులు నేరెళ్ల కిషన్, గూడ ప్రభాకర్ రెడ్డి, వెలిచాలా సుమంత్ రావు, మల్కా రాజేశ్వరరావు, అరసవెల్లి రాజేశ్వరరావు, రాజామనోహర్, జగన్ గౌడ్, భగవాన్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, అభిషేక్ రెడ్డి, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నిజ స్వరూపమిదీ!

- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జరిగిన అవమానానికి ఖండన
- సీఎం రేవంత్ రెడ్డి దళితులకు క్షమాపణ చెప్పాలి
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్, మార్చి 11 (జనంసాక్షి) :** దళిత సామాజిక వర్గానికి చెందిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను దేవుడి సాక్షిగా,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఘోరంగా అవమానించి, కాంగ్రెస్ తన నిజ స్వరూపం బయటపెట్టిందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ విమర్శించారు. ఇది యావత్ దళిత జాతిని అవమానించినట్లుగా బీఎస్పీ భావిస్తుందని కాంగ్రెస్ ను నిందిస్తూ సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా సోమవారం ఓ వీడియోను షేర్ చేశారు.నిత్యం ఇందిరమ్మ రాజ్యం,ప్రజా పాలన,ఆరు గ్యారంటీలంటూ ఉదరగొడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ పాపం చేశారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను అవమానించారని ప్రశ్నించారు.తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళిత జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. యాదాద్రి దేవాలయంలో పూజల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులతోపాటు సహచర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి లను గౌరవంగా ఎత్తయిన కుర్చీలపై కూర్చోనబెట్టి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను అవమానకరంగా తక్కువ ఎత్తయిన పీటలపై కూర్చోబెట్టారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పేదలంటే గౌరవం లేదన్న ఆయన జన్వాడలో దళితులపై దాడి జరిగితే ఖండించలేదని విమర్శించారు. గురుకులంలో పేద వర్గాలకు చెందిన విద్యార్థులు వరుస ఆత్మహత్యలు చేసుకొని చనిపోతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మృతుల కుటుంబాలను ముఖ్యమంత్రి పరామర్శించలేదన్న ఆయన ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పేద వర్గాలపై ఓట్ల కోసం కపట ప్రేమ ఒలకబోస్తుంది తప్ప,నిజంగా దళితులపై ప్రేమలేదని, విద్వేషం ఉందని ఆరోపించారు.అధికారిక పర్యటనలో ప్రోటోకాల్ పాటించకుండా దళితులను అవమానించడం దారుణమన్నారు.

## గంజాయి సేవించి జీవితం నాశనం చేసుకోవద్దు

- డిఎస్పీ రఘు చందర్



**జగిత్యాల ప్రతినిధి, మార్చి 11(జనంసాక్షి) :** దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువత అని, అలాంటి యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై వారి భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దని ఒక మంచి ఉద్దేశంతో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు గంజాయి సేవిస్తూ పట్టుబడి జగిత్యాల సబ్ జైల్ లొ ఉన్న వారికి సోమవారం కౌన్సిలింగ్ నిర్వహిచ్చారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ... గంజాయి, మత్తు పదార్థాలకు బానిస కావడం ద్వారా చాలావరకు ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో పాటు అనుకోకుండా క్రైమ్ చేసే అవకాశం ఉంది అని అన్నారు ఏదైనా క్రైం చేసినట్లయితే ఎలాంటి ఉద్యోగం కూడా రాదని అన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల బారిన పడిన యువకులు సత్ప్రవర్తనతో మంచిమార్గంలో నడుచుకోవడానికి ఈ కౌన్సిలింగ్ కార్యక్రమం మంచి మార్గమని అయినా మార్పు రాకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అన్నారు. చెడు వ్యసనాలను దూరం చేసుకుని మంచి ప్రవర్తనతో మెలగాలని లేని పక్షంలో చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కౌన్సిలింగ్ లలో కూడా మాదక ద్రవ్యాల అలవాటు మానుకోలేని వారిని డి అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు గంజాయికి అలవాటు పడి మానుకో లేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం వారు ఏర్పాటు చేయబడిన డి అడిక్షన్ సెంటర్ లో ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ కౌన్సిలర్ నాగేశ్వర్ ద్వారా గంజాయి సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి, ఆరోగ్య సమస్యల గురించి వారికి తెలియజేశారు కార్యక్రమంలో డిస్టిక్ - నాబ్ కోఆర్డినేటర్ ఇన్స్పెక్టర్ .వెంకటేశ్వర్లు, సబ్ జైలర్ మోగ్లేష్ పాల్గొన్నారు.

# యువ రైతులకు కోళ్ల పెంపకంపై నైపుణ్య శిక్షణ





**వరంగల్, మార్చి 11 (జనంసాక్షి) :** మామునూర్ కృషి విజ్ఞాన కేంద్రం, వరంగల్ జిల్లా ఆత్మా వారి సౌజన్యంతో యువ రైతులకు కోళ్ళ పెంపకం పై ఆరు రోజుల వృత్తి నైపుణ్య శిక్షణ కార్యమాన్ని నేషనల్ సెంటర్ ఫర్ మేనేజ్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ వారి అనుసంధానంతో సోమవారం ప్రారంభించారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న మాట్లాడుతూ మన దేశం, ప్రపంచంలో గుడ్ల ఉత్పత్తిలో రెండవ స్థానం, కోళ్ళ మాసం ఉత్పత్తిలో మూడవ స్థానం ఉందన్నారు. మన సగటున ఒక సంవత్సరంలో 180 గుడ్లను తినాలని, కానీ వినియోగం 101 మాత్రమే ఉందని తెలిపారు. మాంసం సగటున 11.0 కిలోలు తినాలి కానీ వినియోగం 9.8 కిలో లుగా ఉందని తెలిపారు. కాబట్టి కోళ్ల పెంపకంపై రైతులు దృష్టి సారించాలని అన్నారు. రైతులు ఆర్థికంగా ఎదగడానికి ఉత్తమమైన మార్గాలను ఎంచుకోవాలని, కోళ్లను పెంచుకోవడం ద్వారా ఆర్థిక స్థిరత్వం పెంపొందుతుందని, ఇలాంటి వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలకు రావడం ద్వారా కోళ్ల పెంపకానికి కావలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందవచ్చని, తద్వారా ఆర్థికంగా బలోపేతం అవ్వడానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు. మహమ్మద్ హైదర్ గౌస్, జిల్లా వ్యవసాయ సవాయ సంచాలకులు మాట్లాడుతూ గ్రామీణ యువత ఆర్థికంగా ఎదగడం కోసం ఇలాంటి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తద్వారా తమకై తాము ఉపాధి కల్పించుకోవడమే కాకుండా ఇతరులకు కూడా ఉపాధి కల్పించవచ్చని తెలియజేశారు. డాక్టర్ శశాంక్, డాక్టర్ సాయికిరణ్ ప్రస్తుతం కోళ్ల పెంపకంలో తెలంగాణ, దేశవ్యాప్తంగా పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలియజేస్తూ కోళ్ల పెంపకం ద్వారా ఆర్థికంగా లాభాలు ఎలా పొందవచ్చో వాటి స్థితిగతుల గురించి రైతులకు వివరించారు. కోళ్లలో వివిధ రకాలైన గుడ్ల ఉత్పత్తి, మాంస ఉత్పత్తి, పెరటి కోళ్ల పెంపకం ద్వారా ఏ రకమైన లాభాలు రైతులకు చేకూరుతాయో కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞానం ప్రోగ్రాం కోఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న, ముఖ్యఅతిథి అయిన మహమ్మద్ హైదర్ గౌస్, అగ్రికల్చర్ ఆఫీసర్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ అరుణ్ జ్యోతి, డాక్టర్ సౌమ్య, డాక్టర్ రాజు, డాక్టర్ శశాంక్, డాక్టర్ సాయి కిరణ్, డాక్టర్ గణేష్, రైతులు పాల్గొన్నారు.

# మాట మార్చిన ఆర్మూర్ రెవెన్యూ యంత్రాంగం

- బంగారు వ్యాపారి భూకబ్జా వాస్తవమే..



**ఆర్మూర్, మార్చి 11( జనం సాక్షి):** బంగారు వ్యాపారి భూ కబ్జా నిజమేనని నూటికి నూరు శాతం బట్టబయలైన మాట వాస్తవం. ఆర్మూర్ రెవెన్యూ యంత్రాంగం భూకబ్జా సర్వేను మొదలుపెట్టి వారి ప్రక్రియను పూర్తి చేశారు.సర్వేలో జాతీయ రహదారి 43 ఆనుకొని ఉన్న భూమి సర్వే నెం.196,197,199 జాతీయ రహదారి అధికారులదేనని స్పష్టంగా తేలింది.కాగా రెవెన్యూ యంత్రాంగం పొంతన లేని సమాధానం ఇస్తూ ప్రజలను తప్పుట అడుగులు వేసేలా ప్రయత్నించింది.రెవెన్యూ అధికారులు సర్వే చేసి రిపోర్టును జాతీయ రహదారి అధికారులకు సమర్పించినట్లు మొదట వెల్లడించింది. తదుపరి సమాధానం బంగారు వ్యాపారి ఏడి సర్వే పెట్టుకున్నారని బుకాయించింది.ఇక్కడే అసలు కథ మొదలైంది.రెవెన్యూ అధికారులు సర్వే చేసిన నివేదికను ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ఆ నివేదిక ఆర్డీవోకు చేరిందని వివరణ ఇచ్చారు.ఆర్డిఓ కి చేరిన నివేదిక కాస్త అక్కడే ఆగిపోయింది.ఆర్డిఓ జాతీయ రహదారి అధికారులకు ఫైల్ ను అప్పగిస్తే ఫ్రీ కాస్టు కూల్చివేతకు సర్వం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం.రెవెన్యూ అధికారుల దగ్గరే గత నెల క్రిందటి నుండి నివేదిక రిపోర్టు ఆగడం గమనార్హం. జాతీయ రహదారి భూ విస్తరణలో భాగంగా అప్పట్లో భూ నిర్వాసితుల నుండి నష్టపరిహారం చెల్లిం చింది. మరి ఇంతటి భూకబ్జా చేసి బంగారు వ్యాపారి ఇవేమి పట్టనట్టు వ్యవహరిస్తున్నాడు. సామాన్యుడు అరడుగుల జాగా కబ్జా చేస్తే నన రభస చేసే రెవెన్యూ అధికార యంత్రాంగంలో చలనం లేకుండా పోయింది.ఇక ఈ వ్యవహారం రేపో మాపో అంటూ సాగదీస్తూ మరి బంగారు వ్యాపారికి భూ కబ్జా భూమిని నిజంగానే కట్టబెడుతుందా అని పలువురు విమర్శిస్తు న్నారు. ఇప్పటికైనా రెవెన్యూ యంత్రాంగం, ఉన్నత అధికారులు స్పందించి కోట్ల విలువ చేసే భూమిని కబ్జాపరుల పాలు కాకుండా కావాలని జనాలు కోరుతున్నారు.

# పరమ పవిత్రం రంజాన్ మాసం

*పవిత్ర రంజాన్ మాసంలో అంతటా సౌభ్రాతృత్వం వెల్లి విరుస్తుంది. ఎటు చూసినా భక్తి సామరస్యం తొణికిసలాడుతూ ఉంటాయి.పవిత్రమైన ఈ మాసంలో ముస్లింలు పూర్తిగా అల్లాహ్ కు అంకితమైపోతారు. పుణ్యకార్యాలలో నిమగ్నం అయిపోతారు దివ్య ఖుర్ఆన్ అవతరించిన నెల కాబట్టి ఈ నెలలో ఖురాన్ పారాయణం చేయడం ఉపవాస దీక్షలో అల్లాహ్ నామాన్ని జపిస్తూ ఉంటారు. ఉపవాసాన్ని ఎంతో నిబద్ధతతో నియమాలతో ఆచరిస్తారు.*



అల్లాహ్కు ప్రీతికరమైన ఈ నెలలో ముస్లింలు కేవలం దేవున్ని ధ్యానిస్తూ పుణ్యకార్యాలకే పరిమితమవుతారు. దాన ధర్మాలు, నమాజులు చేస్తూ ఖురాన్ పఠిస్తూ ఎంతో నిష్ఠగా ఉంటారు. ఈ నెల రోజుల్లో పేదలకు సాయం చేయాలని చెబుతుంటారు. కుటుంబ సభ్యులతో సమయం గడుపుతూ అల్లాకి ప్రార్థనలు చేస్తూ కఠిన ఉపవాస దీక్షలతో రంజాన్ నెల జరుపుకుంటారు. రంజాన్ పండుగ మానవాళికి హితాన్ని అందిస్తుంది. ముస్లింలు చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ కేలండర్ తొమ్మిదవ నెల రంజాన్ పండుగ జరుపుకుంటారు.

ముస్లింలు చంద్రమానాన్ని అనుసరించి పండుగ జరుపుకోవడానికి గల కారణం ఆ మాసంలో ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ ఆవిష్కరించబడింది. ఈ నెలలో రంజాన్ పండుగకు ప్రాముఖ్యం ఏర్పడింది. ఖురాన్లో రంజాన్ నెలలో విధిగా ఆచరించవలసిన నియమం ఉపవాస వ్రతం అని చెబుతోంది. ముస్లింలు అంతా నెల మొత్తం కఠినమైన ఉపవాసము (రోజా) చేస్తారు.

ప్రతి రోజు సూర్యోదయానికి ముందు తిని రోజంతా ఉపవాసం ఉంటారు. సూర్యాస్తమయం తర్వాత ఉపవాసం విరమిస్తారు. మంచి పనులతో అల్లాను మెప్పించేందుకు ప్రయత్నిస్తారు. ఎలాంటి చెడు తలపులూ మనసులోకి కూడా రానివ్వకూడదని నమ్ముతారు. కల్మా తయ్యిబా చదవటం, పాపాల గురించి పశ్చాత్తాపం, స్వర్గప్రాప్తి కావాలనే కోరిక, నరకాగ్ని నుంచి కాపాడమనే విన్నపం చేస్తూ అల్లాను వేడుకుంటారు. ఈ పవిత్ర మాసంలో బీదసాదలకు దానం చేస్తుంటారు నోటితో అశ్లీలం పలకరు అబద్ధమాడరు ఎవరైనా జగడానికి దిగితే నేను ఉపవాసం ఉన్నానని తప్పుకుంటారు. ఎవరిపై అపవాదులు అభాండాలు మోపరు అసూయకు మోసానికి అక్రమ సంపాదనకు దూరంగా ఉంటారు. ముస్లింలు ఉపవాస సమయంలో ఎలాంటి పరిస్థితులలో కూడా చెడు మాటలు పలక కూడదు. చెడు మాటలను వినకూడదు. ఉపవాసం చేసేవారు వారి దృష్టి మొత్తం ఆ భగవంతుడు పై ఉంచాల్సి ఉంటుంది. ఎలాంటి పరిస్థితులలో కూడా తమ దృష్టిని చెడు వైపు వెళ్లకుండా జాగ్రత్తలు పాటిస్తారు.

ఉపవాసం చేసేవారు తన శరీర భాగాలను చెడు పనుల నుంచి దూరంగా ఉంచుకోవాలి. అలాగే అక్రమంగా సంపాదించి ఆ డబ్బుతో ఇఫ్తార్ విందు ఇవ్వకూడదనే కఠిన నియమం ఉంది. అబద్ధాలు చెప్పడం, చాడీలు చెప్పడం,అనవసర కబుర్లతో కాలయాపన, నోటిదురుసు లాంటివీ ఉపవాస స్ఫూర్తికి విరుద్ధం అని ఖురాన్లో రాసి ఉంది. పరోక్ష నింద వల్ల ఉపవాసం భంగం కలుగుతోంది. ఉదయం సూర్యోదయం కన్నా ముందే ఏదైనా తినాలి.. ఆ తర్వాత సూర్యుడు ఉన్న సమయంలో నోటిలో వచ్చే ఉమ్ము కూడా మింగకూడదు. అంతా పవిత్రంగా ఉపవాస దీక్షను ఆచరిస్తారు.

రంజాన్ మాసంలో ముస్లింలు ముఖ్యంగా జకాత్ అని పేదవారికి చెల్లిస్తారు. జకాత్ అంటే పవిత్రత,



రంజాన్ మాసంలో ఉపవాసలతో పాటు జకాత్ చెల్లించడం తప్పనిసరి. ధనికుడు పవిత్రుడు అయ్యేందుకు ఏడాదికి ఒకసారి అతని సంపద నుంచి రెండున్నర శాతం చొప్పున పేదలకు దానంగా అందిస్తారు. రంజాన్ లో పేదోడు, ధనికుడు అనే వ్యత్యాసం లేకుండా రంజాన్ ను పవిత్రంగా జరుపుకుంటారు. ధనం, బంగారం, వస్తువులు ఇవ్వడాన్ని జకాత్ అంటారు. ధనంలో నూటికి రెండున్నర రూపాయల చొప్పున 'జకాత్' ప్రతి సంవత్సరం చెల్లించాలి. అలా చేస్తే పుణ్యం వస్తోందని.. పేదలకు సాయం చేయాలని ఖురాన్ తెలుపుతోంది.

జకాత్ తో పాటు ఫిత్రా దానానికి రంజాన్ నెలలో ఎంతో ప్రాముఖ్యత ఉంది. మూడు పూటలా తిండికి, ఒంటినిండా బట్టకు నోచుకోని పేదవారు, అభాగ్యులకు, పండగ సందర్భంలో దానం చేయాలని, ఇస్లాం మతం బోధిస్తోంది. ఫిత్రా దానం అని పిలుస్తారు. ఉపవాస వ్రతాలు విజయవంతం కావడానికి, దేవుని పట్ల కృతజ్ఞతగా, పేదలకు ఫిత్రా దానం చేయడం సదాచారం.

రంజాన్ మాసంలో జరుపుకునే ఇఫ్తార్ విందులో, ఆత్మీయ స్వభావాలు ప్రస్ఫుటం అయితాయి. సామూహిక జీవన విధానానికి, విశాల ఆలోచన దృక్పథానికి, ఇఫ్తార్ విందులు నిదర్శనాలు. పవిత్ర ఆరాధనలకు, ధార్మిక చింతనకు, దైవభక్తికి, క్రమశిక్షణకు, ఇంద్రియ నిగ్రహమునకు, స్వీయ నియంత్రణకు, దాతృత్వానికి, ఆలవాలమైన రంజాన్ మాంసం, మనిషి సత్ప్రవర్తన దిశలో సాగడానికి, మార్గాన్ని సుగమం చేస్తుంది. మానవుడిలో ప్రేమాభిమానాలు, క్రమశిక్షణ, కర్తవ్య పరాయణత్వం, సహనం, ధాతృత్వం, పవిత్ర జీవనం, న్యాయమార్గానుసరణం, ఆర్థిక సమానత్వం, సర్వమానవ సౌభ్రాతృత్వం మొదలైన ఉత్తమ గుణాలు అలవాటు చేసేందుకు సర్వశక్తి, సర్వవ్యాప్తి, సర్వసాక్షి అయిన అల్లాహ్ రంజాన్ మాసాన్ని ప్రసాదించాడని విశ్వసిస్తారు.

**యాసర్ హుస్సేన్,**
**జర్నలిస్ట్**
**9052239669**

# ప్రోటోకాల్ కోసం వెంపర్లాట!

***రాజకీయ పార్టీ ల నేతల్లో ప్రోటోకాల్ వెంపర్లాట, యావ గా మారింది.దేశంలో ప్రజా సేవ చేయడానికి ప్రోటోకాల్ అవసరమా?ప్రోటోకాల్ లేకుండా ప్రజలకు సేవ చేయలేమా..ఇప్పటి రాజకీయం నాయకులను చూస్తే ఎన్నికల్లో గెలిచి తీరాలని లేకుంటే ప్రజా సేవ చేయలేమని బహిరంగంగా చెప్పేస్తున్నారు.అధికారంలో ఉంటేనే తాము ఏమైనా చేయగలమని ప్రతిపక్షము లో ఉండడానికి ఇష్టపడడం లేదు.ఒకప్పుడు ప్రతిపక్షాలు అంటే ..ప్రతిపక్ష నేతలంటే అధికార పార్టీ వారు చట్ట సభల్లో అయినా బయట ప్రజల్లో అయినా భయపడి పోయే వారు గౌరవంగా ఉండేవారు..ఇప్పుడు విపక్షము ప్రతిపక్షాలు లోని ఎమ్మెల్యేలు ఎంపీలు చివరికి ఎమ్మెల్సీలు కూడా ఒక పార్టీ నుంచి గెలిచి మరో పార్టీ లోకి సిగ్గూ ఎగ్గూ లేకుండా నైతిక విలువలు లేకుండా వెళ్లి పోతున్నారు.***




స్వంత పార్టీలో ఉండి అధికార పార్టీకి కోవర్టులు గా పని చేస్తున్నారు..తమని గెలిపించిన ప్రజల మనోభావాల కు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. జనంలో అస్సలు గౌరవం వారికి ఉండదు.ఏదో అవసరాల నిమిత్తం వారిని గౌరవించడం తప్ప నిజమైన ప్రేమ ను వారు మంత్రులుగా ప్రమోషన్ పొందినా జనం నుంచి పొందలేని పరిస్థితి ఉందంటే అతిశయోక్తి కాదు.ఎన్నికల్లో గెలవడం ఓడిపోవడం సహజం..అవతల వ్యక్తి అయినా పార్టీ అయినా గెలవడానికి గల కారణాలు నీలో ఉన్న నీ పార్టీ లో ఉన్న లోపాలు ఇతర అంశాలు పరిశీలించుకుని ఇంకా చిత్తశుద్ధితో అంకిత భావంతో సేవ చేయడానికి కృషి చేయాలి కానీ ఓటమితో చాలా కాలం మౌనంగా ఉండి పోయి కనీసం ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా ప్రజా క్షేత్రం లో ఏమి జరుగుతున్నదో కూడా సోయి లేకుండా ఉండిపోతూ తిరిగి ఎన్నికలు దగ్గర పడే ముందు ప్రజా క్షేత్రంలోకి వచ్చి హడావిడి చేయడం అలవాటు అయిపోయింది. విపక్షాలు గా ప్రతిపక్షాలు గా జనంలో డే వన్ నుంచి సేవ చేసే పరిస్థితి ఉండడం లేదు. గతంలో ఉత్తరప్రదేశ్ లో సమాజ్వాదీ పార్టీ కూటమి ని ఓటర్లు ప్రతి పక్షములో కూర్చో దానికి మంచి సీట్లు ఇచ్చి 36 శాతం ఓట్లు వేసి అవకాశం ఇచ్చారు..గత అసెంబ్లీ ఎన్నికల్లో స్థిమితమైన నిర్ణయాలు లేని బీఎస్పీ ని మట్టి కరిపించారు. కాంగ్రెస్ కృషి ఎజెండా విఫలమైంది. బీజేపీకి విజయం సిద్ధించినా సీట్లు తగ్గాయి. సమాజ్వాదీ పార్టీకి గణనీయంగా సీట్లు పెరిగాయి. ఓడిన చాలా స్థానాల్లో వెయ్యి ఐదువందల ఓట్ల మార్జిన్లే ఉన్నాయి..అయితే పంజాబ్ లో బీజేపీ ని ఓటర్లు మట్టి కరిపించారు. మణిపూర్, గోవా, ఉత్తరాఖండ్, యూపీ, మధ్యప్రదేశ్, చత్తీస్ గడ్, రాజస్థాన్లలో బీజేపీ విజయం సాధించి నపుడు తిరిగి అధికారంలోకి రావడాన్ని పీఎం నరేంద్రమోదీ 2024 లో పార్లమెంట్ ఎన్నికల్లో రాబోయే విజయానికి సంకేతంగా పేర్కొన్నారు.బీజేపీ శ్రేణులు అదే ఉత్సాహంతో ఉన్నారు.

## ప్రతీ ఎన్నికలకు ఒక స్టోరీ

అయితే ఇక్కడ ఏ ఎన్నికలను చూసినా ఒక్కో ఎన్నికలకు ఒక్కో స్టోరీ ఉంటుంది.ప్రతీ స్టోరీ లో ఒక ట్విస్ట్ ఉంటుంది. యూపీలో 2007, 2012, 2014, 2017, 2019, ఇప్పుడు 2024 ఎన్నికల ఓటింగ్ సరళి ని అది అసెంబ్లీ అయినా పార్లమెంట్ అయినా డిఫరెంట్ స్టోరీ ఉంటుంది.అందుకే 2024లో2022 ఫలితాలే రిపీట్ అవుతాయనేది ఏమీలేదు..అదో స్టోరీ అవుతుంది..ఇలా 2023 లో జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు కావచ్చు, త్వరలో 2024లో దేశమంతా జరిగే పార్లమెంట్ ఎన్నికలు ఆ తర్వాత వచ్చే ఫలితాలు కావచ్చు దేనికి దానికే ఒక స్టోరీ ఉంటుంది.రిపీట్లు ఢీఫీట్ లు సహజం..అయితే ప్రతీ ఒక్క పార్టీ నేత తెలుసుకోవాల్సింది ఏమంటే ప్రజా సేవ చేయడానికి ఏ ఎమ్మెల్యే నో ఎంపినో ఎమ్మెల్సీ నో మంత్రో కావాల్సిన కొనసాగాల్సిన అవసరం లేదు.జనం గుండెల్లో స్థానం ప్రధానం..ప్రజల్లో ఉండాలి.నేల విడిచి సాము చేసే అవసరం అలాంటి దుర్దశ అప్పుడు ఎప్పుడు పట్టదు..రాదు.

## నైతిక విలువలు లేవు!

నైతిక విలువలు లేని ఏ ప్రోటోకాల్ గిరి ఉంటే ఎంత.. లేకుంటే ఎంత..విలువలున్న సమాజంలో నీవు ఎమ్మెల్యే ఎంపీ మంత్రి ఇంకా ఎంత తురుమ్ ఖాన్ వైనా డౌన్ టూ ఎర్త్ ఉంటేనే విలువ గౌరవం అనే విషయాన్ని రాజకీయాల్లో ఉన్నవారు వస్తున్నవారు గుర్తుంచు కోవాలి.(ఎవరికి వర్తిస్తే వారికే..ఎందుకంటే అన్ని విలువలను పాటిస్తున్న నేతలు పిడికెడు అయినా నేడు కూడా ఉన్నారు కాబట్టి) దేశం లో ఆకలి నిరుద్యోగం, వైద్యం, విద్య, అవినీతి, అక్రమాలు, మహిళలపై అత్యాచారాలు, పిల్లల్లో పౌష్టికాహారం లోపం..

## పౌర హక్కుల మీద ఉక్కుపాదం

పౌరహక్కుల మీద ఉక్కుపాదం మోపుతున్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మార్చేస్తామని బహిరంగంగా ప్రకటన చేస్తున్నారు. అన్నింటికీ మించి పెట్రోల్,డీజిల్ ధరలు మంచినూనె సహా పెరిగిన నిత్యా వసరాల ధరలు లాంటి ఎన్నో సమస్యలు దేశానికి స్వాతంత్ర్యం వచ్చి75 ఏండ్లు దాటినా ఇంకా పరిష్కారానికి నోచుకోలేదు. అధికారంలో ఉన్నవారు అంతా మేము పరిష్కారం చేసేస్తున్నామని చేశామని ఎంత దంకా బజాయించి చెబుతున్నా నేల మీద నిజం దాగదు కదా. దేశంలోని అసమానతలు నిలువుటద్దం లాంటి నిజాలే కదా. అందుకే ఏపక్షము రాజకీయాలు అయినా న్యాయంగా ఉండాలి. సేవకు తప్పును తప్పు ఒప్పును ఒప్పు అని చెప్పడానికి ప్రోటోకాల్ లు అవసరమా? ప్రస్తుతం త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో సీన్ రివర్స్ పరిస్థితి స్పష్టంగా కనిపిస్తున్నది!

**ఎండి.మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు**
**9951865223**



# పురుటి నొప్పులు

విస్ఫోటనమైన
లేలేత గర్భశోకాల ఘోష
ఎవరికీ పట్టనిదై పోతుంటే..
ఎదతన్నుకొస్తున్నాయి
ఎగసి పడే జ్ఞాపకాలు..
ఎప్పటెప్పటివో అయినా
నిన్నమొన్నటివే అయినట్లు
కళ్ళకు రూపు కడుతున్నాయి..
నిత్యం
రూపం మార్చుకు
ఎందైనా దూరే
రాజ్య హింస
అవకాశవాద సందులతో ఆత్మీయ
ఆలింగనమై రంజుగా రక్త రంగేళి
ఆడుతూకూడా
అడవిని నరికిన
తడి ఆరని
నెత్తుటి హస్తాలు చాపి
సకిలించే ప్రహారు కోరలతో
సదా సంహారానికి
సిద్ధమంటూ
సోయగాలొలకబోస్తున్నది..
ఎల్లకాలమూ
అలసత్వ ఆలంబనలు
సంధికాలపు సాంగత్యాలై అపురూప
అనురాగాలు
వొలకబోయ జూస్తాయా..
నెత్తుటి చరిత్ర
పునరావృతమవుతుందా..
మానిన గాయాల
ఊడే పొక్కులు రాల్చుకు
విరబూసే
మోదుగు వనాలమీద
పండువెన్నెల జాబిలికీ..
మోదులు
చిగురు తొడిగి అరణ్యాలై విరబూసే పుడమి
తల్లికీ..
ఎప్పటికీ తప్పవేమో ఉల్కాపాతాలూ..
పురుటి నొప్పులూ...



**డాక్టర్ ఇక్బాల్ బాష.**
**9440775732.**
**గద్వాల.**

# సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ నాగ్‌పూర్ డిక్లరేషన్

***10 మార్చి 2023న నాగ్‌పూర్‌లో జరిగిన అఖిలభారత ఫాసిస్టు వ్యతిరేక ప్రజా సదస్సు , ఆర్ఎస్ఎస్-కార్పొరేట్ ఫాసిజం నుండి దేశాన్ని రక్షించడానికి భారత ప్రజలు దృఢ నిశ్చయంతో ముందుకు సాగాలని విజ్ఞప్తి చేసింది. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే ఈ దిశలో అత్యంత అత్యవసరమైన జరూరు చర్యగా ముందు అడుగు గా ఉండాలన్నది. కార్పోరేట్-క్రోనీ (ఆశ్రిత పక్షపాత పెట్టుబడిదారుల (క్యాపిటలిస్టుల) మద్దతుతో ప్రపంచంలోనే అతిపెద్ద మరియు దీర్ఘకాలంగా నడుస్తున్న, తీవ్రవాద, ఫాసిస్ట్ సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్).ఇప్పుడు ఆర్ఎస్ఎస్ తన రాజకీయ సాధనం భారతీయ జనతా పార్టీ ద్వారా భారత దేశ పరిపాలన పగ్గాలను చేపట్టింది. పరిపాలన మొత్తము దాని కనుసన్నల్లో నడుస్తున్నది. తత్ఫలితంగా, పౌర, సైనిక పరిపాలన, న్యాయవ్యవస్థతో పాటు దేశంలోని మొత్తం రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక మరియు విద్యా రంగాలతో సహా అన్ని రాజ్యాధికార సంస్థలు ఇప్పుడు కాషాయ మతోన్మాద ఫాసిస్ట్ శక్తుల కబంధ హస్తాల్లో ఉన్నాయి.***

పౌరసత్వ సవరణ చట్టం( సీఏఏ), ఆర్టికల్ 370 రద్దు, కూల్చివేసిన బాబ్రీ మసీదు స్థలంలోనే రామమందిర నిర్మాణం, ముస్లింలకు వ్యతిరేకంగా ఏకీకృత పౌర స్మృతి(యూనిఫాం సివిల్ కోడ్ )తదితర చర్యలతో ఫాసిస్టులు తమ అంతిమ లక్ష్యానికి ఇప్పటికే పునాదులు వేశారు. మెజారిటీ మతతత్వ హిందూ దేశ స్థాపన లక్ష్యం వారి లక్ష్యంగా ఉన్నది. మరియు ఇప్పటికే సృష్టించిన ముస్లిం వ్యతిరేక/ఇస్లామోఫోబిక్ మెజారిటీ పోలరైజేషన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుని, ముఖ్యంగా ప్రధానమంత్రి స్వయంగా రామమందిరాన్ని ప్రతిష్ఠించడం ద్వారా, తద్వారా భారత రాజ్యాంగంలోని లౌకిక స్వభావాన్ని దెబ్బతీస్తూ, ఆర్ఎస్ఎస్- భాజపా ఇప్పుడు దాని 'మిషన్ 400'తో ఉన్మాద పూరితమైన వేగంతో దూసుకుపోతున్నాయి, అనగా,త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంటులో 400 సీట్లు గెలుచుకోవడం వారి లక్ష్యంగా ఉన్నది.

సహజంగానే, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ (ఆర్ఎస్ఎస్) యొక్క మునుపటి ప్రయత్నాలు విఫలమైనప్పటికీ, దళితులు, స్త్రీలు వంటి అణగారిన అట్టడుగు కులాలను అమానవులుగా పరిగణించే మనుస్మృతితో భారత రాజ్యాంగాన్ని భర్తీ చేయడానికి ఇప్పటికే ప్రయత్నాలు మొదలుపెట్టారు అని మనకు తెలిసిన విషయమే. నేడు, భారతదేశ సంపదలో సింహభాగం, సివిల్ మరియు మిలిటరీ అడ్మినిస్ట్రేషన్ మరియు న్యాయవ్యవస్థలో ఉన్నత పదవులు బ్రాహ్మణీయ అగ్రవర్ణాల యొక్క చిన్న మైనారిటీ వర్గంచే ఆక్రమించబడ్డాయి. దీనికి అదనంగా ఆర్థిక రిజర్వేషన్ పేరిట ఆర్థికంగా బలహీన వర్గాలకు (%జుఔు%) ద్వారా , 103వ రాజ్యాంగ సవరణ ద్వారా ఉన్నత కులాలకు 10 శాతం ఎక్కువ రిజర్వేషన్లు మంజూరు చేయబడ్డాయి.ఇది రాజ్యాంగం మౌలిక రిజర్వేషన్ల యొక్క లక్షణాన్ని కూడా బలహీనపరిచింది. ఇంతలో, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ/ భారతీయ జనతా పార్టీ అణగారిన కులాలు, ప్రజాతంత్ర శక్తుల ప్రజల నుండి వస్తున్న అఖిల భారత కుల గణన డిమాండ్‌ను అడ్డుకుంటున్నది, ఎందుకంటే అఖిలభారత కుల గణన జరిగినట్లయితే ఇది దేశ రాజకీయ మరియు ఆర్థిక శక్తిపై అగ్రవర్ణ పట్టును బహిర్గతం చేస్తుంది. 2024 ఎన్నికల్లో ఆర్ఎస్ఎస్-బిజెపి హ్యాట్రిక్ విజయం సాధించడం వల్ల భారత రాజ్యాంగాన్ని మనుస్మృతితో భర్తీ చేయవచ్చనేది వారి ఆలోచన. ప్రగతిశీల మరియు ప్రజాస్వామ్య శక్తులు మరియు అభివృద్ధి కాముకులందరిలో , మరియు ఈ విషయమై ప్రజలందరిలో విస్తృతమైన ఆందోళన ఉంది.

ఈ కార్పొరేట్ కాషాయ ఎజెండాలో అంతర్లీనంగా, మోడీ ప్రభుత్వం యొక్క తీవ్రవాద, కార్పొరేట్ అనుకూల ధోరణికి అనుగుణంగా, ప్రభుత్వ రంగ సంస్థలతో సహా దేశ సంపద మరియు వనరులను అదానీ-అంబానీలు క్రోనీ క్యాపిటలిస్టులు (ఆశ్రిత పక్షపాత పెట్టుబడిదారులు ) పెద్ద ఎత్తున దోచుకుంటున్నారు. కార్పొరేట్ బోర్డు గదుల్లో విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటూ, 'ఎలక్టోరల్ బాండ్ల' ద్వారా అత్యంత అవినీతిపరులైన కార్పొరేట్ పెట్టుబడిదారులు మరియు పాలక పాలన మధ్య అపవిత్ర బంధం మరింత స్పష్టంగా కనిపిస్తున్నప్పుడు పార్లమెంటు కేవలం ప్రేక్షకుడిగా మరియు ప్రజలను మోసగించే భవనంగా మారింది. ఫలితంగా, పెరుగుతున్న అసమానత, గతంలో ఎన్నడూ లేనంత తీవ్రమైన నిరుద్యోగం, జీవనోపాధి కోల్పోవడం, పేదల ఆవాసాల నుండి స్థానభ్రంశం మరియు విస్తృతమైన ఆకలి, అధిక సంఖ్యలో శ్రామిక వర్గం, రైతులు, ఆదివాసీలు, మహిళలు మరియు మతపరమైన మైనారిటీలతో సహా అణగారిన ప్రజలందరూ మరింత ఎక్కువగా దోపిడీ అణచివేతకు గురి అవుతున్నారు. ఎన్నికల దగ్గర పడుతున్న కొద్దీ మోడీ ప్రభుత్వం యొక్క డొల్లతనం, ఉచిత పథకాల గురించి అనవసరమైన ప్రచార ఆర్భాటం కోసం తమలో తాము పోటీ పడుతున్న అధికారిక ఏజెన్సీలు మరియు కార్పొరేట్ కాషాయ మీడియా ద్వారా చాకచక్యంగా నిర్వహిస్తున్నారు. మొత్తం ప్రచారంలో ప్రజా సమస్యలు ,నిరుద్యోగం ,నిరక్షరాస్యత, ఆకలి చావులు, పేదరికం కప్పిపుచ్చబడుతున్నాయి.



రచయితలు, మేధావులు మరియు మోడీ పాలన ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా తమ భిన్నాభిప్రాయాలు మరియు భిన్నాభిప్రాయాలను విమర్శించే లేదా వ్యక్తం చేసే ప్రతిపక్ష నాయకులతో సహా మంచి ఉద్దేశ్యం ఉన్న వ్యక్తులందరూ దేశ వ్యతిరేకులుగా మరియు దేశద్రోహులుగా పరిగణించబడుతున్నారు. మరియు ఉపా లిఉపాలి వంటి అత్యంత కఠినమైన చట్టాలతో నిర్బంధిస్తున్నారు. రాజ్యాధికారంపై ఆర్ఎస్ఎస్ పట్టుతో పాటు, క్రింది స్థాయిలో వీధి అధికారాన్ని కూడా కాషాయ గూండాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ క్లిష్ట సమయంలో, ప్రజలు స్వేచ్ఛగా భావవ్యక్తీకరణకు ప్రజాస్వామ్య హక్కును కూడా తిరస్కరించినప్పుడు మరియు భిన్నాభిప్రాయాలకు అన్ని ప్రాథమిక హక్కులు తగ్గించబడినప్పుడు, భారతదేశం కార్పొరేట్-నియోఫాసిజం యొక్క విలక్షణమైన ఉదాహరణగా మారింది. అందుకే ఈ ఫాసిస్టు పాలనను కూలదోయడం భారత ప్రజల తక్షణ కర్తవ్యంగా మారింది. ఈ సందర్భంలో, అఖిల భారత ఫాసిస్ట్ వ్యతిరేక ప్రజా సదస్సు జీవించే హక్కు కోసం నిలబడి పోరాడటం మరియు భారత రాజ్యాంగంలో పొందుపరిచిన లిప్రజాస్వామ్యం, లౌకికవాదం మరియు కుల ఆధారిత రిజర్వేషన్‌లను సమర్థించే ప్రజలందరకూలి అన్ని రకాలుగా సంఘీభావంగా నిలబడాలని ఈ సదస్సు విజ్ఞప్తి చేస్తున్నది. ఫాసిస్టు వ్యతిరేక ప్రజాతంత్ర శక్తులందరూ, ఫాసిస్టు వ్యతిరేక ఓట్లను చీల్చకుండా అన్ని ప్రయత్నాలూ చేపట్టి సార్వత్రిక ఎన్నికల్లో ఆర్ఎస్ఎస్-బీజేపీని ఓడించేందుకు కృతనిశ్చయంతో ముందుకు సాగాలని ఈ సదస్సు తీర్మానం ద్వారా దేశ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నది.

**(రాబోయే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా, ఈ తీర్మానం అభివృద్ధి చేయబడి, నాగ్‌పూర్ డిక్లరేషన్‌గా ప్రచురించబడుతుంది)**

**మన్నవ హరిప్రసాద్,**
**సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్,పొలిట్ బ్యూరో సభ్యుడు**
**9346508846**

# ఆటమొదలు

చేపల చెఱువు
గొఱ్ఱెల మంది
కొంగల గుంపు
నక్కల గుంపు
దొంగ తపస్సు
ధూర్త వినయం
పాతకథలవి
కొత్త రూపంగా అవి
మళ్లీ కులం పోట్లు
మళ్లీ కరెన్సీ నోట్లు
మళ్ళీఓట్ల జాతర
గద్దె కోసం తండ్లాట
బుద్ధి డబ్బు మేసిన
బుద్ధి మత్తులో తూలిన
ఉనికి తారుమారు
అస్తిత్వం మంటపాలు
యుద్ధాలు చరిత్ర చెబుతాయి
జీవించే తీరులో నాగరికతలు
కులం తగదాలు తగ్గుతున్నాయి
మతాల జోరు అంతగా కానరావు
ఓట్ల పేరుతో ఏకతా సూత్రానికి దెబ్బ
దేశం మట్టి మనిషి వేరుకాదబ్బ
విడిపోతే పడి పాడైపోతావు
నిప్పు గాలి వానలా ఉండి పోవాలి

**రేడియమ్**
**9291527757**

**విజయమంటే**

గెలిచినప్పుడు
వినిపించే చప్పట్లు కాదు
విలపించినపుడు
పలుకరించే పెదాలు!!

**జగ్గయ్య.జి**
**9849525802**

# ముహూర్తాలు లేకుండా సాధారణ ప్రసవాలు జరగాలి

పెళ్లి, గృహ ప్రవేశం, ఇతర శుభాకార్యాలు ఏమైనా ముహూర్తం చూసుకుంటాం. ఇటీవల పిల్లలను కనేందుకు కూడా కొందరు ముహూర్తాలు చూసుకుంటున్నారు. మంచి రోజు, సమయం చూసుకుని సిజేరియన్‌లు చేయించుకుంటున్నారు. అందుకు ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు సహకరిస్తుండడంతో సాధారణ ప్రసవం కావాల్సిన వారికి సైతం సిజేరియన్ చేస్తున్నారు. మూఢనమ్మకాలతో ఆపరేషన్ల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నాయి. సాధారణ ప్రసవాలు పెంచేందుకు ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా అమలు కావడం లేదు. .గైనకాలజిస్టులతో ఆయా జిల్లాలలో కలెక్టర్ లు సమావేశం నిర్వహించి ఆపరేషన్లకు స్వస్తి పలకాలని ఆదేశించినా.ముహూర్తాలు...ప్రత్యేక తేదీల్లో...బిడ్డకు జన్మనివ్వడానికి మంచి రోజు, నక్షత్రం, ముహూర్తం చూసుకుంటున్న వైనం ఇటీవల బాగా పెరిగిపోయింది. చాలా మంది దంపతులు, వారి కుటుంబీకులు పురోహితుల వద్దకు వెళ్లి పిల్లలను కనడానికి ముహూర్తాలు చూసుకుంటున్నారు. ఫలానా రోజు ఫలానా సమయం బాగుందని పురోహితులు చెబితే ఆ తర్వాత డాక్టర్‌లను కలిసి అదే సమయానికి ఆపరేషన్ చేయాలని కోరుతున్నారు. వారు కోరిన సమయానికి డెలివరీ సమయం కంటే వారం, పది రోజులు ముందుగానే ఆపరేషన్ చేసి బిడ్డను చేతిలో పెడుతున్నారు. ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు ఇందుకు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.మరికొందరు వైద్యులు కాసుల కక్కుర్తి కోసం సీజేరియన్ చేసేందుకు వెనుకాడడం లేదు. రోజురోజుకు సాధారణ ప్రసవాలు తగ్గిపోయి సిజేరియన్ ఆపరేషన్‌లు పెరిగిపోతున్నాయి. -ఇష్టారాజ్యంగా సీజేరియన్‌లు. జరుగుతూ వున్నాయి. అన్ని .జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలకు అవకాశం ఉన్నా చేయడం లేదు. నార్మల్ డెలివరీ చేస్తే తక్కువ ఫీజు వస్తుందని, సిజేరియన్ ఆపరేషన్‌లు చేయడానికి కొందరు వైద్యులు మొగ్గు చూపుతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత అధికారుల గుణాంకాలే నిదర్శనం.

ప్రైవేటు ఆసుపత్రుల్లో 90 శాతం సీజేరియన్‌లు జరుగుతుండడం గమనార్హం. ఒక్కో ఆసుపత్రిని బట్టి ప్రసవానికి రూ.80 వేల నుంచి లక్ష వరకు ప్యాకేజీలు మాట్లాడుకుని ఆసుపత్రుల్లో చేర్పిస్తున్నారు. సీజేరియన్‌లతో తల్లి, బిడ్డలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిసినప్పటికీ కొందరు ఆపరేషన్లకే మొగ్గు చూపుతున్నారు. ఓ వైపు మూఢనమ్మకాలు, మూహూర్తాల పేరుతో సీజేరియన్‌లు చేయించుకోవడం, మరో వైపు కాసుల కక్కుర్తి కోసం వైద్యులు మొగ్గు చూపుతుండడంతో రోజు రోజుకు సీజేరియన్‌ల సంఖ్య పెరిగిపోతోంది. పిల్లలను కనేందుకు ఎవరైనా గర్భిణీలు, వారి కుటుంబీకులు పురోహితులను ఆశ్రయిస్తే ముహూర్తాలు చూడవద్దని ఎవరైనా ఇలాంటి ముహూర్తాలు చూస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన మార్పు లేదు.ఇటీవల ఆరోగ్య శాఖ మంత్రి అన్ని జిల్లాల పాలనాధికారులు , వైద్యుల తో సమీక్ష నిర్వహించారు. అంతేకాకుండా ప్రైవేటు ఆసుపత్రుల గైనకాలజిస్టులతో సమావేశం ఏర్పాటు చేసి ముహూర్తం ఆపరేషన్లు చేయవద్దని సూచించారు. ప్రసవం కోసం ముహూర్తాలు అడగరాదు...పురోహితులు చెప్పరాదు అని ప్రతి గుడి ముందు బోర్డులు ఏర్పాటు చేయాలని, ఆసుపత్రుల్లో సైతం సాధారణ ప్రసవం ముద్దు..సిజేరియన్ ప్రసవం వద్దని ప్రజలకు తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.-సాధారణ ప్రసవాలతోనే తల్లీబిడ్డ క్షేమంగా ఉంటారు. భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవు. సాధారణ ప్రసవాలు జరిగితే పుట్టబోయే బిడ్డకు రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుంది. ముర్రుపాలు బాగా వస్తాయి. సాధారణ ప్రసవాలు జరిగిన వారం రోజుల తర్వాత ఎలాంటి పనులు అయినా చేసుకోవచ్చు. రక్తస్రావం ఎక్కువగా జరగదు. మూఢనమ్మకాలతో ముహూర్తాలు చూయించుకుని సిజేరియన్ ఆపరేషన్‌లు మానుకోవాలి. ప్రజల్లో అవగాహన పెరగాలి.

**కామిడి సతీశ్ రెడ్డి,**
**జయశంకర్ భూపాలపల్లి జిల్లా**
**9848445134**

# మీదికుంట చెరువును సుందర రమణీయంగా తీర్చిదిద్దుతా

## శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ




**శేరిలింగంపల్లి, మార్చి 11(జనం సాక్షి) :**
స్థానిక ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేలా.. పచ్చని పచ్చిక బయళ్లు, పూదోటలతో ఎంతో సుందర రమణీయంగా మాదాపూర్ డివిజన్ పరిధి మీదికుంట చెరువును తీర్చిదిద్దడమే తన ముందున్న లక్ష్యం అని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే నిధులు, ఫౌంటెన్ హెడ్ ద గ్లోబల్ స్కూల్ యాజమాన్యం, మాతృశ్రీ నగర్ సంక్షేమ సంఘం భాగస్వామ్యంతో చేపట్టనున్న చెరువు సుందరీకరణ పనులను సోమవారం శేర్లింగంపల్లి కాంగ్రెస్ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎమ్మెల్యే సిడిపి నిధులు, ఫౌంటెన్ హెడ్ ద గ్లోబల్ స్కూల్ చైర్పర్సన్ మేఘనా ముసునూరి మరియు మాతృశ్రీ నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బక్షి కుంట చెరువు సుందరీకరణకు పూనుకోవడం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. ప్రస్తుతం కార్పొరేట్ సంస్థలు, కాలనీల అసోసియేషన్లు వ్యక్తిగత లాభాన్ని సైతం పక్కన పెడుతూ కొంతమేర ప్రజా అవసరాల కోసం, సామాజిక సంక్షేమ కార్యక్రమాలకోసం ఫండ్ ను వినియోగించే దిశగా అడుగులు ముందుకు వేయడం శుభపరిణామం అన్నారు. ఫౌంటెన్ హెడ్ ద గ్లోబల్ స్కూల్, మాతృశ్రీ నగర్ సంక్షేమ సంఘం, ఎమ్మెల్యే సిడిపి నిధులతో మీదికుంట చెరువు సుందరీకరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయనున్నట్లు ఆయన వివరించారు. చెరువు సుందరీకరణ పనులు పూర్తం యితే చెరువు దశ దిశ మారనుందని, చెరువు భూమి అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించే బాధ్యతను తాను స్వయంగా తీసుకోవడం జరిగిందన్నారు. మీదికుంట చెరువుని దత్తత తీసుకోవడంతోపాటు పాఠశాల విద్యా బోధనలో భాగంగా సుందరీ కరణ పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థులకు అవగాహనను కల్పిస్తూ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులను సైతం భాగస్వాములుగా చేర్చి చెరువు సుందరీకరణ పనులను చేపట్టడానికి సహకరించటం ద్వారా తిరిగి పూర్వవైభవాన్ని సంతరింపజేసుకునేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామన్నారు. సామాజిక బాధ్యతలు విద్యార్థులు, పాఠశాలల బాధ్యత ఎంతో కీలకమని, వారిలో దాగివున్న సృజనాత్మకతను పెంపొందించడానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు దోహదపడతాయని ఎమ్మెల్యే అన్నారు. మాతృశ్రీ నగర్ సంక్షేమ సంఘం, ఫౌంటెన్ హెడ్ ద గ్లోబల్ స్కూల్ పాఠశాల యాజమాన్యం ఒక మంచి ఆశయంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సామాజిక బాధ్యతలో భాగంగా మీదికుంట చెరువు సుందరీకరణ పనులను నిర్వహించడానికి నిధులను విరాళంగా అందించడం మంచి పరిణామమని.. ఎందుకు వారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. ఇలాంటి సామాజిక సేవలో మరిన్ని కార్పొరేట్ సంస్థలు, స్వచ్ఛంద సంఘాలు ముందుకు వస్తే శేరిలింగంపల్లిని మరింతగా ప్రగతి పథంవైపు మళ్ళిస్తానని అరికపూడి ధీమాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ హెడ్ ద గ్లోబల్ స్కూల్ ప్రతినిధులు శ్రీధర్, లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మాలిగావడ్, చైతన్య, రాము, కల్పన, సుధా, సేల్స్ ఫోర్స్ కంపెనీ ప్రతినిధులు తాళ్లూరి చైతన్య, చందానగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు సేల్స్ ఫోర్స్ కంపెనీ ప్రతినిధులు తాళ్లూరు చైతన్య, మాదాపూర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎర్రగుంట్ల శ్రీనివాస్ యాదవ్, గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పార్టీ నాయకులు సాంబశివరావు, బిక్షపతి ముదిరాజ్, కావూరి అనిల్, రఘునాథ్, సాంబయ్య, మామిడాల రాజు, రాజన్న, గంట వాసు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీగా ఈటల రాజేందర్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

## కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**ఎల్బీనగర్, మార్చి11(జనం సాక్షి)**
రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సంకల్పంతో సోమవారం సాయంత్రం హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి నివాసం లో హయత్ నగర్ బూత్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా మార్చ్ 12వ తేదిన కేంద్ర హెూమ్ శాఖ మంత్రివర్యులు అమిత్ షా బూత్ అధ్యక్షులు ఆపై స్థాయి నాయకుల విజయ సంకల్ప సమ్మేళన బహిరంగ సమావేశం లో ప్రతి ఒక్క బూత్ తప్పనిసరిగా పాల్గొనాలని వారు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు సామ రంగారెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, జక్కిడి ప్రభాకర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప, మహిళా మోర్చా అధ్యక్షురాలు పార్వతి ఇతర సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నీరు సమస్త ప్రాణికోటికి జీవనాధారం..నీటిని వృధా చేయొద్దు

## టసురేందర్ సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు




**ఎల్బీనగర్ ,మార్చి 11 (జనం సాక్షి)**
రోజు రోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రత మార్చి మొదటి వారం నుండే ఉష్ణోగ్రత ప్రభావము అధికమవుతుంది. నీరే సమస్త ప్రాణికోటికి జీవనాధారం నీటిని వృధా చేయకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది ప్రతి సంవత్సరం జలమండలి సహకారంతో నగరంలో అనేక రకాలుగా జల సంరక్షణ కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. చైతన్య వంటమైన పలు కాలనీ సంఘాలు ముందు చూపుతో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టడం జరిగింది. అందుకు సంబంధించిన సాంకేతిక సలహాలు సూచనలు మా సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా అందజేయడం జరిగింది. ఇంకుడు గుంతల నిర్మాణం, నిర్వహణ సందేహాలు సలహాలు సూచనల కోసం జలమండలి భూగర్భ జల విభాగం సహాయ సంచాలకులు ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి జాల సత్యనారయణ 9989985102 నీ లేదా సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వారిని 9848330225 నెంబర్లకు ఫోన్ చేసి కావాల్సిన సలహాలు సూచనల కోసం సంప్రదించ వచ్చుని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మన పక్క రాష్ట్రం కర్ణాటకలో నీటి కష్టాలు మొదలైనట్లు సమాచారం వస్తుంది. స్నానం వద్దు తడిగుడ్డతో తుడుచుకుందాం అనే నినాదం తో వార్తలు చూస్తుంటే మనం జాగ్రత్త పడాల్సిన సమయం ఆసన్నమైంది అని గ్రహించి నీటి వృధాను అరికట్టకపోతే గతంలో లాథార్, కేఫ్ టౌన్ నగరాలకు వచ్చిన నీటి కష్టాలు మనం చూడ కూడదు అని అందరం అర్థం చేసుకుని స్వీయ నియంత్రణ తో నీటి వృదాను అరికడదాం జల సంరక్షణ కు కృషి చేద్దాం ఈ వేసవిని విజయవంతంగా ఎదుర్కొందాం అని సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు టి సురేందర్ తెలియజేశారు. ఎప్పటిలాగే ఈ నెల 22న ప్రపంచ జల దినోత్సవం రోజు నాటికి ఒక మంచి నిర్ణయం తో జల సంరక్షణ కోసం ప్రతిజ్ఞ చేద్దాం అన్నారు.

# మెరుగైన వైద్యం లక్ష్యంతోనే బస్తీ దవాఖానాలు

## ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి/ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

**కాప్రా, మార్చి 11 (జనంసాక్షి)**
చర్లపల్లి డివిజన్ ఈసి నగర్‌లో సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తో కలిసి ఈసీ నగర్ లైన్స్ క్లబ్ ఆసుపత్రి భవనం ఆవరణలో బస్తీ దావఖానాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ.. పేద, మధ్యత రగతి కుటుంభాలకు వైద్యాన్ని మరింత చేరువ చేసేందు కు బస్తీ దవఖానాలను ఏర్పాటు చేస్తున్నామని, ప్రజలందరు సద్వినియోగం చేసుకుకోవాలని కోరారు. వైద్యం కోసం పేద ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్ళకుండా తమ నివాసాలకు దగ్గరలో వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో బస్తీలలో దవఖానాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బస్తీ దవఖానాల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ప్రస్తుతం చిన్న, చిన్న అనారోగ్య సమస్యలకు కూడా ప్రైవేటు ఆసుపత్రులలో లక్షలాదిరూపాయల ఖర్చు అవుతుంద న్నారు. అదేవిధంగా. ఇటీవల చర్లపల్లి పారిశ్రామిక వాడలో ప్రారంభించిన జయశంకర్ పార్కుకు ఎటువంటి ప్రవేశ రుసుము వసూలు చేయవద్దని ఐల అధికారులను ఆయన కోరారు. ప్రజల ఆహ్లాదానికి వినోదాలకు, చిన్న చిన్న శుభకార్యాలకి ఈ పార్క్‌ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చల్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఇరువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ రఘునం దన్ స్వామి, డిప్యూటీ డిఎంహెచ్ఓ నారాయణ రావు, డాక్టర్లు జహాన, వినోద్, ఏఎస్‌రావు లైన్స్ క్లబ్ చైర్మన్ విజయ్ కుమార్, వైస్ చైర్మన్ ఎం సురేష్ కుమార్, సెక్రెటరీ సిహెచ్ వరప్రసాద్, సభ్యులు పీజే రెడ్డి, హరి గోపాల్, ఈసీ నగర్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సెక్రెటరీ ఎస్ సత్తిరెడ్డి, ఉపాధ్యక్షులు ఎమ్ జగ్గరాజు, ఈసీ నగర్ హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ పద్మిని కాంగ్రెస్ నాయకులు సీతారాం రెడ్డి, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకటరెడ్డి, గోపాల్ యాదవ్, గడ్డం యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.





# ఎస్సీ, బీసీ భవనాలకు స్థలం కేటాయించాలని వినతి

**కాప్రా, మార్చి 11 (జనం సాక్షి)**
కాప్రా మండలం పరిధిలోని సర్వే నెంబర్ 510లోని 22 గుంటల ప్రభుత్వ స్థలాన్ని ఎస్సీ, బీసీ సంక్షేమ భవనాలకు కేటాయించాలని కాప్రా డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గోగికార్ శివకుమార్, మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు.

# రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

## మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి, వజ్రేష్ యాదవ్




**శామీర్ పేట్ (జనం సాక్షి):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు 21% ఫిట్ మెంట్ అమలు చేయాలని నిర్ణయించడంతో సోమవారం రోజు హకింపేట్ బస్ డిపో ఎదుట ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రవాణా, బిసి వెల్ఫేర్ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.హకీంపేట డిపో వద్ద జరిగిన పాలాభిషేకం కార్యక్రమాలలో నియోజకవర్గ ఇంచార్జ్ లు తోటకూర వజ్రేష్ యాదవ్, బండి రమేష్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డిపాల్గొన్నారు. పాలాభిషేకం చేసిన అనంతరం నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పకుండా నేరవేరస్తుందనడానికి ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ఫిట్ మెంటే ఉదాహరణ అని అన్నారు.సంవత్సరానికి సుమారు 418 కోట్ల రూపాయల అదనపు భారం ఖజానా పై పడుతున్నా వెనుకంజ వేయని గొప్ప మనసున్న ముఖ్యమంత్రి మన రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని 53,071 మంది ఆర్టీసీ కార్మికులకు న్యాయం చేయాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఒక్క ఆర్టీసీ కార్మికులు మాత్రమే కాదు రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ తక్షణ కర్తవ్యం అని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను రాచి రంపాన పెట్టిందని వారి ప్రావిడెంట్ ఫండ్ ను కూడా వాడుకుని,బాండ్స్ విషయంలో కూడా ఇబ్బందులు గురి చేసిందన్నారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుని కొంతమంది కార్మికుల చావుకు కూడా కారణం అయిందని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి మిగతా ప్రభుత్వ ఉద్యోగులకు వచ్చే జీత భత్యాలు, అన్ని రకాల వసతులు సమకూర్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమాలలో మేడ్చల్ నియోజకవర్గాల పరిధిలోని బ్లాక్,గ్రామ మండల, వార్డు, మున్సిపల్, డివిజన్, కార్పొరేషన్‌ల నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.




# రోడ్డు విస్తరణ పేరుతో వ్యాపారులను ఇబ్బంది పెట్టవద్దు

## కార్పొరేటర్ కొలుకుల జగన్

**కుత్బుల్లాపూర్ మార్చి 11 (జనం సాక్షి)**
రోడ్డు విస్తరణ పేరుతో వ్యాపారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జగద్గిరిగుట్ట పైప్ లైన్ రోడ్డు విస్తరణపై స్పష్టమైన వైఖరిని అవలంబించాలనే కోరుతూ గాజులరామారం మున్సిపల్ కమిషనర్‌కు ఆయన వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పేరుతో పదేపదే వ్యాపారుల నిర్మాణ స్ట్రక్చర్ను మార్చుకోవాలంటూ నోటీసులు జారీ చేయడం వలన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పుడున్న వ్యాపారుల భవనాల స్ట్రక్చర్ను మార్చడంతో వారు చాలా నష్టాల పాలవుతున్నారన్నారు. ఒకవేళ రోడ్డు విస్తరణ పనులను చేపడుతున్నట్లయితే నెల రోజుల ముందు వ్యాపారస్తులకు నోటీసులు జారీ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాపారులు, టిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నాయకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తా

## కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది

## ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు మార్చి 11(జనం సాక్షి)**
నాయకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తానని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారంపెద్దేముల్ మండలంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చేరికలు అనేది సహజం. గత ఎన్నికల్లో కార్యకర్తలు కష్టపడి పని చేయడం వల్లే ఈ రోజు తాండూర్‌లో నేను ఎమ్మెల్యేగా గెలవడం జరిగిందన్నారు. పార్టీలో ఎంత మంది నాయకులు ఉన్న సమయం సందర్భం బట్టి పార్టీ ప్రతి ఒక్కరిని గుర్తించడం జరుగుతుందన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి మన చేవెళ్ల ఇంచార్జ్ కాబట్టి ప్రతి ఒక్క కార్యకర్త కొత్త పాత అనే తేడా లేకుండా పని చేయాలని పిలుపు నిచ్చారు.కెసిఆర్ కెటిఆర్ కు ఉద్యోగం పోతే రాష్ట్రంలో 30 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయి. ప్రధాని నరేంద్ర మోడీ మన కోసం పని చేయడం లేదు. ఆదాని అంబానీ లకు మాత్రమే ప్రధానిగా పని చేయడం జరుగుతుందన్నారు.రాహుల్ గాంధీ నాయకత్వంలో త్వరలో దేశంలో హస్తం హవా వస్తుందన్నారు. తెలంగాణ లో ఏ విధంగా అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడిందో దేశం లో కూడా కాంగ్రెస్ రాబోతుంది రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావ్వడం ఖాయమని అన్నారు .పార్టీ లో ఎంత మంది కలిసిన గ్రూప్ లకు తావు లేకుండా పార్టీని నడుపుతూ అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటానని అన్నారు. ముఖ్యమంత్రి ఆశీర్వాదంతో కోట్ పల్లి ప్రాజెక్టు తో పాటు మిగిలిన ప్రాజెక్టు లు పూర్తి చేయబోతున్నాం.నాయకుడిగా కాకుండా సేవకుడిగా విద్య ,వైద్యం, వ్యవసాయం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత నాది. అధిష్టానం ఆదేశాల మేరకు గ్రామాలలో కార్యకరలు సమన్వయం పాటించాలని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలుపెద్దేముల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గాజీపూర్ నారాయణ రెడ్డి ,డివై నర్సింహులు,అంజిల్ రెడ్డి,ఇందూర్ ప్రకాశ్, తట్టెపల్లి నారాయణ్ గౌడ్,రాంచద్రయ్య మాజీ సర్పంచ్, లక్ష్మణ్ మాజీ వైస్ ఎంపీపీ తట్టెపల్లి,కుమ్మరి విఠల్ పెద్దేముల్,ప్రకాశం మాజీ సర్పంచ్ మంబాపూర్, శ్రీనివాస్ ఎంపిటిసి మంబాపూర్,మోహన్ రెడ్డి మాజీ సర్పంచ్ కందనెల్లితో పాటు సుమారు 200 మంది బిఆర్ఎస్ పార్టీకీ రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, గ్రామ కమిటీ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీకాం కంపెనీ యజమానులకు సహకరిస్తున్న రెవెన్యూ అధికారులు



## సర్వే అధికారులను అడ్డుకున్న గ్రామస్తులు

**శంషాబాద్, మార్చి 11 (జనం సాక్షి)**
శంషాబాద్ మండల పరిధిలోని బహదూర్ గూడా రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 34, 48 ,49, 52, 53, 57, 58, 50 ఎకరాల 32 గుంటల 2002లో పాత పాసుబుక్కులు కలిగి ఉన్న రైతులు, రీ సర్వే విలేజ్ పేరుతో కొత్త పాస్ బుక్కులు నిలిపివేయడంతో ధరణి వెబ్సైట్ వచ్చిన తర్వాత కొత్త పాసుబుక్కులు రాకపోవడంతో పాత పాసుబుక్కులతో కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తూ బహదూర్ గూడ గ్రామస్తులు జీవనం సాగిస్తున్నారు. గ్రామస్తులు, బహదూర్ గూడా భూమి సర్వే నంబర్ 34 48 49 52 53 57 58లో 50 ఎకరాల 32 గుంటల భూమిని సీకాం కంపెనీ యజమానులు టిఫన్ సర్వే పెట్టుకోవడంతో సోమవారం సర్వే అధికారులు సంబంధించిన భూమిలోకి వెళ్లడంతో సర్వే అధికారులను అడ్డుకొని ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా మాకు సంబంధించిన భూములో ఎవరిని అడిగి సర్వే చేస్తున్నారని బహదూర్ గూడ గ్రామస్తులు అధికారులను అడ్డుకున్నారు. ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనడంతో పోలీసులు జోక్యం చేసుకొని ఇరువురికి నచ్చజెప్పిరు. మాజీ సర్పంచ్ సుజాత వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు అందరూ కలిసి సర్వేకు వచ్చిన అధికారిలకు వినతి పత్రం అందజేశారు. గత కొన్ని సంవత్సరాల నుంచి తమ తాతలు తండ్రులు ఈ భూమిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నాం, రీసర్వ్ విలేజ్ పేరు తో తమ గ్రామంలోని వ్యవసాయ భూములకు పట్టా పాస్బుక్కులు ఇవ్వలేకపోయారని అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు.




# క్రీడలు దేహదారుడ్యానికి దోహదపడతాయి

## శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, మార్చి 11 (జనం సాక్షి) :**
ప్రతి ఒక్కరూ బాల్య దశలోనే క్రీడలపట్ల ఆసక్తిని పెంపొందించుకునేలా తోడ్పాటు అందిస్తే వారు భవిష్యత్తులో క్రమశిక్షణ కలిగిన వ్యక్తులుగా తీర్చిదిద్దబడుతారని, కనీసం యుక్త వయసులోనైనా ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల మక్కువను పెంచుకొని దేహదారుధ్యాన్ని ఇనుమడింప చేసుకోవాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఈ మేరకు చందానగర్ డివిజన్ పరిధి అంబేద్కర్ మున్సిపల్ కళ్యాణమండపంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి సోమవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ 10వ ఛాంపియన్షిప్ ముగింపు వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఆయా పోటీలలో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే తన చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ తో కలిసి మాట్లాడుతూ ప్రతిరోజు శరీరానికి కొంతైనా వ్యాయామం అవసరమని... తద్వారా దేహదారుర్యం, మెరుగైన ఆరోగ్యం, మానసిక ప్రశాంతత లభిస్తాయన్నారు. వ్యాయామ క్రీడలద్వారా సమయపాలన, మనసుపై నిగ్రహం, ఆత్మవిశ్వాసం తదితర కీలకమైన అంశాలు మరింత మెరుగవుతాయని, ప్రతిరోజు జీవితం కొత్తగా ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథరెడ్డి, పార్టీ నాయకులు మహమ్మద్ బేగ్, అక్బర్ ఖాన్, ప్రవీణ్ రెడ్డి, యూసఫ్, నరేందర్ బల్లా, అంజద్ పాషా, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగవైకల్యం శరీరానికే..మనసుకు కాదు

## మనోధైర్యంతో లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలి

## ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి




**తాండూరు మార్చి 11 (జనం సాక్షి)**
ఉచిత జైపూర్ కాళ్లు, కెలిఫర్ కాళ్ల అమరిక క్యాంపు నిర్వహించడం అభినందనీయమని ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మార్వాడి యువమంచ్, యాలాల మండలం జక్కెపల్లిలోని రాడికల్ బయో ఆర్గానిక్ లిమిటెడ్ ఫ్యాక్టరీ సంయక్త ఆధ్వర్యంలో మూడు రోజులపాటు పట్టణంలోని బాలాజీ మందిరంలో క్యాంపు ఇందులో భాగంగానే సోమవారం ఆర్ బిఎల్‌సిఈఓడి అనే శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉచిత క్యాంపును ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగవైకల్యం శరీరానికి మాత్రమే మనసుకు కాదని మనో ధైర్యం కల్పించారు. ఈ ఉచిత శిబిరం మూడు రోజుల పాటు కొనసాగుతుందని అంగవైకల్యం కలిగిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సుమారు 200 మంది అంగవైకల్యం కలిగిన వారికి సేవలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా శాలువాతో సన్మానించి మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్వాడి యువ మంచి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
12 మార్చి 2024



## ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ దే ఘన విజయం

### వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి బ్యూరో మార్చి 11 (జనం సాక్షి)**
పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని వనపర్తి ఎమ్మెల్యే మేగారెడ్డి అన్నారు.మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసినా కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత పది సంవత్సరాల బిఅరెస్ పాలన మొత్తం అవినీతి అక్రమాలతో నిండిందని అందుకే మొన్న జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలో 12 స్థానాలు కాంగ్రెస్ పార్టీ నీ జిల్లా ప్రజలు అఖండ మెజార్టీతో గెలిపించడం దానికి నిదర్శనం అన్నారు.బిఅరెస్ ప్రభుత్వం ఉమ్మడి పాలమూరు జిల్లాకు అన్యాయం చేసిందని ప్రాజెక్టుల విషయంలో వివక్షచూపారన్నారు. కమీషన్లపేరిట ప్రజాధనం లూటీచేశారన్నారు. ఇక సర్పంచ్, ఎంపీటీసి, జడ్పీటీలను, పట్టించుకోకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి అనేదే లేకుండాపోయిందని అన్నారు. రాబోయే పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు.



## వనపర్తిలో పోలీసుల ఖవాతు

### వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు

**వనపర్తి బ్యూరో మార్చి 11(జనంసాక్షి)**
పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా జిల్లా ఎస్పీ రక్షిత మూర్తి ఆదేశాల మేరకు వనపర్తిలో పోలీసుల ఖవాతు నిర్వహించినట్లు డిఎస్పీ వెంకటేశ్వరరావు తెలిపారు. కేంద్ర బలగాల ఆధ్వర్యంలో స్థానిక పోలీసుల సహకారంతో సోమవారం వనపర్తి పట్టణంలో ప్రధాన రహదారుల వెంట ఖవతు నిర్వహించార్ను. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణంలోని కమాన్ శంకర్, గాంధీ చౌరస్తా అంబేద్కర్ చౌరస్తా, రాజీవ్ చౌరస్తా నుంచి మొదలుకొని కొత్త బస్టాండ్ పొట్టి శ్రీరాములు చౌరస్తా రామాలయం తదితర ప్రాంతాలలో పోలీసులు భారీ ఎత్తున క వత్తు నిర్వహించారు. రానున్న ఎన్నికల దృష్ట్యా కేంద్ర బలగాల జిల్లాకు చేరుకోవడం వల్ల శాంతి పద్ధతుల పర్యవేక్షణలో భాగంగా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వనపర్తి డిఎస్పి వెంకటేశ్వర్ రావు, వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏఎస్పి వీరారెడ్డి, వనపర్తి టౌన్ ఎస్ఐ జయన్న, వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి, స్థానిక సివిల్ పోలీసులతో పాటు కేంద్ర బలగాల చెందిన సిఆర్పిఎఫ్ బిఎస్ఎఫ్, ఆర్మీ జవాన్లు భద్రత సిబ్బంది పాల్గొన్నారు.

## పాలమూరు రైతు బిడ్డ స్వాతికి రసాయన శాస్త్రంలో డాక్టరేట్

**వనపర్తి బ్యూరో మార్చి 11 (జనం సాక్షి)**
పాలమూరు రైతు బిడ్డ రసాయన శాస్త్రంలో డాక్టరేట్ సాధించింది. వనపర్తి కేడీఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో అధ్యాపకురాలైన ఆర్.స్వాతి నిరంతర విద్యా పరిశోధనలతో డాక్టరేట్ సాధించడంపై పలు వురి నుంచి ప్రశంసలు అందు కుంటుంది. ప్రాథమిక ,ఉన్నత విద్యాభ్యాసం వనపర్తిలోనే సాగి ంది. పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఉస్మానియా యూనివర్సిటీలో చేశారు. ఎపిపిఎస్సి నుంచి పదేళ్ల క్రితమే (2013) ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకురా లిగా ఎన్నికైనప్పటికీ రైతు కుటుంబం నుంచి వచ్చిన స్వాతి పట్టణ ప్రాంతాల్లో హైదరాబాద్ వంటి మహానగ




రాల్లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకురాలిగా అవకాశం వచ్చినప్పటికీ తన సొంత ఊరికి సేవ చేయాలనే ఉద్దేశంతో కేడిఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వనపర్తి లో అధ్యాపకురాలిగా పనిచేస్తోంది. ఎంతో మంది గ్రామీణ విద్యార్థులకు విద్యలో రాణించడానికి ఎన్నో స్ఫూర్తిదాయకమైన విషయాలు చెబుతూ ఉన్నత లక్ష్యాల వైపు విద్యార్థులు ప్రయా ణించేలా వారికి సలహాలు సూచనలు ఇస్తూ పలువురు ప్రశంసలు అందుకుంటుంది. గ్రామీణ కుటుంబ నేపథ్యం, కుటుంబ సభ్యుల సహకారంతోపాటు, అధ్యాపకుడైన భర్త భగవంత్ రెడ్డి ప్రోత్సాహంతో, తన పరిశోధనలు కొనసాగించి డాక్టరేట్ సాధించింది ,రసాయన శాస్త్రంలో మైక్రో వేవ్ అసిస్టెంట్ సింథసిస్ అప్లికేషన్ పై ప్రొఫెసర్ డాక్టర్ యాదగిరి స్వామి ఆధ్వర్యంలో చేసిన పరిశోధనకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకుంది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్, సహ అధ్యాపకులు విద్యార్థులు నుంచి అభినందనలు, ప్రశంసలు అందుకుంటుంది.

# కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపట్ల ప్రజల అసహనం

- పార్లమెంటు ఎన్నికల్లో ప్రజల తీర్పు బిఅర్ఎస్
- పార్టీకి అనుకూలంగా ఉండబోతోంది
- విస్తృత ప్రయోజనాల కోసం బీఎస్పీ పార్టీతో పొత్తు
- మాజి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి బ్యూరో మార్చి 11 (జనం సాక్షి)**
కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపట్ల ప్రజల అసహనంతో ఉన్నారని,పార్లమెంటు ఎన్నికల్లో ప్రజల తీర్పు బిఅరెస్ పార్టీకి అనుకూలంగా ఉండబోతోందని ,మాజి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు ఉమ్మడి గోపాల్ పేట మండల బిఅరెస్ పార్టీ సమావేశం స్థానిక పద్మావతి గార్డెన్ నందు నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు ఎమ్మెల్సీ,పార్లమెంట్ ఎన్నికల్లో బిఅరెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కసిగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఏర్పడిన ఒక నెలలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల వ్యతిరేకత మొదలైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది 6గ్యారెంటీలు కావు 420మోసపు హామీలు అని విమర్శించారు. ప్రభుత్వాన్ని నడిపే సమర్థత కాంగ్రెస్ పార్టీకి లేదని ఇచ్చిన హామీలు రైతు బంధు,రైతు ఋణ మాఫీ, ధాన్యం కొనుగోలుపై 500 బోనస్ హామీలు నిలుపుకోలేదని అన్నారు. రైతులకు సాగు నీరు,కరెంట్ ఇవ్వలేక పోవడం వల్ల రైతులు సాగు చేసిన పంటలను మూగజీవులకు మేతకు వదిలే దుస్థితి దాపురించింది అని అన్నారు. చివరి యాసంగి పంటకు నీళ్ళు ఇచ్చిన ఘనత కె.సి.అర్ దేనని అన్నారు. అభివృద్ధిలో తెలంగాణను ప్రపంచపటములో నిలిపిన నాయకుడు కెసిఅర్ అని గుర్తు చేశారు. నాయకుల, కా ర్యకర్తలపై నేను పూర్తి విశ్వాసంతో ఉన్నానని అదే విశ్వాసంతో పని చేసి ఎమ్మెల్సీ, పార్లమెంట్ ఎన్ని కల్లో విజయానికి కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా పార్టీకి ద్రోహం చేసిన వారిని క్షేమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కొత్తగా అభివృద్ధి చేస్తుందన్న నమ్మకం లేదని మనం మంజూరు చేసిన అభివృద్ధి పనులు కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీనీ డిమాండ్ చేయాలని పిలుపునిచ్చారు.గత ఎన్నికలలో పార్టీకి నష్టం జరిగినా ద్రోహులేవరో తేలిందని అన్నారు. విస్తృత ప్ర యోజనాల కోసం బీఎస్పీ పార్టీతో పొత్తు పెట్టుకు న్నామని తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికలో మెజారిటీ ప్ర జాప్రతినిధులుగా ఉన్న మనం మన అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశానికి గోపాల్ పేట, రేవెల్లి మండల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి. శ్రీధర్, నాగం. తిరుప తిరెడ్డి, కురుమూర్తి యాదవ్, చంద్రశేఖర్ నాయక్, నందిమల్ల అశోక్, ఎంపిపిలు సేనాపతి, తిరుపతయ్య, మధుసూదన్ రెడ్డి, వైస్ ఎంపిపి శేఖర్, హర్యనాయక్, మతీన్, శ్రావణ్ కుమార్, వద్దేమాన్ రవి, రాజారెడ్డి, బిల్లకంటి రాజు, మాజీ సర్పంచ్ శేఖర్ యాదవ్ ఎంపిటిసిలు, తాజా మాజీ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.



## ఉద్యోగుల గైర్హాజర్ పట్ల కలెక్టర్ ఆగ్రహం

- హాజరు కాని ఉద్యోగుల వేతనాలు కట్ చేయాలని ఆదేశం
- పేట మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
నారాయణపేట మున్సిపాలిటీలో సోమవారం అధికారుల గైర్హాజరు పట్ల జిల్లా కలెక్టర్ శ్రీహర్ష ఆగ్రహం వ్యక్తం చేశారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయాన్ని ఉద యం పదిన్నర గంటలకు ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ తనిఖీ చేసిన సమయంలో కార్యా లయంలో ఒకరిద్దరు ఔట్ సోర్సింగ్ సిబ్బంది, అటెండర్లు తప్ప అన్ని సెక్షన్లలో మిగతా అధికా రులు, ఉద్యోగులు, ఎవరూ లేకపోవడంతో కలెక్టర్ కార్యాలయంలోని హాజరు రిజిస్టర్‌తో పా



టు బయోమెట్రిక్ హాజరు యంత్రాన్ని పరిశీలిం చారు. బయోమెట్రిక్ హాజరు లిస్టు ప్రింట్ తీసి తనకు పంపించాలని అక్కడున్న ఉద్యోగిని ఆదేశి ంచారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుం డా కార్యాలయానికి సమయానికి హాజరు కాని అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి సంబంధిం చి రెండు రోజుల వేతనాన్ని నిలిపి వేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే కార్యాల యంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన ప్రత్యేక కౌంటర్‌ను ఎవరు నిర్వహిస్తు న్నారని ఆయన అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించి ఎవరెవరు ఏఏ విధులు నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నా రు. అయితే మున్సిపల్ కమిషనర్ సునీత ఈ నెల 13 వరకు సెలవు పెట్టి నట్లు అక్కడి సిబ్బంది కలెక్టర్‌కు తెలిపారు. కాగా అంతకు ముందు కలెక్టర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి, ఎంత మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని, ఎవరైనా పరీక్షకు గైర్హాజరు అయ్యారా అని కళాశాల ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు.



## జిల్లా వెబ్ సైట్‌ను అప్ డేట్ చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
నారాయణ పేట జిల్లాకు సంబంధించిన అధికారిక వెబ్ సైట్‌ను అప్ డేట్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను సూచించారు. సోమ వారం ఆయన కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించి ఎలాంటి కార్యక్ర మాలు నిర్వహించినా ఆయా కార్యక్రమాల ఫోటోల ను జిల్లా వెబ్ సైట్లో పొందుపర్చాలన్నారు. శాఖల వారీగా సమాచార హక్కు చట్టం (అర్‌టిఐ) కింద వచ్చిన దరఖాస్తులను క్లియర్ చేయాలన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చే ప్రజా పాలన దరఖా స్తులను నిశితంగా పరిశీలించి ఎండార్స్ చేసి కలెక్ట రేట్‌కు పంపించాలని అయన తెలిపారు. అలాగే అన్ని శాఖల అధికారులు ఎపిక్స్ కార్డులు ఇవ్వా లన్నారు. ఉత్తమ గ్రామ పంచాయితీ అవార్డు కోసం ఆన్ లైన్‌లో వివరాలను వారం రోజుల్లోపు జిల్లా పంచాయతీ అధికారికి పంపించాలని కలెక్టర్ ఆదే శించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో నర్సిం గరావు, అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రేపు సంగంబండకు డిప్యూటీ సిఎం భట్టి, మంత్రి ఉత్తమ్ రాక



హెలిప్యాడ్, సభాస్థలి వేదికలను పరిశీలించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నేతలు

**మఖ్తల్ మార్చి 11 (జనంసాక్షి)**
సంగంబండ రిజర్వాయర్ లో లెవల్ కెనాల్ పనుల్లో భాగంగా సుమారు 400 మీటర్ల బండరాయిని తొలగించే పనులను డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈనెల 13వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రారంభించనున్నారని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ప్రతిసారీ ఎన్నికల సాకుగానే సంగంబండ బండరాయిని చూయించి ఓట్లు దండుకున్నారని, దాదాపు ఇరవైఏళ్లుగా బండరాయిని పరిష్కరించే యత్నం గతంలో చేయలేదని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మండిపడ్డారు. సంగంబండకు శాశ్వత పరిష్కారం చూయించాలనే ఉద్దేశంతో...గెలిచిన వెంటనే కేవలం 18 రోజుల్లోనే సంగంబండ ఫైల్‌కు పరిష్కారం దిశగా కృషి చేశానని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలను కలిసి...సంగంబండ వాసులకు రావాల్సిన కూలీ పరిహార నిధులు దాదాపు 12 కోట్ల రూపాయలు ఇప్పటికే లబ్దిదారుల అకౌంట్లలో జమ చేశామని అన్నారు. దీంతో సంగంబండ బండరాయికి మోక్షం కలిగించే దిశగా...ఈనెల 13వ తేదీ బుధవారం రోజు డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు సంగంబండకు వచ్చి బండరాయిని తొలిగించే పనులకు శ్రీకారం చుట్టనున్నారని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. బుధవారం ఉదయం 9 గంటలకు సంగంబండకు హెలికాప్టర్ లో డిప్యూటీసీఎం భట్టివిక్రమార్క, నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం కాంగ్రెస్ నేతలతో కలిసి బండరాయితోపాటు రిజర్వాయర్ గేట్ వద్ద హరితహోటల్ కు భూమిపూజ చేసే స్థలాన్ని పరిశీలించారు. ఆ తర్వాత హెలిప్యాడ్, బహిరంగసభ కోసం స్థలం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు బాలక్రిష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, గవినోళ్ల గోపాల్ రెడ్డి, కట్టా సురేశ్ గుప్తా, సత్యారెడ్డి, చెన్నారెడ్డి, కావలి తాయప్ప, కావలి ఆంజనేయులు, కేశవరెడ్డి, కావలి రాజేందర్, కల్లూరి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణికి వచ్చే అర్జీలను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి టౌన్ మార్చి 11 (జనం సాక్షి)**
ప్రజావాణికి వచ్చే అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ..ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణికి 100 అర్జీలు అందగా జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన అర్జీ దారులు తమ ఫిర్యాదులను అందజేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. వాటిని సకాలంలో పరిష్కరించాలని కోరారు కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే మన పార్లమెంట్ వ్యవస్థ గొప్పది

### అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**గద్వాల నడిగడ్డ, మార్చి 11 (జనం సాక్షి)**
ప్రపంచంలోనే మన పార్లమెంట్ వ్యవస్థ గొప్పదని జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంఎఎల్‌డి కళాశాలలో నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్ – మాక్ పార్లమెంట్ అనే అంశంపై భారత ప్రభుత్వం యువజన సర్వీసులు క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువత కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులకు పార్లమెంట్ యొక్క విశిష్టతను హక్కులను బాధ్యతలపై మాట్లాడారు. అనంతరం విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు మెమెంటో, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కళాందర్ భాష, నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి ప్రొఫెసర్ కోట నాయక్,




వైస్ ప్రిన్సిపల్ శ్రీపతి నాయుడు, కళాశాల అధ్యాపక బృందం, ఎన్‌వైకె ప్రతినిధులు అనిల్, రాజేందర్ గౌడ్, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## బాధితులకు న్యాయం చేయడంలో చర్యలు తీసుకోవాలి

### జిల్లా ఎస్పీ రితిరాజ్

**గద్వాల నడిగడ్డ, మార్చి 11 (జనం సాక్షి)**
బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ రితి రాజ్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా వివిధ సమస్యల పై వచ్చిన ప్రజా ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భార్య భర్తల మధ్య వచ్చే చిన్న చిన్న సమస్యలకు ఒకరిపై ఒకరు పిర్యాదు చేసుకునే దాకా వెళుతున్నా రని అలాంటి ఫిర్యాదులను సునితమైనవిగా భావి ంచి వారిని ఫ్యామిలీ కౌన్సిలింగ్‌కు పంపి కౌన్సిలిం గ్ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజావాణిలో భాగంగా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరి ంచి వారితో మాట్లాడుతూ అక్కడి స్థానిక పోలీస్ స్టేషన్‌లలో పోలీస్‌ల స్పందన గురించి ఆడిగి తెలు సుకున్నారు. ఫిర్యాదులపై ఆయా పోలీసు స్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ, పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడం, బాధితులకు న్యా యం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. పిర్యాదు దారులు సివిల్ వివాదాలను కోర్టులోనే పరిష్కరిం చుకో వలసిందిగా వారికి సూచించారు.

# యాసంగి ధాన్యం కొనుగోలుకు అన్ని సిద్ధం చేయాలి..!




- ఒక లక్ష 88 వేల టన్నుల లక్ష్యం
- జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష

**సంగారెడ్డి టౌన్ మార్చి 11 (జనం సాక్షి)**
నెల రోజుల్లో పంట కోతకు రానున్న యాసంగి ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజావాణి అనంతరం జిల్లా పౌరసరఫరాల శాఖ, మార్కెటింగ్, సంబంధిత శాఖల అధికారులతో, రానున్న యాసంగి సీజన్లో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష జరిపారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లకు ఖాళీ సంచల కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యం తేమ శాతాన్ని పరిశీలించే యంత్రాలు తూర్పారు బట్టి యంత్రాలు అందుబాటులో ఉంచాలన్నారు. రైతుల తీసుకొచ్చే దాన్యం తాలు లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేటట్లు చూడాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఐకెపి సహకార సంఘాల ఆధ్వర్యంలో84, పిఏసిఎస్ -76, డిసిఎమ్ఎస్ 32 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. రైతులు తాము తీసుకువచ్చే దాన్యంలో తాలు లేకుండా ధాన్యం తూర్పార బట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మాధురి, డిఎం సివిల్ సప్లై ప్రశాంత్, డిసిఓ ప్రసాద్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రైతు బంధు ఎందుకు వేయడం లేదో ముఖ్యమంత్రి తెలంగాణ రైతులకు చెప్పాలి

**మఖ్తల్ మార్చి 11 (జనం సాక్షి)**



రైతు బంధు ఎందుకు వేయడం లేదో ముఖ్యమంత్రి తెలంగాణ రైతులకు చెప్పాలని పాలమూరు పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి రుద్రసముద్రం రామలింగం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఠం ఎక్కక ముందు ఒక మాట పీటమెక్కిన తర్వాత ఒక మాట ఇది గతంలో అందరూ అనే మాటనే ఇప్పుడు కూడా అదే జరుగుతుంది అన్నారు. తెలంగాణ రాష్ట్రం రెండవ ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి తను అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు ఇచ్చి వాటన్నింటినీ తుంగలో తొక్కుతున్నాడు. ఈ రాష్ట్రంలో అత్యధికంగా రైతు కుటుంబాలు ఉన్నాయి. నేను అధికారంలోకి వస్తే రైతుబంధును 16 వేలకు పెంచి ఇస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి మూడు నెలలు దాటిన ఎందుకు ఇవ్వడం లేదని ఆయన అన్నారు. నేను వచ్చిన మరుసటి రోజు నుంచే రైతు రుణమాఫీ చేస్తానని రైతుబంధు పెంచిస్తా ఆసరా పెన్షన్ పెంచి ఇస్తా అలాగే ఉద్యోగ నోటిఫికేషన్లు క్యాలెండర్ ప్రకారం వేస్తా కళ్యాణ లక్ష్మి పెంచి ఇస్తా అని చెప్పి ఈరోజు వరకు ఇందులో ఏ ఒక్కటి కూడా అమలు చేయడం లేదు. గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ల ఉద్యోగాలనే ఈ ప్రభుత్వంలో ఉన్న రేవంత్ రెడ్డి పోస్టింగ్ మాత్రమే ఇస్తున్నారు. దానికి గాను మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చిన అని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని రామలింగం అన్నారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి కళాశాల ప్రిన్సిపల్ సుదర్శన్, మహేష్, జుబెర్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

> "సుధా మూర్తి అమ్మని చూడగానే మొదటగా శాంతమూర్తిగా కనిపిస్తారు ఆమె కట్టు బొట్టు అంతా సాంప్రదాయ ఉట్టిపడేలా ఉంటాయి చూడగానే ఈమెకేం తెలుసు అనుకుంటా కానీ మనిషిని అంచనా వేయటానికి అవి సరిపోవు అని నిరూపించారు సుధా మూర్తి గారు,పద్మశ్రీ సుధా మూర్తి ఆర్ నారాయణ మూర్తి భార్య .. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకురాలు. కోట్లాది రూపాయల ఆదాయం కలిగిన ఓ సంస్థకు యజమాని.. అయితే సంపద పెరిగేకొలదీ మనిషి ఒదిగిజీవించడం ఆమెనుంచి అందరూ నేర్చుకోవాలి. కొన్ని వందల కోట్లకు అధిపతి అయినా సుధామూర్తి.. ఎటువంటి భేషజం లేకుండా నేలమీద కూర్చుంటారు. అంతేకాదు స్వయంగా దేవుడికి పూల మాల కట్టి సమ్పరిస్తారు. ఇక కూరగాయలు కూడా కట్ చేసి.. ఆహారపదార్థాల తయారీ సమయంలో సాయం అందిస్తారు. ఇదంతా ఎందుకు చేస్తున్నారు అంటే.. సంపద వలన వచ్చే అహంకారాన్ని వదిలించుకోవడానికి అని వినయంగా చెప్పే మనసున్న మారాణి సుధామూర్తి. అవును సంవత్సరంలో ఒకరోజు సుధామూర్తి తిరుమల బాలాజీ ఆలయంలో స్వయంగా పూలమాలలు తయారు చేసి శ్రీవారికి సమర్పిస్తారు.



## నేటి తరానికి ఆదర్శమూర్తి
# సుధా మూర్తి

అనగనగా ఒక డెబ్బైయ్యేళ్ల తాత, ఒక ఏడేళ్ల మనవరాలు. సాయంకాలం ఆ తాత మనవరాలి చిటికెన వేలు పట్టుకుని అలా ఊరి బయట మర్రిచెట్టుకాడ ఉండే రచ్చబండ దగ్గరకు తీసు కువచ్చి ఊరి పెద్దలతో కబుర్లలో పడిపోయేవాడు. ఆ మనవరా లు మాత్రం రచ్చబండ దిగి అక్కడే ఉన్న గ్రంథాలయానికి వెళ్లి పుస్తకాలు చూస్తుండేది. అలా నాలుగు రోజులు పుస్తకాలు చూ శాక చదివి చూడాలనిపించింది. పిల్లల కథల పుస్తకం కనిపిస్తే చదివేసింది. టైమే తెలియలేదు. చీకటి పడ్డాక తాతవచ్చి చిటికెన వేలు అందిస్తే పుస్తకం మూసి తాతతో పాటు ఇంటికొచ్చేది. అలా అలా ఆ మనవరాలికి పన్నెండేండ్లు వచ్చేసరికి గ్రంథాల యంలో ఉన్న అన్ని పుస్తకాలూ చదివేసింది. కొత్తపుస్తకం ఒక్కటీ మిగల్లేదు. ఇక గ్రంథాలయానికి వెళ్ళాలంటే విసుగనిపించే ది. తాతయ్యతో పాటు మర్రిచెట్టు కిందే కూర్చునేది.

ఒక రోజు చీకటి పడింది. కళ్లు కనిపించని తాత చిటికెన వేలు పట్టుకుని దోవ చూపిస్తూ ఇంటికి తీసుకెళుతోంది. ఉన్నట్టుండి తాత ఆగిపోయి, "నేనొక గేయం మొదటి లైను చెబుతాను, నువ్వు దాన్ని పూర్తి చెయ్యగలవా? ఇది అందరికీ తెలిసిన గేయమే!" అని పద్యాల ఆటలోకి దిగాడు.

"నాకే రెక్కలుంటే.." అనే గేయాన్ని తాత ఆరంభించాడు. మామూలుగా అయితే ఆ గేయం ఇదీ :

'నాకే రెక్కలుంటే నీలాకాశంలోకి ఎగిరిపోతాను అందమైన చోట్లె న్నో చూస్తాను గొప్పవారిని కలుస్తాను గుప్తనిధులు వెతుకుతాను'

ఈ పద్యం మనవరాలికి తెలిసినా..., అప్పటికప్పుడు ఇలా సరికొత్తగా మొదలెట్టి..

"నాకే రెక్కలుంటే... పక్కూరి గ్రంథాలయానికెగిరి పోతాను మరిన్ని పుస్తకాలు చదివేస్తాను" అని చెప్పింది.

ఆ చీకట్లో తాత కళ్లు మిలమిలా మెరిశాయి.

ఆ తాత ఆ మనవరాలితో ఆ రాత్రి పక్కమీద ఇలా అన్నాడు. "వంద సంవత్సరాలకు ముందు అమెరికాలో ఆండ్రూకార్నెజీ అని ఒకాయన ఉండేవాడు. ఆయన కోటీశ్వరుడు. చనిపోయే టప్పుడు ఆస్తి పిల్లలకు చెందాలని రాయలేదు. ఆ డబ్బుతో వీలైనన్ని గ్రామాల్లో గ్రంథాలయాలు కట్టించాలని రాశాడు. నేను అమెరికా అయితే వెళ్ళి చూళ్లేదు గానీ అక్కడి గ్రామాల్లో కనిపించే ప్రతీ గ్రంథాలయం ఆయన డబ్బుతో కట్టించిందేనంటారు.

ఆ పాప చదువుతూ చదువుతూ పెద్దదైంది. 1974 సంవత్సరాని కంతా బెంగుళూరు ఐ.ఐ.ఎస్.సి. ప్రాంగణంలో ఇంజనీరింగ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ చేయగలిగిన ఆడపిల్ల దేశంలోనే ఒక్కటే అయ్యింది.

ఇంకా ఇంకా పెద్దదైంది. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఇన్ఫోసిస్ ఛైర్పర్సన్ అయ్యింది, ఆ తాత మనవరాలు.

ఆమె పేరు - సుధానారాయణ మూర్తి. ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ద్వారా సుమారు పదివేల గ్రంథాలయాలకు పుస్తకాలు కొనిచ్చి తాత కలను నెరవేర్చింది. సుధామూర్తిగారి కథలో తెలుసుకోవల సింది ఏమిటంటే - కనిపించిన మంచి పుస్తకమల్లా చదవబట్టే ఆమెకి ఐన్స్టీన్నీ, న్యూటన్నీ అవగా హన చేసుకునే శక్తి, పుష్టి కలిగాయి. ఆమె మామూలు సాఫ్ట్వేర్ ఇంజనీరే కాదు. ప్రపంచంలోనే గొప్ప సృజనాత్మక శక్తిగా ఆవిర్భవించింది. ప్రపంచ విజయాలు సాధించేది 'పుస్తకాల పురుగులే అని నిరూపించింది.

2024 మార్చి-08, మహిళా దినోత్సవం రోజున రాష్ట్రపతి కోటా కింద "సుధా మూర్తి" గారు రాజ్యసభకు నామినేట్ అయ్యారు. "సామాజిక సేవ, దాతృత్వం, విద్యతో సహా విభిన్న రంగాలకు సుధామూర్తి చేసిన కృషి అపారమైనది, స్ఫూర్తిదాయ కం" అని తనను రాజ్యసభకు నామినేట్ చేస్తున్నట్టు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు తెలిపారు.

ఆదర్శానికి నిలువెత్తు అర్థం సుధా మూర్తి గారి జీవితం



వీరవెల్లి శ్రీలత నేరేడుచర్ల



# గుండెకు కష్టమస్తే!
## రక్త వాహికల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోతుందా?

మనిషి ఎదుర్కొనే అనారోగ్య సమస్యలకు మూల కారణం కొలెస్ట్రాల్. ఒక్క కొలెస్ట్రాల్ కారణంగా రక్తపోటు, మధుమేహం, కిడ్నీ వ్యాధులు, గుండె వ్యాధులు ఉత్పన్నమౌతుంటాయి.

అందుకే శరీరంలో కొలెస్ట్రాల్ నియంత్రించగలిగితే చాలా సమస్యలు దూరమైనట్టే. అసలు శరీరంలో కొలెస్ట్రాల్ పెరగడానికి ప్రధాన కారణాలేంటనేది ఇప్పుడు తెలుసుకుందాం.

మన దేశంలో ఆయిల్ లేకుండా ఆహార పదార్థాలు ఉండనే ఉండవు. తినే ప్రతి ఆహారంలో ఆయిల్ ఉండాల్సిందే. అందుకే రక్త వాహికల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోతుంటుంది. రక్త వాహికల్లో కొలెస్ట్రాల్ పేరుకున్నప్పుడు ముందుగా రక్తపోటు పెరుగుతుంది. క్రమంగా అది హార్ట్ ఎటాక్, హార్ట్ ఫెయిల్యూర్, కరోనరీ ఆర్టరీ వ్యాధులు, ట్రిపుల్ వెస్సెల్ డిసీజ్, మధుమేహానికి దారి తీస్తుంది. ఈ సమస్యల్నించి బయటపడాలంటే కొలెస్ట్రాల్ ఉండకూడదు. ఆహారపు అలవాట్లు మార్చడమే కాకుండా కుకింగ్ ఆయిల్ మార్చాల్సి వస్తుంది. కుకింగ్ కోసం ఏ నూనె వాడటం మంచిదో పరిశీలిద్దాం.

ఆలివ్ ఆయిల్ను సాధారణంగా విదేశాల్లో ఎక్కువగా ఉపయోగిస్తారు. ఇండియాలో ఆలివ్ ఆయిల్ వినియోగం చాలా తక్కువ. కారణంం ఉత్పత్తి తక్కువగా ఉండటమే. ఆలివ్ ఆయిల్ను మిడిల్ ఈస్ట్, మెడిటేరియన్ దేశాల్నించి దిగుమతి చేసుకోవల్సి వస్తుంది. అయితే ఆరోగ్యరీత్యా ఆలివ్ ఆయిల్ చాలా చాలా మంచిది. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ డి, విటమిన్ ఇ, విటమిన్ కే వంటి పోషకాలు చాలా ఉంటాయి. ఇందులో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కొలెస్ట్రాల్ను తగ్గిస్తాయి.

ఇక రెండవది వేరు శెనగ నూనె. ఇది కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. వంటలు రుచిగా ఆరోగ్యంగా ఉంటాయి. ఇందులో ఉండే విటమిన్ ఇ, ఫైటోస్టెరోల్ కారణంగా ఆరోగ్యానికి అద్భుత ప్రయోజనాలు కలగనున్నాయి.

ఇక మూడవది ఫ్లక్స్ సీడ్స్ ఆయిల్. ఇందులో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ ఆయిల్ శరీరంలో ఇన్ఫ్లమేషన్ తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గించాలంటే రోజువారీ డైట్లో ఫ్లక్స్ సీడ్స్ తప్పకుండా చేర్చాలి. అయితే ఫ్లక్స్ సీడ్స్ ఆయిల్ను అధిక ఉష్ణోగ్రత వద్ద వండకూడదు. ఫ్రిజ్లో కూడా ఉంచకూడదు.

## వాస్తవాల వెన్నెల హారం

సముద్రాన్ని తోడినా
ఏమైనా ఖాళీచేయగలమా!
విద్యాదానం చేస్తే
ఏమైనా తరిగిపోతుందా!
సూర్యుడు ఉదయిస్తే
ఎవరైనా ఆపగలరా!
పూదోట విరబూస్తే!
తావులే దాచగలరా!
పసి పిల్లలు నవ్వితే
అందాలే పూయవా!
ఇంటిలో నడయాడితే
శుభములే అరుదెంచవా!
పెద్దలను గౌరవిస్తే
దీవెనలే కురియవా!
వృద్ధులను ఆదరిస్తే
మేలులే దరిచేరవా!
ప్రతి దానికీ ఫలితము
ఖచ్చితంగా ఉంటుంది
వారి వారి క్రియలకూ
బహుమానం తెస్తుంది

**డా.డబ్బీరు శ్రీకాంత్ (సహజకవి)**

# ప్రజాపాలనలో అవకతవకలు

- అర్హత ఉన్నా ఆన్లైన్ లో నమోదు కానీ వివరాలు
- డేటా నమోదు చేసినవారి అసమర్థతే కారణమా!?
- కరెంటు జీరో బిల్, గ్యాస్ సబ్సిడీ అవ్వని వాళ్ళు వివరాలు మళ్ళీ ఇవ్వండి:అధికారులు
- నమోదై సబ్సిడీ అందనివారి పరిస్థితి సరే... అసలు ఆన్లైన్ వివరాలు లేని వారి సంగతేంటి!?
- ప్రభుత్వం నుండి ఆదేశాలొచ్చే వరకు ఆగల్సిందే : బయ్యారం ఎంపీడీఓ
- ఏంచేయాలో అర్థం కాక ఆగమౌతున్న సామాన్య జనం





బయ్యారం ప్రతినిధి,మార్చి11(జనంసాక్షి):
పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడింది ఆరుపథకాల ప్రకటనే. అలాంటి ఆరు పథకాలను తెరమీదకు తెచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేసేందుకు గత డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రజాపాలన కేంద్రాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అర్హుల నుండి దరఖాస్తులు స్వీకరించి రసీదును సంబంధిత దరఖాస్తుదారునకు అందించారు.ఆ వెంటనే వివరా లను ఆన్లైన్ ద్వారా ప్రభుత్వ డేటాబేస్లో క్రోడీకరించారు.అయితే ప్రజాపాలన దరఖాస్తు చేసినవారంతా ఆరుపథకాలకు దరఖాస్తు చేసుకున్నామని,ఇక ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు అందుతాయని కోటి ఆశలు పెట్టుకోగా ఇప్పుడు ఆ ఆశలన్నీ నిరాశలే అయ్యేలా ఉన్నాయి.అరకొర అవగాహన కలిగిన వారితో దరఖాస్తులను ఒక్కో అప్లికేషన్ కు రూ.15 ల చొప్పున రోజూ వారి ప్రైవేట్ సిబ్బందితో ఆన్లైన్ లో నమోదు చేయిస్తున్నారని అప్పట్లో సామాజిక మాధ్యమాలలో నెట్టింట వార్తలు చక్కర్లు కొట్టగా అటువంటిదేమిలేదని అధికారులు కొట్టిపడేసారు.కానీ అర్హులకు లబ్ధిచేకూరకపోవడంతో ఆ వాదనలు నిజమునే చెప్పాలి.మార్చి నెలలో కరెంటు బిల్ 'జీరో బిల్' రానివారు సోమవారం నుండి బయ్యారం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రంలో ప్రజాపాలన రసీదు తోపాటు, ఆధార్ కార్డు, ఆహారభద్రత కార్డు, మార్చి నెల కరెంటు బిల్లు రసీదు, గ్యాస్ కన్స్యూమర్ బుక్ ల జిరాక్స్ కాపీలను సమర్పించి వివరాలను నవీకరణ చేయాల్సిందేనని అధికారుల ఆదేశాలతో సోమవారం బయ్యారం ఎంపీడీఓ కార్యాలయం కు జనాలు బారులు తీరారు. అయితే గతంలో ప్రజాపాలన కేంద్రంలో దరఖాస్తు చేసి రసీదు పొందినవారి వివరాలు ఇప్పుడు ప్రజాపాలన సేవా కేంద్రం లో ఎటువంటి వివరాలు ఆన్లైన్ లో చూపించకపోవడంతో అర్హులైనవారు అధికారుల నిర్లక్ష్యం పై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

చాలామంది వివరాలు నమోదైనప్పటికీ 'డేటా నాట్ అప్డేడ్' అంటూ దర్శనమిస్తుండడంతో దిక్కుతోచని స్థితిలో బాధితులున్నారు. ఇదే విషయమై బయ్యారం ఎంపీడీఓ ను వివరణ కోరగా... ఆన్లైన్ లో నమోదు కాని వారి వివరాలను తిరిగి నమోదు చేయాలంటే వెబ్సైటు లో అవకాశం వచ్చేవరకు వేచి చూడాల్సిందేనని, ఈలోపు ఉన్నత అధికారుల నుండి ఆదేశాలు వస్తే వాటికనుగుణంగా వెళ్తామని అయన తెలిపారు.

# నగరంపల్లి వాసులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర
- ఓపెన్ కాస్ట్ -3 భూ నిర్వాసితులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**
సింగరేణి సంస్థ కేటికే ఓసి-3 ప్రాజెక్టు ఏర్పాటులో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇండ్ల నిర్మాణంలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘణపురం మండలం రామప్పకాలనీలో సోమవారం ఓపెన్ కాస్ట్ భూ నిర్వాసితులకు వారు ఇంటి స్థలాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ ఓపెన్ కాస్ట్ ఏర్పాటులో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని గతంలో హామి ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన హామి మేరకు ఇంటి స్థలాలు మంజూరు చేసినట్లు చెప్పారు. నగరంపల్లిలో వైద్య కళాశాల, ఆయుష్ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ యూనిట్లు ఏర్పాటు కానున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో వరంగల్, హైదరాబాదులో లభించే వైద్య సేవలు ఇక్కడ అందుబాటులోకి రానున్నాయని, ఈ ప్రాంతం ఘణనీయమైన అభివృద్ధిని సాధిస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పారు. భూములు కోల్పోయిన నిర్వాసితుల నుండి దరఖాస్తులు స్వీకరించామని, మొత్తం 250 దరఖాస్తులు రాగా క్షేత్రస్థాయిలో గ్రామసభలు నిర్వహించి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ నిష్పక్షపాతంగా నిర్వహించినట్లు చెప్పారు. ఇంకా ఎవరైనా అర్హులు మిగిలిపోతే తగిన ఆధారాలతో దరఖాస్తు చేస్తే విచారణ నిర్వహించి తగు చర్యలు చేపట్టి ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని చెప్పారు. ఇచ్చిన పట్టాల ఆధారంగా లబ్ధిదారులు తక్షణమే భూమి పూజ చేసుకోవాలని, అన్యాక్రాంతం కాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు. దళారులను ఆశ్రయించి మోసపోవద్దని, ఏదైన సలహాలు, సందేహాల కొరకు తహసిల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొన్నారు. గతంలో కొంత మంది ఇంటి పట్టాలు మంజూరు చేస్తామని ప్రజలను మోసాలకు గురిచేసినట్లు తన దృష్టికి వచ్చిందని, అలాంటి వారిపై పోలీసు కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలలో బాగంగా నియోజక వర్గంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఓపెన్ కాస్ట్ ఏర్పాటు వల్ల భూములు కోల్పోయిన నగరంపల్లి గ్రామానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని రానున్న 4, 5 సంవత్సరాల్లో ఈ ప్రాంతం వరంగల్ మాదిరిగా అభివృద్ధి సాధిస్తుందని తెలియజేశారు. సి.ఎస్.ఆర్ (కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబులిటి) నిధుల ద్వారా ఈ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని చెప్పారు. మొత్తం 84 మంది లబ్దిదారులకు చెల్పూర్ గ్రామ పరిధిలోని 143 సర్వే నెంబరులో 200 గజాల చొప్పున ఇంటి స్థలాల పట్టాలను అందజేసినట్లు చెప్పారు. ఇండ్లు నిర్మించుకోలేని పేదవారుంటే వారికి ప్రభుత్వ పరంగా ఇండ్లు నిర్మించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మంగీలాల్, తహశీల్దార్ మురళీధర్ ఎంపిడివో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి
### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యం..



**వరంగల్ ప్రతినిధి మార్చి 11 (జనం సాక్షి) :**
ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించా రు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాఖేడే, సంధ్యా రాణి ల తో కలిసి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈరోజు ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం (86 )దరఖాస్తులు రాగా(56) రెవెన్యూ, (30 )ఇతర శాఖ కు చెందినవి ఉన్నాయని. ఆయా దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులకు పరిష్కారం చేయాలని కలెక్టర్ అధికారులను కోరారు.

ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులకు చేరేవిధంగా జిల్లా అధికారులు చొరవ చూపాలని, ప్రజలనుండి వారం వారం స్వీకరించిన ధరకాస్తులలో పరిష్కరించేందుకు వీలుకానీ పక్షంలో దరఖాస్తుదారునకు అందుకు గల కారణాలను స్పష్టంగా తెలియజేస్తూ ప్రజావాణి పోర్టల్ లో పెండింగ్ దరఖాస్తులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల జిల్లా అధికారులను సూచించారు. ప్రజావాణిలో నర్సంపేట ఆర్డీవో కృష్ణ వేణి, జిల్లా పరిషత్ సిఇవో రాం రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝూను కలిసిన జర్నలిస్టులు

**వరంగల్ బ్యూరో, (జనం సాక్షి) :** ఈనెల 10వ తారీఖున వరంగల్ ఎస్ ఎన్ ఎం క్లబ్ వద్ద అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొండ సురేఖ సీతక్క కార్యక్ర మంలో తూర్పు జర్నలిస్టులపై పరుష పదజాలంతో దూషించిన వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి భారీ పై చర్యలు తీసుకోవాలంటూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ బాధ్యులు,పలు జర్నలిస్టులు సంఘాల నాయకులు సిపి అంబర్ కిషోర్కు సోమవారం ఫిర్యాదు చేశారు.

## నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ

- పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి
- నిష్పక్షపాతంగా సకాలంలో కేసులను పరిష్కరించాలి
- కేసులలో జాప్యం చేస్తే ఇక పై ఉపేక్షించేది లేదు
- జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్



**ములుగు ప్రతినిధి, మార్చి 11(జనంసాక్షి) :**
జిల్లా పోలీసు కార్యాలయంలో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శబరిష్ ఐపిఎస్ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు, దీనికి ఏఎస్పీ ఏటూరునాగారం సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ హాజరు అయ్యారు.ఈ సమావేశంలో, ఎస్పీ శబరిష్ పాత మరియు తాజా కేసులను సమీక్షించారు, ఇందులో క్రిమినల్, కోర్టు పెండింగ్, పోక్సో, ఎస్సీ ఎస్టీ, ఆస్తి కి సంబంధించిన నేరాలను పోలీస్ స్టేషన్ వారీగా ఒక్కో అధికారిని పిలిచి కేసు వివరాలను స్వయంగా పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం, డిసి ఆర్బి డిఎస్పి రాములు, ఎస్ బి ఇన్స్పెక్టర్ శ్రీధర్, సీఐ ములుగు రంజిత్, సీఐ పస్రా శంకర్, సీఐ ఏటూర్ నాగారం రాజు, సీఐ వెంకటాపురం కుమార్, ఆర్ఐ అడ్మిన్ సతీష్, ఆర్ఐ ఆపరేషన్ సంతోష్, ఎస్సై ములుగు వెంకటేశ్వర్లు, ఎస్సై వెంకటాపూర్ రాజు, ఎస్సై పసర షేక్ మస్తాన్, ఎస్ఐ ఎటునాగారం కృష్ణ ప్రసాద్, ఎస్సై మంగపేట రవి, ఎస్సై వెంకటాపురం అశోక్, ఎస్సై కన్నాయిగూడెం సురేష్, ఎస్సై పేరూరు రమేష్, ఎస్సై వాజేడు వెంకటేశ్వర్లు, ఎస్ ఐ డి సి ఆర్ బి కమలాకర్ పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ : ఇలా త్రిపాఠి

**ములుగు ప్రతినిధి, మార్చి 11(జనంసాక్షి) :**
ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్డిఒ సత్య పాల్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈరోజు ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం మూడు (21) దరఖాస్తులు రాగా (16) రెవెన్యూ , (5) ఇతర శాఖ కు చెందినవి ఉన్నాయి. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. మండల ప్రత్యేక అధికారులు కేటాయించిన మండలం లలో పర్యటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారి శ్రీపతి, సి పి ఓ ప్రకాష్, డిఈ విద్యుత్ శాఖ నాగేశ్వరరావు, డిసిఓ సర్దార్ సింగ్, యస్ సి కార్పోరేషన్ ఈ డి తుల రవి, డి డబ్లు ఓ స్వర్ణ లత లేనిన, కార్మిక శాఖా అధికారి వినోద, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఇ పి ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు. ఈ పోషణ పక్షం కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా మార్చి తొమ్మిదవ తేదీ నుండి 23వ తేదీ 2024 వరకు వివిధ అనుబంధ శాఖలు అధికారుల సమన్వయంతో గ్రామం, మండలం, ప్రాజెక్టు మరియు జిల్లా స్థాయిలలో నిర్వహించే కార్యక్రమాల షెడ్యూల్ గురించి వివరించడం జరిగింది. ఇట్టి నిర్దేశించిన కార్యక్రమాలలో అనుబంధ శాఖల గ్రామ మండల జిల్లా స్థాయి అధికారులందరూ పాల్గొని ఆయా స్థాయిలలోని ప్రజలకు గర్భిణీలకు పౌష్టికాహారం విశిష్టతను తెలపాలన్నారు.

జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా ఈ పోషణ పక్షం కార్యక్రమాల షెడ్యూల్ ను వివరిస్తూ గర్భిణీ స్త్రీ గా మొదలుకొని రెండు సంవత్సరాల పిల్లల వరకు వెయ్యి రోజుల ప్రాముఖ్యత, రక్తహీనత తగ్గించడానికి సాంప్రదాయ వంటకాలు యొక్క మరియు పోషకాహార విలువలను అదేవిధంగా ఈ సంవత్సరం పోషణ్ బి పడాయి బి మరియు గిరిజన సాంప్రదాయ స్థానిక ప్రాంత ఆహార పదార్థాలు మరియు పోషకాహారం పై అవగాహన కల్పించడం గర్భిణీ ఆరోగ్యం మరియు శిశు చిన్న పిల్లల ఆహారాచరణలపై ఉద్దేశించి మాట్లాడాలని తెలిపారు. ఇట్టి విషయాలను ఈ కార్యక్రమం ద్వారా తెలియవలసిందిగా సూచించారు.



### ప్రభుత్వ ప్రాధామ్య పథకాల సత్వర అమలు పై
# దృష్టి సారించాలి
### జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

నల్గొండటౌన్, మార్చి 11(జనంసాక్షి)
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి పీర్యాదులను స్వీకరించారు.ప్రజావాణిలో భాగంగా ఈవారం సైతం ఎప్పటిలాగే ఫిర్యాదుదారులు వారి వ్యక్తిగత సమస్యలు ,ఉద్యోగ, ఉపాధి, భూముల సమస్యలు, తదితర అంశాలపై ఫిర్యాదులను సమర్పించారు. ఫిర్యాదుల పరిష్కారంలో భాగంగా జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులను తన వద్దకు పిలిపించుకొని పిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద అర్హత ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకునే విధంగా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను ఆయా శాఖలకు సంబంధించిన లబ్ధిదారుల కు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని, అదేవిధంగా ఇతరులకు కూడా ఈ పథకం గురించి తెలియజేసి వారు లబ్ధి పొందే విధంగా చూడాలని కలెక్టర్ చెప్పారు. ఎన్నికలకు సంబంధించి ఉద్యోగుల డేటాను తక్షణమే సమర్పించాలని అన్నారు.టి- ఎస్ ఐ పాస్, డి ఐ పి సి కింద వచ్చిన దరఖాస్తులపై కలెక్టర్ సమీక్షించారు. టీ-ఎస్ ఐపాస్ కింద వచ్చిన దరఖాస్తులన్నింటిని ఆయా శాఖలు సకాలంలో పరిశీలించి అనుమతులు ఇస్తుండగా నిర్దేశించిన సమయంలో అమ్మట్లు ఇవ్వడంపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని కోరారు డిఐపిసి కింద ఎస్.సి, ఎస్.టి యూనిట్లకు సుమారు 56 దరఖాస్తులు రాగా, వాటన్నిటిని పరిశీలించి సిద్ధంగా ఉంచడం జరిగిందని, రవాణా శాఖ అనుమతి వచ్చిన తర్వాత వాటికి మంజూరు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

### సికింద్రాబాద్ .. విశాఖపట్నం మధ్య ప్రారంభం కానున్న
# రెండవ వందే భారత్ ఎక్స్‌ప్రెస్..
### 12 న భారత ప్రధాని నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభం

**ఖమ్మంజిల్లా బ్యూరో,మార్చ్ 10 (జనంసాక్షి):**
ప్రధానమంత్రి వందే భారత్ ప్రారంభోత్సవ ఎక్స్‌ప్రెస్ రైలును 12 మార్చి2024న సికింద్రాబాద్ నుండి జెండా ఊపి ప్రారంభం చేయనున్నారు (వీడియో కాన్ఫరెన్స్ ద్వారా) . తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ మధ్య 6 రోజులు (గురువారం మినహా)నడిచే ఈ రైలు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వేగవంతమైన అనుసంధానాన్ని కలుగజేస్తుంది .భారతీయ రైల్వేల సేవలకు గర్వకారణమైన ఈ వందే భారత్ ఎక్స్ ప్రెస్ సికింద్రాబాద్ మరియు విశాఖపట్నం మధ్య నడిచే రెండవ వందే భారత్ ఎక్స్ ప్రెస్ మరియు తెలంగాణ నుండి నాల్గవ వందే భారత్ ఎక్స్ ప్రెస్ 12 మార్చి, 2024 నుండి కార్యకలాపాలను ప్రారంభించనుంది . భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభోత్సవ ఎక్స్‌ప్రెస్‌ను సికింద్రాబాద్ స్టేషన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జెండా ఊపి ప్రారంభం చేయనున్నారు . ఈ రైలు సికింద్రాబాద్ స్టేషన్ నుండి విశాఖపట్నం వరకు నడపబడుతుంది. ప్రస్తుతం నడుస్తున్న వందే భారత్ రైలు రెండు తెలుగు రాష్ట్రాలను కలుపుతూ 100% కంటే ఎక్కువ సామర్థ్యంతో నడుస్తోంది కనుక ఇప్పుడు అదనంగా ప్రయాణీకుల ప్రయోజనం కోసం, మరో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును అదే మార్గంలో మరియు అదే స్టాపేజ్‌లతో ప్రవేశపెట్టడం జరుగుతున్నది. ఈ రైలు సాధారణ సేవలు విశాఖపట్నం నుండి సికింద్రాబాద్ వరకు 13 మార్చి, 2024 నుండి మరియు సికింద్రాబాద్ నుండి విశాఖపట్నం వరకు 15 మార్చి, 2024(శుక్రవారం) నుండి ప్రారంభమవుతాయి. వీటికి టిక్కెట్ల బుకింగ్స్ 12 మార్చి, 2023 నుండి అందుబాటులోఉంటాయి.రైలు నంబర్ 20707 సికింద్రాబాద్%--%విశాఖపట్నం వందే భారత్ ఎక్స్ ప్రెస్, సికింద్రాబాద్ నుండి ఉదయం 05.05 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 13.50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు నంబర్ 20708 విశాఖపట్నం .. సికింద్రాబాద్ రైలు మధ్యాహ్నం 14.35 గంటలకు విశాఖపట్నం నుండి బయలుదేరి రాత్రి 23.20గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైలు మార్గ మధ్యలో వరంగల్, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి మరియు సామర్లకోట రైల్వే స్టేషన్లలో రెండు దిశలలో ఆగుతుంది. ఈ రైలు ఏడు ఏ.సి చైర్ కార్ కోచ్‌లు మరియు ఒక ఎగ్జిక్యూటివ్ ఏ.సి చైర్ కార్ కోచ్‌లు కలిగి 530 మంది ప్రయాణీకుల సామర్థ్యంతో సేవలను అందిస్తుంది.

# ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం బ్యూరో,మార్చి 11 (జనంసాక్షి):**
ఇంటర్ మీడియట్ పరీక్షల నిర్వహణ సరళిని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరం నారాయణ జూనియర్ కాలేజీ ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌలిక సదుపాయాల కల్పన, ప్రహారీ గోడ భద్రత అంశాలను ఆయన పరిశీలించారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, ఎండల దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చీఫ్ సూపరింటెండెంట్ తో సహా ఇన్విజిలేటర్లు, పరీక్షా నిర్వహణ విధులకు కేటాయించిన ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి, లోనికి అనుమతించాలని, సెల్ ఫోన్ ను అనుమతించకూడదని కలెక్టర్ భద్రతా సిబ్బందిని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ , అధికారులు తదితరులు ఉన్నారు.



# ఎన్టీఆర్‌కు "భారత రత్న" ప్రకటించాలి
### ప్రధానికి ఎంపీ నామ నాగేశ్వరరావు లేఖ



**ఖమ్మం బ్యూరో, మార్చి 11 (జనంసాక్షి) :**
భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న అవార్డును దివంగత ప్రముఖ సినీ నటుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు ప్రకటించి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తి దాయకంగా నిలవాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ని కోరారు. ఈ మేరకు ఎంపీ నామ మోడీకి ప్రత్యేకించి లేఖ రాశారు.ఎన్టీఆర్ కు భారత రత్న అవార్డ్ ప్రధానం చేయడమే మనం ఆయనకు అర్పించే సముచితమైన నివాళి అని అన్నారు. ఆయనకు భారత రత్న అవార్డ్ రావాలన్నది దేశ ప్రజల కోరిక అని, హృదయ పూర్వక భావన అని పేర్కొన్నారు. భారతీయ సినిమా రంగం తో పాటు మన దేశంలోని సామాజిక-రాజకీయ రంగాలలో విశిష్ట సేవలందించిన మహోన్నతమైన వ్యక్తి అయిన నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్ ) పేరును భారతరత్న అవార్డుకు సిఫార్సు చేయాలని ఈ లేఖ ద్వారా ప్రతిపాదిస్తున్నానని నామ పేర్కొన్నారు.15" లోక్‌సభలో పార్లమెంట్ హౌస్‌లో ఎన్టీఆర్ కాంస్య విగ్రహ ప్రతిష్ఠాపనలో తానే ప్రత్యేక చొరవ తీసుకున్నానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతం గా పెద్దఎత్తున నాయకులు హాజరయ్యారని తెలిపారు.బహుముఖ నటుడిగా, చైతన్యవంతమైన రాజకీయ నేతగా ఎన్టీఆర్ చరిత్ర అసమానమైనదన్నారు.. వెండితెరపై అతని ప్రభావం లక్షలాది మంది భారతీయులకు తరతరాలుగా ఆనందాన్ని, స్ఫూర్తిని అందించిందని తెలిపారు. తన సినీ విజయాలతో ఎన్టీఆర్ రాజకీయాల్లోకి ప్రవేశి%శీ%చి, తన డైనమిక్ రాజకీయలతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో గణనీయమైన మార్పును తీసుకు వచ్చారని పేర్కొన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, ఆయన దార్శ నిక నాయకత్వం , ప్రజా సంక్షే మం పట్ల నిబద్ధతతో సామాజిక చైతన్యంపై చిరస్థాయి గా ముద్ర వేశారన్నారు. అందుకే భారతరత్నకు ఆయన పేరును సిఫారసు చేయడానికి అర్హుడని అన్నారు.ప్రజల సంక్షేమం కోసం ఎన్టీఆర్ అంకిత భావంతో సామాజిక న్యాయం కోసం పాటుపడ్డారని, సాధికారతలో మహిళల హక్కులు, ప్రజాస్వామ్య సూత్రాల పట్ల తిరుగులేని నిబద్ధత, సమాజం, దేశం పట్ల ఆయన చేసిన సేవలకు, నిబద్ధతకు ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమేనని అన్నారు.ఎన్టీఆర్‌కి ఈ ప్రతిష్టాత్మకమైన గౌరవాన్ని అందించడం ద్వారా, ప్రజా జీవితంలోని అన్ని రంగాలలో శ్రేష్ఠతను, నాయకత్వాన్ని గుర్తించాలనే మా నిబద్ధతను పునరుద్ఘాటించడమే కాకుండా ఆయనకు నివాళుల ర్పిస్తున్నామని చెప్పారు. ప్రత్యేక చొరవ తీసుకుని, పార్లమెంటు ద్వారా ఎన్టీఆర్ కు భారతరత్న అవార్డును ప్రదానం చేయడం ద్వారా మన దేశానికి ఆయన చేసిన అమూల్యమైన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి
### ఉపాధి హామీ పథకంలో చేపట్టిన సీసీ రోడ్లు డ్రైన్స్ పూర్తి చేయాలి
### మొక్కల రక్షణకు సత్వర చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ వెంకట్రావు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
వేసవి దృష్ట్యా నర్సరీలు,నాటిన మొక్కలకు నీటి వసతి కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అధికారులను ఆదేశించారు.జిల్లాలో భూసమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లతతో కలసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని జీపీలలో ఉన్న నర్సరీలు, అలాగే నాటిన మొక్కలను సంరక్షించాలని సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో నీటి ఎద్దడి రాకుండా సంబంధిత అధికారులు నిరంతరం క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని సూచించారు.పశువులకు నీటి తొట్టెలలో నీటి వసతి కల్పించాలని అన్నారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ క్రింద గ్రామాల్లో చేపట్టిన సీసీ రోడ్లు, సిసి డ్రైన్స్ అన్ని పనులను నెల చివరి నాటికి పూర్తి చేయాలని, అలాగే మండలాల వారిగా పనుల పురోగతి వివరాలు తెలుసుకొని పనులకు సంబంధించి ఎఫ్టిఓలు జనరేట్ చేయాలని సూచించారు.ధరణిలో ఫిజికల్ ఫైల్స్ తహసీల్దార్ స్థాయి, ఆర్డిఓ స్థాయి అధికారులు పరిశీలించి అక్కడే పరిష్కరించాలని,జిల్లా కలెక్టర్ కి సంబంధించినవి పంపించాలని సూచించారు. ప్రజావాణిలో వివిధ భూ సమస్యలపై 25 దరఖాస్తులు అందాయని, ఇతర శాఖల నుండి 16, మొత్తం 41 దరఖాస్తులు అందాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ అప్పారావు, డిఆర్డీఓ పిడి మధుసూదన్ రాజు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, డిఈఓ అశోక్, డిపిఓ సురేష్ కుమార్, డిఏఓ శ్రీధర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తుది శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీలోనే
### పార్టీ మారుతున్నట్లు చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దు
### టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
తాను పార్టీ మారుతున్నట్లు జరుగుతున్న రాజకీయ దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నానని, ఇలాంటి అసత్య ప్రచారాలను నమ్మవద్దని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాజకీయ ప్రత్యర్థులు తన ఎదుగుదలను చూసి ఓర్వలేకనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.ఇలాంటి చర్యలు మానుకోవాలని అన్నారు.తన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమని, ఎమ్మెల్యే టికెట్ ఆశించినప్పుడు పార్లమెంట్ టికెట్ పై హామీ ఇచ్చారని తెలిపారు.అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి తనకు చిన్ననాటి మిత్రుడని, ఆయనకు తన పూర్తి మద్దతు ఉంటుందని చెప్పారు.తుది శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీలోనే, సీఎం రేవంత్ రెడ్డితోనే ఉంటానని అన్నారు.ఏ పార్టీలు తనను సంప్రదించలేదని తెలిపారు.తన జీవితం కాంగ్రెస్ పార్టీకి, సూర్యాపేట ప్రజలకే అంకితమన్నారు. నల్లగొండ పార్లమెంట్ టికెట్ పై తనతో అధిష్టానం సంప్రదింపులు జరిపారని, సముచిత స్థానం కల్పిస్తామన్న స్పష్టమైన హామీ ఏఐసీసీ, పీసీసీ నుండి ఉందని తెలిపారు.

# పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు
### జిల్లా యస్.పి చందనా దీప్తి



**నల్గొండటౌన్, మార్చి 11(జనంసాక్షి):**
అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు నిందితులు అరెస్ట్ వారి వద్దనుండి 46.5 కింటాల్ పీడీఎస్ బియ్యం, 90 వేల రూపాయల,అశోక్ లేలాండ్ ట్రాలీ, మారుతి సుజుకి ఆల్టో వాహనాలు స్వాధీనం,జిల్లా యస్.పి ఆదేశాల మేరకు నమ్మదగిన సమాచారం మేరకు నల్గొండ జిల్లా టాస్క్ ఫోర్స్ టీం శాలిగౌరారం యస్.ఐ మరియు సిబ్బంది సమన్వయంతో కట్టంగూరు గ్రామానికి చెందిన గాధగోని సైదులు మరియు గాధగోని జానకి రాములు అశోక్ లేలాండ్ వాహనం నందు తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు సరఫరా చేస్తున్న పిడిఎస్ బియ్యాన్ని ఆకారం గ్రామానికి చెందిన శ్యామల నాగరాజు వద్ద నుండి 93 బస్తాలు అనగా 46.5 క్వింటాలు బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి తరలిస్తుండగా వాహనాన్ని పట్టుబడి చేసి సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేయడం జరిగింది తెలిపారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల చట్టవ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలైన గంజా,జూదం బెట్టింగ్,అక్రమ పీడీఎస్ రైస్ రవాణా, లాంటి వాటిని అరికట్టేందుకు నిరంతరం నిఘా పెడుతూ స్పెషల్ డ్రైవ్ లు చేస్తూ విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తున్నామని అన్నారు. పేద ప్రజల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పక్కదారి పట్టించిన, ప్రజల ఆహార భద్రతకు భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఈ లాంటి నేరాలు అలవాటుగా చేస్తున్న వారి పై పీడీ ఆక్ట్ చట్టం నమోదు చేస్తామని అన్నారు.అక్రమ వ్యాపారాలకు అడ్డుకట్ట వేయడం కోసం పోలీసు శాఖ నిరంతరం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తుందని అన్నారు.

# ఫణిగిరి మ్యూజియంను అద్భుతంగా తీర్చిదిద్దుతాం
### బౌద్ధ విధానం బౌద్ధ జ్ఞానానికి శిల్పాలే నిదర్శనం - తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
దేశ, అంతర్జాతీయ స్థాయిలో ఫణిగిరి మ్యూజియంను అభివృద్ధి చేస్తామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సోమవారం నాగారం మండలం ఫణిగిరి గుట్ట వద్ద స్థల ప్రదర్శనశాల ప్రారంభోత్సవం,గుట్టపై బౌద్ధ స్థూపాల తవ్వకాల పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యార్, వారసత్వ శాఖ సంచాలకులు భారతీ హొళికేరి, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావుతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దేశ, అంతర్జాతీయ స్థాయిలో ఫణిగిరి ప్రత్యేక స్థానం కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటిసారి ఫణిగిరి మ్యూజియంను చేపట్టామని, రాష్ట్రంలో 14 మ్యూజియంలు ఉన్నాయని అన్నారు.ప్రభుత్వం పురాతన బౌద్ధ వస్తువులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.గుట్టపై 83 ఎకరాలకు పైగా ఉన్న బౌద్ధ స్థూపం ఆవరణలో వివిధ కళల స్థూపాల తవ్వకాల పనులు చేపట్టుటకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.ఈ పనులకు రూ.43 లక్షలు కేటాయించినట్లు తెలిపారు.ఈ పనులను 90 రోజుల్లో పూర్తి చేయడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యార్ మాట్లాడుతూ బౌద్ధ సంపదకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.తవ్వకాల్లోని 9 బౌద్ధ పురాతన స్థూపాలు ఇటీవల కాలంలో న్యూయార్క్, దక్షిణ కొరియాలో ప్రదర్శించబడ్డాయని తెలిపారు. బౌద్ధ పర్యాటకులు, పర్యాటక ప్రేమికులు ఎక్కువగా సందర్శన చేసేలా అద్భుతంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.పర్యాటక చరిత్రలో ప్రముఖ, కీలకమైన ప్రదేశంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఫణిగిరి గుట్టను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్కాలజీ శాఖ డిడి నారాయణ, మ్యూజియమ్స్ డిడి నాగరాజు, ఏడి మల్లు నాయక్, నర్సింగ్, తహశీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ శోభారాణి, ఆర్కిటెక్ ఇసాక్, కన్సల్టెంట్ పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా లో ధరణిపై తహసీల్దార్ లకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్



**ఖమ్మం అర్బన్,మార్చి 11 (జనంసాక్షి):**
జిల్లా లో ధరణి కి సంబందించిన పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్ తహసీల్దార్లను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సముదాయంలో తహసీల్దార్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా లో ధరణి పెండింగ్ ఫైల్స్ ప్రక్రియ పై సమీక్షించి తహసీల్దార్ లకు పలు ఆదేశాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలాల వారీగా తహసీల్దార్ కార్యాలయంలో ధరణి పెండింగ్ దరఖాస్తుల పై సమీక్షించారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారి రాజేశ్వరి, ఆర్.డి.ఓ. గణేష్, కలెక్టరేట్ ఎ.ఓ. అరుణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు నాగేశ్వరావు, మదన్ గోపాల్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి
### జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



**ఖమ్మం బ్యూరో,మార్చి 11 (జనంసాక్షి):**
ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ సంబంధిత శాఖల అధికారులు ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే లో అర్జీ దారుల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించి తగు చర్య నిమిత్తం అధికారులను ఆదేశించారు. ఖమ్మం నగరం గుట్టల బజారుకు చెందిన ఎస్డి యాకూబ్ తనకు ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సర్వే నెంబరు 131 మరియు 132 మింలే కాలి ప్లాట్ నెంబరు 474 విస్తీర్ణం 125 గజములు తన స్వాధీనంలో కలదని, అట్టి స్థలంలో కరకట్ట నిర్మాణమునకు గాను నా యొక్క ప్లాట్ ను ప్రభుత్వం స్వాధీనం పరుచుకున్నారనీ దానికి బదులుగా ఇతర ప్రాంతంలో ఇంటి ప్లాటు మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఖమ్మం అర్బన్ తాసిల్దారును ఆదేశించినైనది.ఖమ్మం నగరం వెంకటేశ్వర నగర్ కు చెందిన పి రజిత, వల్లాల స్వరూప రాణి, తాము కూలి పని చేసుకుని జీవనం సాగిస్తున్నామని వెంకటేశ్వర నగర్ లో ఇంటి స్థలము కలదని ఇంటి నిర్మాణం నిమిత్తం గ్రుహలక్ష్మి పథకం కింద ఆర్థిక సాయం మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఖమ్మం అర్బన్ తాసిల్దారును ఆదేశించినారు.మాటూరు పేటకు చెందిన ఎం వెంకట నరసమ్మ తాము పేదవారమని ప్రమాదంలో తన భర్త రెండు కాళ్లు విరగడం జరిగిందని నివసించడానికి ఎలాంటి ఇల్లు లేదని సైదల్లిపురంలో ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఇల్లు మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తుని ముదిగొండ తాసిల్దార్ కు తగు చర్య నిమిత్తం ఆదేశించనారు.తల్లాడ మండలం లక్ష్మీపురం గ్రామం కు చెందిన బి జగన్మోహన్ రెడ్డి తన కుమారుడు ముగ్గుల జితేందర్ రెడ్డి కి జ్వరం రావడంతో గ్రామంలోని ఆర్ఎంపి వైద్యుడు వేమిరెడ్డి సత్యనారాయణరెడ్డి చేసిన వైద్యం వల్ల డ్రగ్ రియాక్షన్ అవ్వడం జరిగిందని హైదరాబాద్ డాక్టర్లు తెలియజేసినందున ఆర్ఎంపీ వైద్యులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాల్సిందిగా సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఆదేశించారు.తల్లాడ మండలం కేశవపురం గ్రామం కు చెందిన మాగంటి కమల తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఓఎస్సీకి ఆదేశించారు.గ్రీవెన్స్ డే కార్యక్రమంలో అదరపు కలెక్టర్లు బి సత్యప్రసాద్, డి మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారి రాజేశ్వరి, ఆర్. డి. ఓ. గణేష్ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి
### బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి
### జిల్లా ఎస్ పి చందన దీప్తి

**నల్గొండటౌన్, మార్చి 11(జనంసాక్షి):**
ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 40 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ రోజు వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.








# 'బేర్'మన్నాయి

## నష్టాలతో ముగిసిన మార్కెట్ సూచీలు

**ముంబయి(జనంసాక్షి):**దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం భారీ నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల బలహీన సంకేతాలకు తోడు, దేశీయంగా కీలక రంగాల షేర్లలో వెల్లువెత్తిన అమ్మకాలు సూచీల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి.ఫలితంగా సూచీలు పతనమయ్యాయి. సెన్సెక్స్ 600 పాయింట్లకు పైగా దిగజారగా.. నిఫ్టీ 22,350 మార్క్ దిగువకు పడిపోయింది. ఈ ఉదయం 74,175.93 వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే సాగింది. ఒక దశలో 73,433 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరకు 616.75 పాయింట్లు కోల్పోయి 73,502.64 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ కూడా 160.90 పాయింట్ల తగ్గి 22,332.65 వద్ద స్థిరపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 8 పైసలు క్షీణించి 82.75 వద్ద ముగిసింది.నిఫ్టీలో టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, బజాజ్ ఆటో, ఎస్‌బీఐ షేర్లు భారీగా నష్టపోయాయి. అపోలో హాస్పిటల్స్, నెస్లే ఇండియా, సిప్లా, ఎస్‌బీఐ లైఫ్ ఇన్స్యూరెన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు కాస్త రాణించాయి. దాదాపు అన్ని రంగాల షేర్లు కుదేలయ్యాయి. ఆటో, ఎఫ్ఎంసీజీ, చమురు, బ్యాంకింగ్, ఐటీ, రియల్టీ, లోహ, విద్యుత్ రంగాల సూచీలు 0.5 నుంచి 1 శాతం మేర కుంగాయి.

## ప్రభుత్వంతో దేశీయ కంపెనీలు జట్టు కట్టాలి

**మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా**

**ఢిల్లీ(జనంసాక్షి):**పరిమాణం, వినూత్నత పెంచుకునేందుకు, అంతర్జాతీయ స్థాయి కోసం ప్రభుత్వంతో దేశీయ కంపెనీలు భాగస్వామ్యం కుదుర్చుకోవాలని మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా సూచించారు.తద్వారా అంతర్జాతీయ శక్తిగా ఎదగాలన్న భారత్ లక్ష్యంలో దేశీయ కంపెనీలూ పాలుపంచుకుంటాయని పేర్కొన్నారు. మరిన్ని రంగాలకు ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకాన్ని విస్తరించడం ద్వారా దేశీయ పరిశ్రమకు ప్రభుత్వం తోడ్పాటు ఇవ్వాలని కోరారు. అంకుర సంస్థలు, ఇన్నోవేటర్‌లకు నిబంధనల సరళీకరణ, లాజిస్టిక్స్ వ్యయాలు తగ్గించడం ద్వారా పోటీతత్వం పెంచే చర్యలు చేపట్టాలని సూచించారు.

# బిట్‌కాయిన్ పైపైకి..

- తొలిసారి 71,000 డాలర్లు దాటిన విలువ
- కొనసాగుతున్న క్రిప్టో ర్యాలీ..



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ప్రముఖ క్రిప్టోకరెన్సీ బిట్‌కాయిన్ విలువ తొలిసారి 71,000 డాలర్ల మార్క్‌ను దాటింది. కాయిన్‌డెస్క్ వివరాల ప్రకారం సోమవారం ఓ దశలో 71,263.78 డాలర్ల వద్ద రికార్డు గరిష్ఠాన్ని నమోదు చేసింది.గత 24 గంటల్లో దాదాపు 2.5 శాతానికి పైగా లాభపడింది. దీంతో బిట్‌కాయిన్ మార్కెట్ క్యాపిటలైజేషన్ 1.40 లక్షల కోట్ల డాలర్లు దాటింది. 2024లో ఇప్పటి వరకు ఈ క్రిప్టో విలువ 67 శాతం మేర లాభపడడం విశేషం.స్పాట్ బిట్‌కాయిన్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లకు అమెరికా మార్కెట్ నియంత్రణా సంస్థలు ఆమోదం తెలిపిన ప్పటి నుంచి ఈ టోకెన్ విలువ పెరుగుతూ వస్తోంది. త్వరలో అగ్రరాజ్యంలో వడ్డీరేట్ల కోత ఉండొచ్చనే సంకేతాలు తాజా ర్యాలీకి దోహదం చేస్తున్నాయి. మరోవైపు బిట్‌కాయిన్, ఇథేరియం 'ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ నోట్ల'కు దరఖాస్తులను స్వీకరించాలని లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిర్ణయించినట్లు సమాచారం.

# రూపాయల్లో వాణిజ్యానికి పలు దేశాల ఆసక్తి

**పియూష్ గోయల్**



**ఢిల్లీ(జనంసాక్షి):**అనేక దేశాలు భారత్‌తో రూపాయల్లో వాణిజ్యం చేసేందుకు ఆసక్తిగా ఉన్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. బంగ్లాదేశ్, శ్రీలంక సహా గల్ఫ్ ప్రాంతంలోని దేశాలు ముందుకు వస్తున్నాయని వెల్లడించారు. తద్వారా లావాదేవీల ఖర్చులను తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయన్నా రు. భారత అంతర్జాతీయ వాణిజ్యంలో ఇదొక మైలురాయిగా మారుతుందని విశ్వాసం వ్యక్తంచేశారు.రూపాయల్లో వాణిజ్యం విషయమై భారత్‌తో ఇప్పటికే బంగ్లాదేశ్, శ్రీలంక చర్చలు జరుపుతున్నాయని గోయల్ వెల్లడించారు. కొన్ని గల్ఫ్ దేశాలు సైతం ఆ దిశగా ఆసక్తి వ్యక్తం చేశాయన్నారు. సింగపూర్ ఇప్పటికే ఈ ప్రక్రియ ప్రారంభించిందని చెప్పారు. దీని ప్రయోజనాలు తెలియడానికి కొంత సమయం పడుతుందన్నారు. ఆ తర్వాత అభివృద్ధి చెందిన దేశాలూ ముందుకువస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. దేశీయ కరెన్సీల్లో వ్యాపారం వల్ల ఉన్న ప్రయోజనాలు ఇతర దేశాలకు క్రమంగా తెలిసొస్తోందన్నారు.ఇతర కరెన్సీల్లో వాణిజ్యం వల్ల విదేశీ మారకానికి డిమాండ్ పెరుగుతుందని గోయల్ వివరించారు. తద్వారా డబ్బు మార్చుకోవడానికి అధికంగా వెచ్చించాల్సి వస్తుందన్నారు. ఇది లావాదేవీల ఖర్చును పెంచేస్తుందని చెప్పారు. పైగా డబ్బు మార్పిడికి సమయం పడుతుందని తెలిపారు. ఈనేపథ్యంలో స్థానిక కరెన్సీల్లో వాణిజ్యం ఎంతో ఉపయోగకరమన్నారు. అయితే, దీని అమలు సమయంతో కూడుకున్న వ్యవహారమని పేర్కొన్నారు. కేంద్ర బ్యాంకుల స్థాయిలో వ్యవస్థను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. దాన్ని ఎగుమతి, దిగుమతిదారులు ఆమోదించి, అమలుచేయాలన్నారు. ఈనేపథ్యంలో రూపాయల్లో వాణిజ్యం ఒకసారి ప్రారంభమైతే.. అది వెంటనే ఊపందుకుంటుందని వివరించారు.ఇతర కరెన్సీలతో పోలిస్తే భారత రూపాయి స్థిరంగా ఉందని గోయల్ గుర్తుచేశారు. ఇది కూడా పలు దేశాల ఆసక్తికి కారణమని తెలిపారు. మరోవైపు డాలర్ల కొరత ఉన్న దేశాలకూ ఇది ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. నేపాల్, భూటాన్ వంటి పొరుగు దేశాలతో భారత్ తొలుత రూపాయల్లో వ్యాపారాన్ని ప్రారంభించింది. రష్యాతోనూ ఆ దిశగా ఏర్పాట్లు చేసుకుంది. మన రూపాయిని శ్రీలంక తమ విదేశీ కరెన్సీ జాబితాలో చేర్చింది. భారత్ తొలుత ముడి చమురు కోసం యూఏఈకి రూపాయల్లో చెల్లింపులు చేసింది. అప్పటినుంచి మన కరెన్సీని అంతర్జాతీయీకరించడంపై ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఆ మేరకు విదేశీ వాణిజ్య విధానంలో మార్పులు చేసింది.

# సుప్రీం తీర్పు ఎఫెక్ట్..

## ఎస్‌బీఐ షేర్ విలువ పతనం!

ఎన్నికల బాండ్ల వివరాల వెల్లడికి అదనపు సమయం ఇచ్చేది లేదని భారతీయ స్టేట్ బ్యాంకుకు సుప్రీం కోర్టు స్పష్టం చేయడం సదరు బ్యాంకు షేర్ల విక్రయాలపై ప్రభావం చూపినట్లు తెలుస్తోంది.ఉదయం నుంచి ఎస్‌బీఐ షేర్ల అమ్మకాల జోరు కొనసాగుతోంది. ఈ క్రమంలో షేర్ ధర మధ్యాహ్నం ఒంటిగంట వరకు 2శాతం క్షీణించింది. సోమవారం ఉదయం రూ.788.5 ధరతో ప్రారంభమైన షేర్.. మధ్యాహ్నానికి రూ.16 కోల్పోయింది. ప్రస్తుతం రూ. 772 వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఒకేరోజు ఈస్థాయిలో పడిపోవడం ఫిబ్రవరి 12 తర్వాత ఇదే తొలిసారి అని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఎన్నికల బాండ్ల వివరాల వెల్లడించేందుకు ఎస్‌బీఐ అదనపు సమయం కోరడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. బ్యాంకు చేసిన అభ్యర్థనను తోసిపుచ్చుతూ.. మార్చి 12లోగా విరాళాల వివరాలు ఎన్నికల సంఘానికి వెల్లడించాల్సిందేనని ఆదేశించింది. అలాగే ఆ సమాచారాన్ని మార్చి 15 సాయంత్రం 5 గంటల్లోగా వెల్లడించాలని ఈసీని ఆదేశించింది. ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడి చేయడానికి గడువును జూన్ 30 వరకూ పొడిగించాలంటూ ఎస్‌బీఐ దాఖలు చేసిన పిటిషన్ తిరస్కరణకు గురికావడం షేర్ విలువపై ప్రభావం చూపినట్లు కనిపిస్తోంది.




| నెక్ గుడ్ల ధరలు | ఒకటి | వంద |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 4.10 | ₹ 410 |
| వరంగల్ | ₹ 4.12 | ₹ 412 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
హైదరాబాద్

₹60,750 (22 క్యారెట్లు) | ₹66,270 (24 క్యారెట్లు)

చెన్నై

₹61,500 (22 క్యారెట్లు) | ₹ 67,100 (24 క్యారెట్లు)

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹79,000

## ఎయిర్‌టెల్‌లో 2 ప్రీపెయిడ్ ప్లాన్ల ధర పెంపు

ప్రముఖ దేశీయ టెలికాం సంస్థ భారత ఎయిర్‌టెల్ రెండు ప్రీపెయిడ్ ప్లాన్ల ధరలను పెంచింది. ఒక్కో యూజర్‌పై వచ్చే సగటు ఆదాయాన్ని పెంచుకోవటంలో భాగంగానే కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రూ.118, రూ.289 ప్లాన్ల ధరలు ఇప్పుడు వరుసగా రూ.129, రూ.329కి చేరాయి. ఈ మేరకు ఎయిర్‌టెల్ వెబ్‌సైటు, మొబైల్ యాప్‌లో మార్పులు చేశారు. ఎయిర్‌టెల్ రూ.129 ప్లాన్ ఓ డేటా వోచర్. 12 జీబీ డేటా లభిస్తుంది. దీని కాలపరిమితి బేస్ ప్లాన్ గడువుతో ముగుస్తుంది. కావాలంటే ఒక్క రోజులోనైనా ఈ డేటా మొత్తాన్ని ఉపయోగించుకోవచ్చు. ఇంతకు మించి ఈ ప్లాన్‌లో ఇతర ప్రయోజనాలేమీ లేవు. ధరలు పెంచటంతో ఒక్కో జీబీపై వెచ్చించే మొత్తం రూ.9.83 నుంచి రూ.10.75కు చేరింది. గతంలో ఈ ప్లాన్ ధర రూ.289. దీని వ్యాలిడిటీ 35 రోజులు. 4జీబీ డేటా లభిస్తుంది. అపరిమిత వాయిస్ కాలింగ్, 300 ఎసెమ్మెస్‌లు వస్తాయి. ఎలాంటి అదనపు ఛార్జీ లేకుండానే అపోలో 24/7 సర్కిల్ సబ్‌స్క్రిప్షన్, ఉచిత హలోట్యూన్స్, వింక్ మ్యూజిక్ వంటి ఎయిర్‌టెల్ థ్యాంక్స్ ప్రయోజనాలు లభిస్తాయి. తాజా ధర సవరణతో ఒక్కో రోజు ఈ ప్లాన్‌పై వెచ్చించే మొత్తం రూ.8.25 నుంచి రూ.9.4కు చేరింది.

# మితిమీరిన సాంకేతికతతో భవిష్యత్తు పీడకలే..



- ఆనంద్ మహీంద్రా

ముంబయి: రోజురోజుకీ సాంకేతికతలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. దానికనుగుణంగా కొత్త ఆవిష్కరణలు వస్తున్నాయి. అయితే, మితిమీరిన సాంకేతిక వినియోగంతో అనర్థాలు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుత తరంలో చాలామంది తమ రోజువారీ పనుల కోసం ఎక్కువగా టెక్నాలజీపై ఆధారపడుతుండటమే ఇందుకు కారణమంటున్నారు. తాజాగా ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా కూడా దీనిపై ఆందోళన వ్యక్తంచేశారు. ఇందుకు ఉదాహరణగా ఆయన ఒక వీడియోను ఎక్స్‌లో షేర్ చేశారు.షాపింగ్‌మాల్‌లో ఓ యువకుడు ఒక చేతిలో పాప్‌కార్న్, మరో చేతిలో కూల్‌డ్రింక్ పట్టుకుని సింగిల్ వీల్ ఏఐ స్కూటర్‌పై వెళుతుంటాడు. కళ్లకు విజన్ ప్రో అద్దాలు, స్కూటర్ హ్యాండిల్‌కు రెండు స్మార్ట్‌ఫోన్‌లు ఉంటాయి. ఈ వీడియోను ఉద్దేశిస్తూ.. "టెక్నాలజీతో పూర్తిగా కనెక్టయి.. వాస్తవ ప్రపంచంతో డిస్‌కనెక్ట్ అయ్యాడు. ఇదే భవిష్యత్తు అయితే.. అది పీడకలే అవుతుంది" అని ట్వీట్ చేశారు. సాంకేతికతపై మహీంద్రా ఆందోళన వ్యక్తంచేయడం ఇదే మొదటిసారి కాదు. గతంలో హోలీ వేడుకల్లో ఆయన పాల్గొన్నట్లు ఏఐతో సృష్టించిన ఫొటోను షేర్ చేస్తూ.. భవిష్యత్తు భయానకంగా ఉండబోతోందని అభిప్రాయపడ్డారు.ఈ పోస్టు చూసిన నెటిజన్లు ఆయనతో ఏకీభవిస్తూ తమ అభిప్రాయాన్ని తెలియజేస్తున్నారు. 'సాంకేతికత అందుబాటులోకి వచ్చాక చాలామంది పిల్లలు తమ బాల్యాన్ని సరిగా ఆస్వాదించడం లేదు'. 'రాబోయే రోజుల్లో మనుషులు ఒకరితో ఒకరు మాట్లాడుకొనే పరిస్థితి ఉండదు. ఎక్కువగా మెషీన్లతోనే కనెక్ట్ అవుతారు', 'టెక్నాలజీ మనిషిలోని సృజనాత్మకను దెబ్బతీస్తోంది" అని కామెంట్లు చేస్తున్నారు.

# యోగి డీప్‌ఫేక్..



లఖ్‌నవూ: సమాజానికి ముప్పుగా మారుతున్న డీప్‌ఫేక్ వీడియోలు, ఫొటోల కట్టడికి కేంద్రం చర్యలు చేపడుతున్నా వీటి బెడద మాత్రం తప్పడం లేదు. మార్ఫింగ్ వీడియోలపై ప్రముఖుల నుంచి ఆందోళన వ్యక్తమవుతోంది.తాజాగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ డీప్‌ఫేక్ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. డయాబెటిక్ ఔషధానికి ప్రచారం చేస్తున్నట్లు అందులో ఉంది. మధుమేహ బాధితులు ఔషధాన్ని కొనుగోలు చేయాలంటూ ఆదిత్యనాథ్ ప్రోత్సహిస్తున్నట్లు కేటుగాళ్లు ఈ వీడియోను సృష్టించారు. ఓ న్యూస్ ఛానల్ క్లిప్‌లో ఆయన మాట్లాడుతున్నట్లుగా ఉంది. హజ్రత్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైబర్ క్రైం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇటీవల టీమ్‌ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ, క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్ నకిలీ వీడియోలు వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే.వారు బెట్టింగ్, గేమింగ్ యాప్‌లకు ప్రచారం చేస్తున్నట్లు మార్ఫింగ్ చేశారు. తీవ్ర ముప్పుగా మారుతున్న నకిలీ సమాచార వ్యాప్తి కట్టడికి చర్యలు తీసుకుంటామని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇటీవల పేర్కొన్నారు. తప్పుడు సమాచారాన్ని గుర్తించి వెంటనే తొలగించాలని సామాజిక మాధ్యమ సంస్థల ప్రతినిధులను కేంద్రం ఆదేశించింది.

# హైతీలో హైరానా..

## ఆ దేశాన్ని గడగడలాడిస్తోన్న 'బార్బెక్యూ' సాయుధ మూకల దాడులతో అల్లకల్లోలం



సాయుధ మూకల దాడులతో కరీబియన్ దేశం హైతీ అట్టుడుకుతోంది. ప్రధాని అరియెల్ హెన్రీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కొన్ని ముఠాలు విరుచుకుపడుతున్నాయి. ఇందులోభాగంగా హైతీ రాజధాని పోర్ట్ ఒ ప్రిన్స్‌కు వెళ్లే మార్గాలన్నీ ఇప్పటికే క్రిమినల్ గ్యాంగుల చేతుల్లోకి వెళ్లిపోయాయి.కెన్యాతో రక్షణ ఒప్పందం చేసుకోవడానికి ప్రధాని ఏరియల్ హెన్రీ ఇటీవల కెన్యా పర్యటనకు వెళ్లిన సమయంలో దేశ రాజధానిలో నేరగాళ్ల ముఠాలు ఒక్కసారిగా రెచ్చిపోయాయి. పోలీస్‌స్టేషన్లు, అంతర్జాతీయ విమానాశ్రయాలు, జైళ్లను లక్ష్యంగా చేసుకొని దాడులు చేపట్టారు. ఈ సమయంలో దేశంలోనే అత్యంత తీవ్రమైన నేరగాళ్లను ఉంచే పోర్ట్ ఒ ప్రిన్స్ జైలుపైనా వీరు దాడులు చేశారు. తీవ్రమైన నేరాలు చేసినవారిని బంధించే జైలును బద్దలు కొట్టుకొని వందలమంది ఖైదీలు తప్పించుకున్నారు. దాంతో దేశ ప్రజలు భయంతో వణికిపోతున్నారు. ప్రస్తుత అస్థిరతకు 'జీ9 అండ్ ఫ్యామిలీ' గ్యాంగ్ లీడర్ జిమ్మీ చెరిజియర్ అలియాస్ బార్బెక్యూ (ఏతిఏఏఏ అష్ట్రవతీతిళితివతీ జీశ్రీతిజీబ ఃజీతీఏవఇబీవ)యే ప్రధాన కారకుడు.ప్రధాని రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తోన్న జిమ్మీ.. ఇందుకోసం చెడు శక్తులతో సావాసం చేస్తానని ప్రతిజ్ఞ చేశాడు. ఎంతోమందిని సజీవ దహనం చేయడం వల్లే అతడికి బార్బెక్యూ అని పేరొచ్చిందట. కాని, అతను మాత్రం చిన్నప్పుడు తన తల్లి ఆ ముద్దుపేరు పెట్టిందంటున్నాడు. గతంలో హైతీ పోలీసుశాఖలో పనిచేసిన జిమ్మీ.. 2018లో ఉద్యోగం నుంచి బహిష్కరణకు గురయ్యాడు. లా సలైన్ మురుగువాడల్లో అతడు సృష్టించిన నరమేధం వల్లే ఉద్యోగాన్ని కోల్పోయాడు. ఆ దుర్ఘటనలో 71 మంది మృతి చెందగా.. ఏడుగురు మహిళలు అత్యాచారానికి గురయ్యారు. 400 ఇళ్లు కాలిబూడిదయ్యాయని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే అతడు మాత్రం తాను ఏ తప్పూ చేయలేదని ఆ ఆరోపణలను తోసిపుచ్చాడు. విధుల తొలగింపు తర్వాత నేర సామ్రాజ్యంలోకి అడుగుపెట్టాడు. మురుగువాడలు, రాజధానికి వెళ్లే మార్గాలను నియంత్రించే 'జీ9 అండ్ ఫ్యామిలీ' లీడర్‌గా మారిపోయాడు.గ్యాంగ్ లీడర్‌గా ఉండటాన్ని అతడు ఒక హోదాగా భావిస్తుంటాడు. తన స్థాయిని ప్రపంచానికి తెలియజేయాలని తహతహలాడే జిమ్మీ.. తరచూ అంతర్జాతీయ మీడియాను ఆహ్వానించి ఇంటర్వ్యూలు ఇస్తుంటాడు. 'నేను దొంగను కాదు. కిడ్నాప్‌లకు పాల్పడలేదు. అత్యాచారాలు చేయలేదు. మెరుగైన సమాజం కోసం పోరాటం చేస్తున్నానంతే' అంటూ ఓ సందర్భంలో వ్యాఖ్యలు చేశాడు. అక్కడ ప్రభుత్వం కుప్పకూలితే.. అతడే అధికారాన్ని చేజిక్కించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఈ ఘర్షణల నేపథ్యంలో హైతీలో అత్యవసర సేవల్లో లేని తమ సిబ్బందిని అమెరికా వాయుమార్గంలో తరలించింది. అంతర్జాతీయ విమానాశ్రయం కూడా దిగ్బంధంలో ఉండటంతో ప్రధాని హెన్రీ స్వదేశానికి వచ్చే పరిస్థితి లేకుండాపోయింది.

జనంసాక్షి
**జాతీయం అంతర్జాతీయం**

# చైనాలో కొత్త చట్టసవరణ..!

## మంత్రి వర్గంపై కమ్యూనిస్టు పార్టీ పట్టు..

చైనాలో మంత్రి వర్గం, స్టేట్ కౌన్సిల్‌పై అధికారిక కమ్యూనిస్టు పార్టీ పట్టు మరింత పెరగనుంది. ఈమేరకు అధికారాలను కట్టబెడుతూ సోమవారం ఆ దేశ 'స్టేట్ కౌన్సిల్ ఆర్గానిక్ లా'కు పార్లమెంట్ సవరణలు చేసింది.ఈ బిల్లును మొత్తం 2,883 మంది ఆమోదించగా.. మరో 8 మంది వ్యతిరేకించారు. నేటితో బీజింగ్‌లో నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ సమావేశం ముగియనుంది.గత కొంతకాలంగా చైనాలో స్టేట్ కౌన్సిల్ కార్యనిర్వాహక శక్తిని తగ్గిస్తూ వస్తున్నారు. దీనిలోభాగంగా తాజా చర్య చేపట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ కౌన్సిల్ ప్రీమియర్ లి క్వియాంగ్ అధీనంలో పనిచేస్తోంది. ఇది ప్రభుత్వంలోని 21 మంది మంత్రుల, స్థానిక ప్రభుత్వాల పనితీరును పర్యవేక్షిస్తుంది. 'స్టేట్ కౌన్సిల్ ఆర్గానిక్ లా'కు 1982లో తొలిసారి సవరణ చేశారు. నాటి నుంచి అధికారాలను మెల్లగా పార్టీ చేతికి బదిలీ చేస్తూ వస్తున్నారు.తాజా సవరణలతో స్టేట్ కౌన్సిల్ తప్పనిసరిగా పార్టీ కేంద్ర కమిటీ అధికారాలను, దాని ఏకీకృత నాయకత్వాన్ని బలపర్చాల్సి ఉంటుంది. దీని ప్రకారం దేశాధ్యక్షుడు షీజిన్‌పింగ్ ఆలోచనలను ముందుకుతీసుకెళ్లాలి. చైనాలో కార్యనిర్వాహక అధికారాల్లో గమనించదగిన స్థాయిలో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. గత వారం నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ వైస్ ఛైర్మన్ లీ హాంగ్‌జాంగ్ పార్లమెంట్‌లో మాట్లాడుతూ పార్టీ, ప్రభుత్వ సంస్థల్లో లోతైన పునర్వ్యవస్థీకరణ అవసరమని పేర్కొన్నారు.వాస్తవానికి చైనా పార్లమెంట్ సమావేశాల తర్వాత నిర్వహించే ప్రెస్‌మీట్‌ను 30 ఏళ్లలో తొలిసారి రద్దు చేశారు. అత్యధిక మీడియా కవరేజ్ ఉండే కార్యక్రమాల్లో ఇది కూడా ఒకటి. 2012లో జిన్‌పింగ్ అధికారం చేపట్టాక వివిధ మంత్రిత్వశాఖలను పర్యవేక్షించేందుకు పలు కమిటీలను ఏర్పాటుచేశారు. అవి నేరుగా ఆయనకే రిపోర్టు చేస్తాయి. తాజాగా ప్రధాని ప్రెస్‌మీట్‌ను కూడా రద్దు చేయడం ద్వారా పార్టీ తన శక్తిని పెంచుకొందని నిపుణులు చెబుతున్నారు.



# మార్చి నెల బిల్లు వచ్చినా ఆందోళన చెందవద్దు

### నగరంలో ఎనిమిది సెంటర్లు ఉన్నాయి ఎక్కడైనా దరఖాస్తు చేసుకోవచ్చు..

### సెంటర్లను సందర్శించి వినియోగ దారుల అనుమానాలను నివృత్తి చేసిన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ బ్యూరో, మార్చి 11 (జనంసాక్షి) :**
అర్హులైన రెండు వందల యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగదారులు మార్చి నెల బిల్లు వచ్చినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విద్యుత్తు అధికారులు సర్వీసు తొలగించరని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. నగరంలోని సెంటర్లను సందర్శించి అక్కడి నుండే విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ తో ఫోన్లో మాట్లాడిన నరేందర్ రెడ్డి వినియోగదారుల అనుమానాలను నివృత్తి చేశారు. ప్రతి సెంటర్ లో దరఖాస్తులు తీసుకుంటున్నారని ఎక్కువ సంఖ్యలో మున్సిపల్ కార్యాలయంకు రావడం వల్ల క్యూలైను ఎక్కువై పోతుందని నరేందర్ రెడ్డి అన్నారు. అర్హులైన వినియోగదారులు అవరేజ్ కరెంట్ బిల్లు రెండు వందల లోపు ఉంటే రివైజ్డ్ జీరో బిల్లు పొందవచ్చు అని నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు..ఈ కార్యక్రమంలో కొరివి అరుణ్ కుమార్, సయ్యద్ అఖిల్, జీడి రమేష్, అస్తపురం రమేష్, నెల్లి నరేష్, కీర్తి కుమార్, షేహెన్షా మాసుమ్ ఖాన్, మిరాజ్, ఇమ్రాన్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 11 (జనంసాక్షి) :**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ-2 ఏరియా సింగరేణి సేవా సమితి ఆద్వర్యంలో సోమవారం సిఇఆర్ క్లబ్ నందు మహిళలకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది.
ఈకార్యక్రమానికి ఏరియా సేవా అధ్యక్షురాలు మాలతీ సూర్యనారాయణ ముఖ్య అతిధిగా హాజరై ఆటల పోటీలను ప్రారంభించి మాట్లాడారు ఆటల పోటీల వల్ల ఆరోగ్యం, పోటీతత్వం అలవాడుతుందని, మహిళలందరు కలిసి మెలసి స్నేహ భావంతో పని చేయడానికి ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు 14న కమ్యూనిటీ హాల్ నందు ఉ. 10 గం.లకు నిర్వహించు అంతర్జాతీయ మహిళా దినోత్సవంనాడు బహుమతులు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో డివైపిఎం వేణుగోపాల్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ నరేందర్ రెడ్డి, సేవా కో-ఆర్డినేటర్ బి.దేవరెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

### సింగరేణి పాఠశాల పిల్లలకు వైద్య పరీక్షలు



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 11 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా సెక్టార్-3 పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సోమవారం సెక్టార్-3 డిస్పెన్సరీ నందు సింగరేణి హై స్కూల్ విద్యార్థిని విధార్థులకు సింగరేణి వైద్యులు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం వల్ల వారికి ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ముందుగానే గుర్తించి జబ్బులను అనుగుణంగా వైద్య సహాయం అందించడానికి ఈ పరీక్షలు ఎంతగానో ఉపయోగ పడుతాయని వైద్యులు తెలిపారు. సుమారు 50 మంది విధ్యార్థిని, విధార్థులకు రక్తపరీక్ష, కంటి పరీక్ష,, హైట్, వెయిట్ మొదలైన స్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, డా.పద్మ, హెల్త్ ఇన్స్పెక్టర్ రామకోటి, ప్యారామెడికల్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 14న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయండి

### ఏరియా సేవా అధ్యక్షురాలు మాలతీ సూర్యనారాయణ

యైటింక్లయిన్ కాలనీ మార్చి 11 (జనంసాక్షి) :
ఈ నెల 14న నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఏరియా సేవా అధ్యక్షురాలు మాలతీ సూర్యనారాయణ సూచించారు. ఈ నెల 14న నిర్వహించే మహిళా దినోత్సవాన్ని కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించు అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఏర్పాట్ల పైన సిఇఆర్ క్లబ్ నందు ఏరియా సేవా అధ్యక్షురాలు మాలతీ సూర్యనారాయణ మహిళలతో సమావేశము నిర్వహించారు. సింగరేణి సేవా సమితి ఆద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి మహిళా దినోత్సవ ఖ్యాతిని పెంపొందించే విధంగా మహిళలతో సంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు మొదలైన కార్యక్రమాలు, మహిళా ఉద్యోగులకు, ఏరియాలోని అన్నీ కాలనీ మహిళలకు ఆటల పోటిల విజేతలకు బహుమతులు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమములో డివైపిఎం వేణుగోపాల్, స్పోర్ట్స్ సుపర్వైజర్ నరేందర్ రెడ్డి, సేవా కొఆడినేటర్ బి.దేవరెడ్డి సేవా మహిళలు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీలో ముగిసిన 53వ జాతీయ భద్రతా వారోత్సవాలు..






గోదావరిఖని, మార్చి 11, (జనంసాక్షి) :
ఎన్టీపీసీ-రామగుండం-తెలంగాణ ప్రాజెక్టులో జాతీయ భద్రతా వారోత్సవాలు సోమవారం ముగిశాయి.గత వారం రోజులుగా జాతీయ భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నారు.భద్రత ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి అనేక కార్యక్రమాలు చేపట్టారు.టౌన్‌షిప్ పాఠశాలలకు చెందిన సుమారు 2000 మంది విద్యార్థులు డ్రాయింగ్ పోటీలో పాల్గొన్నారు.సీఐఎస్ఎఫ్,ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు క్విజ్, వ్యాసరచన పోటీలు కూడా నిర్వహించారు.ఈ వారం రోజుల వేడుకలో ప్లకార్డు ప్రదర్శన, సేఫ్టీ ఎమర్జెన్సీ నంబర్లతో కూడిన స్టిక్కర్లు, భద్రతపై అవగాహన కోసం మెగా ర్యాలీలు,రక్తదాన శిబిరం వంటి అనేక ప్రచారాలు కూడా నిర్వహించారు.53వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు వేడుకల్లో బి.రాజగోపాలరావు, ఫ్యాక్టరీస్ డైరెక్టర్లు, (ముఖ్య అతిథి), వై.గంగాధర్‌రెడ్డి, డివై నేతృత్వంలో మూడు భాషల్లో భద్రతా ప్రతిజ్ఞ పాటించడంతో ప్రారంభమయ్యాయి.చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, (గౌరవ అతిథి), కేదార్ రంజన్ పాండు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి.రాజగోపాలరావు మాట్లాడుతూ భద్రతా విభాగం చేస్తున్న కృషిని అభినందిస్తూ ప్రతి ఒక్కరూ తమకు సహకరించాలని, సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరి జీవితంలో భద్రతకు ఉన్న ప్రాముఖ్యతను కూడా ఆయన ఎత్తిచూపారు.వివిధ పోటీలలో పాల్గొన్న ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, విద్యార్థులకు అవార్డుల పంపిణీ మరియు వారి చుట్టూ ఉన్న భద్రతను నిర్ధారించడానికి వారు చేసిన అభినందనీయమైన కృషితో కార్యక్రమం ముగిసింది.కార్యక్రమంలో జీఎంలు, హెచ్ఓడీలు, యూనియన్, అసోసియేషన్ల ప్రతినిధులు, కాంట్రాక్టర్లు, సీనియర్ ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## 7వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడిగా శ్రీనివాసరావు..



గోదావరిఖని, మార్చి 11, (జనంసాక్షి) :
రామగుండం కార్పొరేషన్ 7వ డివిజన్ భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడిగా పోలాడి శ్రీనివాసరావును నియమించారు. సోమవారం గోదావరిఖని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ పోలాడి శ్రీనివాసరావుకు నియామక పత్రం అందజేశారు.పార్టీ అభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర పార్టీ ఆదేశాలు పాటిస్తూ ప్రజల్లో పార్టీ విస్తరణకు పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కౌశిక హరి, అధికార ప్రతినిధి జావిద్‌పాషా, అచ్చే వేణు, తోకల రమేష్, బొంతల భానుప్రసాద్, సట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సాగునీరు,త్రాగునీరు సమస్యకు స్పందించిన - ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**రాయికల్,మార్చి 11 (జనంసాక్షి):**
రాయికల్ మండలం చింతలూరు గ్రామ ప్రజలు గ్రామంలో సాగునీరు మరియు త్రాగునీరు సమస్యను కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించగా,ఎమ్మెల్సీ వెంటనే స్పందించి డి 531 ఎల్ 7 ఆర్ మరియు 8ఆర్ కెనాల్ ద్వారా చింతలూరు మోతుకుల కుంటలో నీరు నింపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వచ్చే విడత ద్వారా మోతుకులకుంటను నింపుతామని అధికారులు తెలపడంతో, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్,భూపతిపూర్ సింగిల్ విండో డైరెక్టర్ అంజిత్, కాంగ్రెస్ నాయకులు బానోత్ రమేష్ నాయక్, ముంజం రాజు, అనుపురం సుధాకర్, ముద్దం రమేష్,రమణయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ తోనే మానవ ప్రగతి: ఆర్.జీ-3 సేవా అధ్యక్షురాలు



రామగిరి, మార్చి 11, (జనంసాక్షి) :
మహిళ తోనే మానవ ప్రగతి అని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆర్.జీ-3 సేవా అధ్యక్షురాలు శ్రీమతి ఎన్. అలివేణి, కె.విజయలక్ష్మి అన్నారు. సింగరేణి సేవా సమితి ఆర్.జీ-3 %డ% ఏ.పి.ఏ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కమ్యూనిటీహాల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలను సేవా అధ్యక్షురాలు లి ఎన్. అలివేణి సుధాకరరావు, కె.విజయలక్ష్మి వెంకటేశ్వర్లులి లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం కేక్ ను కట్ చేసి అందరికి అభినందనలు తెలిపారు. తదుపరి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో సేవా సభ్యులు, సింగరేణి ఉద్యోగుల కుటుంబ మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. అలాగే వివిధ విభాగాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ మహిళతోనే మానవ మనుగడ అని, ఆమె సహకారం లేనిదే ప్రగతి శూన్యం అని, భార్యగా సమాన బాధ్యతలను నిర్వహిస్తూ గృహిణిగా, ఉద్యోగినిగా సేవలందిస్తున్న మహిళలను గౌరవించాలని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ధైర్యంతో, చాకచక్యంతో ముందుకెళ్లాలని అన్నారు. సింగరేణి సంస్థ మహిళల అభివృద్ధికోసం పాటు పడుతూ నిరుద్యోగ యువత కోసం టైలరింగ్,



మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ లాంటి డిమాండ్ ఉన్న వృత్తి శిక్షణ కోర్సులను ఉచితంగా నిర్వహిస్తుందన్నారు.ఇట్టి వేడుకలకు ఆర్.జీ-3 జీ.ఎం ఎన్.సుధాకర్ రావు, ఏ.పి.ఏ జీ. ఎం కె.వెంకటేశ్వర్లు లు హాజరై మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ గుర్రం శ్రీహరి, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారులు పి.రాజేశం, మతిన్ హుస్సేన్, సేవా కార్యదర్శి కె. మల్లేశ్వరి, సంయుక్త కార్యదర్శి ఆర్.ఉమాదేవి, లేడీస్ క్లబ్ కార్యదర్శి సిహెచ్. గీతా రాణి, సేవా కోఆర్డినేటర్ బి. రాయమల్లుతో పాటు మహిళా ఉద్యోగులు, సేవా సభ్యులు, లేడీస్ క్లబ్ సభ్యులు, ఇతర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పచ్చదనం పరిశుభ్రత పై మానవ సంబంధాలపై - అవగాహన కల్పించాలి




**సైదాపూర్, మార్చి 11 (జనంసాక్షి):**
ఎన్. ఎస్. ఎస్. వాలంటీర్లు ప్రజలకు పచ్చదనం పరిశుభ్రత మానవ సంబంధాల అభివృద్ధిపై అవగాహన కల్పించాలని సైదాపూర్ ఎంపీపీ , ఎం పీపీల పోరము రాష్ట్ర అధ్యక్షుడు సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లకు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని లస్మన్నపల్లి గ్రామంలో సింగపూర్ లోని వీఎస్ ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వేసవికాల ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభం చేశారు . ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ..... సమాజాన్ని రక్షించేది సమాజాన్ని చైతన్యవంతుల్ని చేసే బాధ్యత నేటి విద్యార్థులైన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల పైన ఉన్నదని గుర్తు చేశారు. సమాజంలో ఉన్నటువంటి రుగ్మతలపైన ఎన్ఎస్ ఎస్ వాలంటర్లు అవగాహన కల్పించి , ప్రజలను చైతన్యవంతు లను చేయాలని వారు పిలుపునిచ్చారు. సమాజంలో సేవా దృక్పథాన్ని , పరిసరాల ఎన్ ఎస్ ఎస్ వాలంటర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వివిఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వివిఎన్ హనుమకుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ గిరీష్ ,పంచాయతీ సెక్రటరీ గాజుల శ్రీలక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు కవిత, మాజీ సర్పంచ్ కాయిత రాములు,మాజీ వార్డు సభ్యులు దొనపాటి రమాదేవి ,రేగుల సురేష్, మాతంగి వెంకటయ్య ,మాజీ కోఆప్షన్ సభ్యులు కొట్టే వెంకట్రెడ్డి, గుర్రాల మౌనిక, సింగిల్ విండో చైర్మన్ దోనపాటి రామ్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గబిడ తిరుపతి, ప్రోగ్రాం కమిటీ మెంబర్లు మాడుగుల అశోక్, కూన కోమల, పో రెడ్డి హరీష్ తదితరులు పాల్గొన్నారు.



### జిల్లా పోలీస్ కార్యాలయంలో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్

**కామారెడ్డి మార్చి 11 జనంసాక్షి :**
కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్సార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ను జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మా, ఐపీఎస్ తో కలిసి ఎస్సార్ ఫౌండేషన్ చైర్మన్ సుభాష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీసు సిబ్బంది అవసరాల నిమిత్తం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఎస్సార్ ఫౌండేషన్ వారి సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారం భించడం అభినందనీయమన్నారు. జిల్లా పోలీసు సిబ్బంది అందరూ ఈ వాటర్ ప్లాట్ ను సద్వినియోగం చేసుకోవలన్నరు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఐపీఎస్ ఏం ఎస్ కాజోల్ సింగ్, అడిషనల్ ఎస్పి అడ్మిన్ కే. నరసింహారెడ్డి, డిఎస్పి నాగేశ్వరరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ జార్జ్, సీఐలు, ఎస్ఐలు, డిపిఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### 54వ డివిజన్ కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభించిన నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ బ్యూరో, మార్చి 11 (జనం సాక్షి) :**
54వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉండడానికి సమస్యలను పరిష్కరించడానికి కార్యాలయంలో ఎప్పుడు డివిజన్ అధ్యక్షుడితో పాటు డివిజన్ ఇంచార్జ్ అందుబాటులో ఉంటారని అన్నారు. ఆరుగ్యారంటీల అమలుకు సంబంధించి అర్హులైన వారు అనుమానాలను ఆఫీసుకు వచ్చి నివృత్తి చేసుకోవచ్చు అని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్, సయ్యద్ అఖిల్, అబ్దుల్ రెహమాన్, డివిజన్ అధ్యక్షుడు ఎండి ఖలిమొద్దిన్, సాజిద్, అబ్దుల్ కరీం, నిహాల్ అహ్మద్, అక్బర్, జీడి రమేష్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, నాగ ప్రసాద్, మాసుమ్ ఖాన్, నెల్లి నరేష్, జిలకర రమేష్, కీర్తి కుమార్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# వేడెక్కిన తెలంగాణ రాజకీయం

### నేడు మూడు పార్టీల ప్రచారహోరు - కరీంనగర్‌లో కెసిఆర్ కదనభేరీ

### పరేడ్‌గ్రౌండ్స్‌లో కాంగ్రెస్ నారీశక్తి - ఎల్బీ స్టేడియంలోఓ అమిత్‌షా సమావేశం

**హైదరాబాద్,మార్చి11 (జనంసాక్షి) :**
తెలంగాణ రాజకీయాలు వేడెక్కాయి. కాంగ్రెస్÷-లోకి చేరికలు ఊపందుకున్నాయి. కాంగ్రెస్, బిజెపిల్లోకి చేరికలు ఊపందుకున్నాయి. తాజా రాజకీయాలాతో బిఆర్ఎస్ దిక్కుతోచని స్థితికి వెళ్లింది. అధికారం కోల్పోవడంతో బిఆర్ఎస్ నుంచి నేతలంతా వెళ్లిపోతున్నారు. మరోవైపు బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ సభలతో రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి. 12వ తేదీ ఈ మూడు పార్టీలు ముఖ్య కార్యక్రమాలను ప్రకటించాయి. తెలంగాణ పాలిటిక్స్‌లో 12వ తేదీ బిగ్ డే కానుంది. మార్చి 12 తెలంగాణలో పొలిటికల్ హీట్ పెంచుతోంది. ఒకేరోజు రంగంలోకి అమిత్ షా, రేవంత్ రెడ్డి , కేసీఆర్ దిగనున్నారు. మంగళవారం కాంగ్రెస్ , బీజేపీ , బీఆర్ఎస్ పోటా పోటీ సభలు నిర్వహించారు. షెడ్యూల్‌కు ముందే పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని పార్టీలు పూరిస్తున్నాయి. అభివృద్ధి పనుల ప్రారంభం, శంకు స్థాపనలతో సీఎం రేవంత్ స్పీడ్ పెంచారు. రేపు పరేడ్ గ్రౌండ్‌లో రేవంత్ మహిళాశక్తి సభ.. మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. పార్లమెంటు ఎన్నికల కోడ్ ముందే పథకాలను రేవంత్ ప్రారంభించేస్తున్నారు. అలాగే కరీంనగర్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కదన భేరి బహిరంగ సభ నిర్వహించనున్నారు. కాళేశ్వరంపై ప్రభుత్వ వైఖరిని ఎండగట్టి ఎన్నికలకు పార్టీని సిద్ధం చేసేలా కేసీఆర్ ప్రసంగించనున్నారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభ నిర్వహించనున్నారు. ఒకే రోజు మూడు ప్రధాన పార్టీల సభలతో ఆసక్తిగా తెలంగాణ రాజకీయం ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలో పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

### కరీంనగర్ వన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన కేంద్ర సి.ఐ.ఎస్.ఎఫ్ బలగాలు



**కరీంనగర్ బ్యూరో, మార్చి 11 (జనం సాక్షి) :**
రానున్న పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా కరీంనగర్ కు విచ్చేసిన సి.ఐ.ఎస్.ఎఫ్ బలగాలతో సోమవారం రోజు వన్ టౌన్ పోలీసు స్టేషన్ ల పరిధిలో, గతంలో జరిగిన సంఘటనల ఆధారంగా గుర్తించిన పలు సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కరీంనగర్ బైపాస్ వద్ద ప్రారంభమై కోతిరాంపూర్, మైసూర్ బేకరీ, గణేష్ నగర్, అంబేద్కర్ స్టేడియం మీదుగా భగత్ నగర్, పెద్దమ్మతల్లి గుడి వద్ద ముగిసింది. ఈ ఫ్లాగ్ మార్చ్ నందు సి.ఐ.ఎస్.ఎఫ్ బలగాలతో పాటు స్థానిక పోలీసులు, స్పెషల్ యాక్షన్ టీం పోలీసులు పాల్గొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సి.ఐ.ఎస్.ఎఫ్ సేవలు వినియోగించనున్నామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసీపీ నరేందర్ , కంపెనీ కమాండంట్ విక్రాంత్, అసిస్టెంట్ కమాండంట్ విజేందర్, ఇన్స్పెక్టర్ లు సరిలాల్ (వన్ టౌన్) రమేష్ (టూ టౌన్) ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మూడోసారైనా రోహిత్ సేన

# ఛాంపియన్‌గా మారేనా?


## భారత్, ఆస్ట్రేలియా మధ్యే డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్




క్రైస్ట్‌చర్చ్‌లో జరిగిన రెండో టెస్టులో ఆస్ట్రేలియా మూడు వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది. ఈ విజయంతో ఆస్ట్రేలియా 2 టెస్టుల సిరీస్‌లో ఆతిథ్య జట్టును పూర్తిగా తుడిచిపెట్టేసింది. ఆస్ట్రేలియా విజయం తర్వాత, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25 సైకిల్‌లో కీలక మార్పు వచ్చింది. న్యూజిలాండ్‌ను క్లీన్ స్వీప్ చేయడంతో ఆస్ట్రేలియా లాభపడింది. ఇప్పుడు కంగారూ జట్టు రెండో స్థానానికి వచ్చింది. అదే సమయంలో భారత్ అగ్రస్థానంలో ఉంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్ ఇప్పుడు మూడో స్థానంలో ఉంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ప్రస్తుత పరిస్థితిని చూస్తుంటే, తదుపరి ఫైనల్ మ్యాచ్ టాప్ రెండు జట్ల మధ్య అంటే భారత్, ఆస్ట్రేలియా మధ్య జరగనున్నట్లు తెలుస్తోంది. చివరి ఫైనల్ కూడా భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య జరిగిందని, అందులో టీమ్ ఇండియా ఓటమిని ఎదుర్కోవలసి వచ్చిన సంగతి తెలిసిందే. అదే సమయంలో 2021లో జరిగిన డబ్ల్యూటీసీ తొలి ఫైనల్‌లో న్యూజిలాండ్ చేతిలో భారత్ ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ప్రస్తుత %ఔజ% సైకిల్ ఫైనల్ జూన్ 2025లో లార్డ్స్‌లో జరగనుంది. ఆస్ట్రేలియా ఇప్పుడు రెండో స్థానానికి చేరుకుంది. ఆ జట్టుకు 62.50 శాతం పాయింట్లు ఉన్నాయి. ఆస్ట్రేలియా ఇప్పటి వరకు 12 టెస్టులు ఆడింది. ఇందులో 8 విజయాలు, మూడు ఓటములు ఉన్నాయి. 1 మ్యాచ్ డ్రా అయింది. వివిధ కారణాలతో ఆస్ట్రేలియా 10 పాయింట్లను తగ్గించింది. దీని ఆధారంగా ప్రస్తుతం 62.50 శాతం పాయింట్లతో నిలిచింది. 9 టెస్టుల్లో భారత్ 6 గెలిచి, 2 ఓడిపోయి, ఒక మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. భారత్‌కు కూడా రెండు పాయింట్లు తగ్గాయి. ప్రస్తుతం భారత్‌కు 74 పాయింట్లు ఉన్నాయి. కాగా, పాయింట్ల శాతం 68.51లుగా నిలిచింది. మూడో ర్యాంక్‌లో ఉన్న న్యూజిలాండ్ ఇప్పటి వరకు 6 టెస్టులు ఆడింది. మూడు గెలిచి, 3 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. దీంతో కివీస్ జట్టుకు 50 శాతం పాయింట్లు ఉన్నాయి. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో, ఒక జట్టు టెస్టులో గెలిస్తే 12 పాయింట్లు, టై అయితే 6 పాయింట్లు, డ్రా అయితే 4 పాయింట్లు పొందుతారు. ప్రతి జట్టు %ఔజ% సైకిల్‌లో వేర్వేరు సంఖ్యలో టెస్ట్ మ్యాచ్‌లు ఆడుతుంది. ఇటువంటి పరిస్థితిలో, పాయింట్ల ఆధారంగా ర్యాంకింగ్ నిర్ణయించబడుతుంది. స్లో ఓవర్ రేట్ కారణంగా పాయింట్లో కోత పడనుంది. ఈ కారణంగా మూడు టెస్టులు గెలిచినా ఇంగ్లండ్ 21 పాయింట్లు మాత్రమే కలిగి ఉంది. ఆ జట్టుకు మొత్తం 19 పాయింట్లు కోత పడ్డాయి. రాబోయే కొద్ది నెలలపాటు భారత్ అగ్రస్థానంలో కొనసాగవచ్చు. బంగ్లాదేశ్-శ్రీలంక సిరీస్ తర్వాత కొన్ని రోజుల పాటు టెస్టు సిరీస్ జరగనుంది. ఈ సైకిల్‌లో భారత్ ఇంకా మూడు టెస్టుల సిరీస్‌లు ఆడాల్సి ఉంది. వీటిలో రెండు స్వదేశంలో, ఒకటి ఆస్ట్రేలియాలో ఆడాల్సి ఉంది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్ తర్వాత, అక్టోబర్‌లో న్యూజిలాండ్‌తో భారత్ 3 మ్యాచ్‌ల సిరీస్ ఆడాల్సి ఉంది. ఆ తర్వాత ఆస్ట్రేలియా టూర్‌లో 5 టెస్టులు ఆడాల్సి ఉంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా జట్టు రెండో స్థానంలో ఉంది. కాగా, ప్రస్తుత డబ్ల్యూటీసీ సైకిల్‌లో మరో టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ ఏడాది చివర్లో భారత్‌తో 5 టెస్టుల సిరీస్‌కు ఆస్ట్రేలియా ఆతిథ్యం ఇవ్వనుంది. గతసారి ఈ టెస్టు సిరీస్ ద్వారా ఫైనల్‌కు చేరిన రెండు జట్లను ఖరారు చేయగా, ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే ఈసారి కూడా ఫైనల్‌ను ఈ సిరీస్‌లోనే ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది.




## ఎంఎస్ ధోనీని తలపించిన బంగ్లా కీపర్



టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అత్యుత్తమ ఫినిషర్, విజయవంతమైన కెప్టెన్ మాత్రమే కాదు.. బెస్ట్ వికెట్ కీపర్ కూడా. రెప్పపాటులో స్టంపౌట్ చేయడం మహీ ప్రత్యేకత. ఒక్కోసారి ఫీల్డర్లు విసిరే బంతులను అందుకుని.. వికెట్లను చూడకుండానే బెయిల్స్ పడేసి రనౌట్ చేస్తుంటాడు. నో-లుక్ రనౌట్ చేయడం మహీ వల్లనే సాధ్యం. ఇలా ఎందరో ట్రై చేసి.. విఫలమైన సందర్భాలు ఉన్నాయి. అయితే తాజాగా బంగ్లాదేశ్ వికెట్ కీపర్ లిటన్ దాస్.. ఎంఎస్ ధోనీని తలపించాడు. తాజాగా శ్రీలంక, బంగ్లాదేశ్ జట్ల మధ్య సిల్హెట్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో మూడో టీ20 మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచులో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక 20 ఓవర్లలో 7 వికెట్లకు 174 రన్స్ చేసింది. ఇన్నింగ్స్ చివరి బంతిని ముస్తాఫిజుర్ రెహమాన్ వేయగా.. షనక లాంగాన్ మీదుగా షాట్ ఆడాడు. సింగిల్ తీసిన షనక.. డబుల్స్‌కు ప్రయత్నించాడు. బంగ్లా ఫీల్డర్ రిషద్ హెుస్సేన్ బంతిని అందుకొని కీపర్ లిటన్ దాస్‌కు విసిరాడు. బంతిని అందుకున్న దాస్.. వికెట్లను చూడకుండానే వెనక నుంచి బెయిల్స్‌ను పడగొట్టాడు. దాంతో షనక రానౌట్ అయ్యాడు. లిటన్ దాస్ అద్భుత కీపింగ్ స్కిల్స్ చూసి మైదానంలోని ఆటగాళ్లు మాత్రమే కాదు.. ప్రేక్షకులు కూడా షాక్ అయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోకి లైకుల, కామెంట్ల వర్షం కురుస్తోంది. 'లిటన్ దాస్ సూపర్', 'లిటన్ దాస్ గ్రేట్ వర్క్', 'ఎంఎస్ ధోనీని తలపించావ్' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. 2016లో రాస్ టేలర్‌ను మహీ నో-లుక్ రనౌట్ చేశాడు. ఇక ఈ మ్యాచులో శ్రీలంక 28 పరుగుల తేడాతో గెలిచింది. ఛేదనలో బంగ్లాదేశ్ 19.4 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది.

## ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పాక్‌కు వెళ్లనున్న భారత్




వచ్చే వారం దుబాయ్‌లో జరిగే ఐసీసీ సమావేశంలో పాకిస్తాన్‌లో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత్ భాగస్వామ్యానికి సంబంధించి పాకిస్తాన్ క్రికెట్ బోర్డు కొత్త ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ బీసీసీఐ సెక్రటరీ జే షా నుంచి స్పష్టమైన హామీ కోరే అవకాశం ఉంది. అయితే, టోర్నీకి దాదాపు ఏడాది సమయం ఉన్నందున ఈ దశలో గణనీయమైన పురోగతి సాధించే అవకాశం లేదని తెలుస్తోంది. ఈ సమావేశంలో నఖ్వీ ఐసీసీ చీఫ్‌లతో పాటు జే షాతో చర్చించే అవకాశం ఉంది. అయితే, టోర్నమెంట్ 2025 ఫిబ్రవరి-మార్చిలో జరగాల్సి ఉన్నందున, జట్టును పాకిస్తాన్‌కు పంపే అంశంపై బీసీసీఐ నేరుగా చర్చించే అవకాశం ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 పాకిస్థాన్‌లో నిర్వహించేందుకు ఐసీసీ అంగీకరించిన సంగతి తెలిసిందే. 8 దేశాల మధ్య జరిగే ఈ టోర్నీ చివరిసారిగా 2017లో ఇంగ్లండ్‌లో నిర్వహించారు. ఆ సమయంలో భారత్‌ను ఓడించి పాకిస్థాన్ క్రికెట్ జట్టు టైటిల్ గెలుచుకుంది. పాకిస్థాన్ చివరిసారిగా 1996లో ఐసీసీ టోర్నీకి ఆతిథ్యం ఇచ్చింది. ఆ సమయంలో భారత్, శ్రీలంకతో పాటు పాకిస్థాన్ వన్డే ప్రపంచకప్‌నకు ఆతిథ్యం ఇచ్చింది. అయితే ఈ టోర్నీ కోసం భారత జట్టు పాకిస్థాన్‌లో పర్యటిస్తుందా లేదా అనేది ఇంకా స్పష్టంగా తెలియలేదు. వచ్చే వారం దుబాయ్‌లో జరగనున్న ఐసీసీ సమావేశంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ టీమిండియా ఆడడంపై కచ్చితమైన హామీని ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం ఆ అవకాశం లేదు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశం వచ్చే వారం దుబాయ్‌లో జరగనుంది. బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బీసీసీఐ) సెక్రటరీ షాతో పాటు గ్లోబల్ బాడీ ఉన్నతాధికారులతో మాట్లాడాలని నఖ్వీ యోచిస్తున్నారు. గత సంవత్సరం ఉపయోగించిన హైబ్రిడ్ మోడల్‌ను మాత్రం పీసీబీ వ్యతిరేకిస్తోంది. పీసీబీకి ఉన్న అతి పెద్ద ఆందోళన ఏమిటంటే, భారతదేశం తన జట్టును పాకిస్తాన్‌కు పంపుతుందా, గత సంవత్సరం ఆసియా కప్ సమస్యలు పునరావృతం అవుతాయా అని మదనపడుతోంది. బీసీసీఐ ప్రకారం, పాకిస్తాన్‌లో ఆడటంపై భారత ప్రభుత్వం మాత్రమే నిర్ణయం తీసుకోగలదని, బీసీసీఐ ప్రభుత్వ ఆదేశాలను పాటించాల్సి ఉంటుందని తెలుస్తోంది. అలాగే, ప్రభుత్వం నుంచి అనుమతి పొందడం చాలా తొందరగా ఉంటుంది. భారత జట్టు చివరిసారిగా 2008 ఆసియాకప్ సందర్భంగా పాకిస్థాన్‌ను సందర్శించింది. ఆ తర్వాత 2011 వన్డే ప్రపంచకప్, 2016 టీ20 ప్రపంచకప్, 2023 వన్డే ప్రపంచకప్ కోసం పాకిస్థాన్ భారత్‌కు వచ్చింది. మూలాల ప్రకారం, కరాచీ, లాహోర్, రావల్పిండిలోని స్టేడియాల అప్‌గ్రేడేషన్ గురించి, పాకిస్తాన్‌లో భారత్ ఆడటంపై పాకిస్తాన్ ప్రభుత్వ వైఖరి గురించి కూడా నఖ్వీ ఐసీసీ, బోర్డుకి వివరించనున్నారు.

# సీఎస్‌కే సారథిగా రోహిత్ శర్మ!!

## షాకింగ్ న్యూస్ చెప్పిన చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ప్లేయర్

ఇండియన్ ప్రీమియర్ లీగ్సీజన్ 17 మార్చి 22 నుంచి ప్రారంభమవుతుంది. ఈసారి ఐపీఎల్ తొలి మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడుతున్నాయి. ధోనీకి ఇదే చివరి ఐపీఎల్ అని కూడా వినిపిస్తున్నాయి. దీన్ని బట్టి రోహిత్ శర్మ వచ్చే ఏడాది సీఎస్‌కే ఆడతాడా అనే ప్రశ్న తలెత్తింది. ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మచెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు కెప్టెన్‌గా ఉండబోతున్నారా? ఇలాంటి ప్రశ్నకు ప్రధాన కారణం మాజీ ఆటగాడు అంబటి రాయుడు చేసిన ప్రకటనే. ఎందుకంటే ముంబై ఇండియన్స్ జట్టు కెప్టెన్సీ నుంచి తప్పుకున్న హిట్‌మ్యాన్ ఈ ఐపీఎల్‌లో బ్యాటర్‌గా మాత్రమే ఆడబోతున్నాడు. అయితే వచ్చే ఏడాది రోహిత్ శర్మ ముంబై ఇండియన్స్ తరపున ఆడడం చూడొచ్చు. మెగా వేలం 2025లో జరగనున్నందున, ఈ సమయంలో హిట్‌మ్యాన్ యాక్షన్‌లో కనిపించే అవకాశం ఉంది. అందుకే వేలంలో కనిపించే రోహిత్ శర్మను చెన్నై సూపర్ కింగ్స్ కొనుగోలు చేయాలనే కోరికను అంబటి రాయుడు వ్యక్తం చేశాడు. ఓ ప్రైవేట్ ఛానెల్‌తో మాట్లాడిన అంబటి రాయుడు రోహిత్ శర్మ మరో ఐదేళ్ల పాటు ఐపీఎల్ ఆడతాడని అభిప్రాయపడ్డాడు. అతను నాయకుడిగా కొనసాగాలనుకుంటే, చాలా మంది ఫ్రాంఛైజీలు అతనిని కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉంటారు. 2025లో రోహిత్ శర్మ చెన్నై తరపున ఆడాలని నేను కోరుకుంటున్నాను. ఎంఎస్ ధోని రిటైరైతే చెన్నై సూపర్ కింగ్స్‌ను రోహిత్ శర్మ నడిపించవచ్చు. అందుకే హిట్‌మ్యాన్ సీఎస్‌కే జట్టుకు కెప్టెన్‌గా రావాలని చూస్తున్నానని అంబటి రాయుడు చెప్పుకొచ్చాడు. దీని ప్రకారం, 2025 మెగా వేలంలో రోహిత్ శర్మ కనిపిస్తే, చెన్నై సూపర్ కింగ్స్ అతన్ని కొనుగోలు చేస్తుందో లేదో చూడాలి. ముంబై ఇండియన్స్ జట్టుకు సక్సెస్ ఫుల్ కెప్టెన్ గా కొనసాగుతున్న రోహిత్ శర్మ ఈసారి హార్దిక్ పాండ్యా సారథ్యంలో ఆడడం విశేషం.

# సలార్ -2 షూటింగ్ త్వరలోనే...




ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ 'సలార్ పార్ట్-1: సీజ్ ఫైర్'. గతేడాదిలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకొని కలెక్షన్ల వర్షం కురిపించింది. దీంతో దీని రెండోభాగం కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. తాజాగా నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ దీనిపై అప్‌డేట్ ఇచ్చారు. 'నేను ప్రభాస్ మంచి స్నేహితులం. ఎప్పు డూ ఒకరితో ఒకరం మాట్లాడుకుంటూ టచ్‌లో ఉంటాం. సలార్ రెండో భాగం షూటింగ్ అతి త్వరలోనే ప్రారభం కానుంది' అని చెప్పారు. ఇటీవల నటుడు బాబీసింహా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సలార్ పార్ట్2 కథ సిద్ధంగా ఉందని.. ఏప్రిల్‌లో చిత్రీకరణను ప్రారంభించాలని భావిస్తు న్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది దీని విడుదలకు ప్లాన్ చేసినట్లు తెలిపారు. దీంతో వచ్చే నెలలో సలార్ సెట్స్ పైకి వెళ్లడం ఖాయమంటున్నారు అభిమానులు.

పార్ట్ 2ను 'శౌర్యాంగ పర్వం' పేరుతో రూపొందించనున్నారు. ఎన్నో ప్రశ్నలతో మొదటి భాగాన్ని ముగించిన ప్రశాంత్ నీల్.. రెండో పార్ట్‌లో వాటికి ఎలాంటి సమాధానాలు చెబుతారో అని ప్రేక్షకులు ఈ సీక్వెల్ కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ప్రభాస్ ప్రస్తుతం 'కల్కి 2898 ఏడీ'లో నటిస్తున్నారు. దీని చిత్రీకరణ తుది భాగానికి చేరుకుంది. భారీ అంచనాల మధ్య ఈ చిత్రం వేసవి కానుకగా మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీనితో పాటు మారుతి దర్శకత్వంలో 'రాజా సాబ్' లోనూ ప్రభాస్ నటిస్తోన్నారు. రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో ఇది తెరకెక్కుతోంది.

# సత్తా చాటిన ఓపెన్ హైమర్

## బెస్ట్ మూవీ, బెస్ట్ యాక్టర్ సహా 7 ఆస్కార్ అవార్డులు




అణుబాంబును కనిపెట్టిన ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త రాబర్ట్ ఓపెన్‌హైమర్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన బయోగ్రాఫికల్ థ్రిల్లర్ 'ఓపెన్ హైమర్' మరోసారి సత్తా చాటింది. ప్రతిష్టాత్మక ఆస్కార్ అవార్డ్స్‌లో ఉత్తమ హీరో, డైరెక్టర్ సహా ఏడు విభాగాల్లో అవార్డులను తన ఖాతాలో వేసుకున్నది. ఈ సినిమాను రూపొందించిన క్రిస్టోఫర్ నోలన్ తొలిసారిగా అకాడమీ అవార్డు అందుకున్నాడు.

గతేడాది జులై 21న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టిన ఈ సినిమా 77వ బ్రిటిష్ అకాడమీ ఫిల్మ్ అవార్డుల్లో ఉత్తమ చిత్రంతోపాటు ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటుడు, ఉత్తమ సినిమాటోగ్రఫీ, ఉత్తమ స్కోర్ సహా ఏడు విభాగాల్లో పురస్కారాలు దక్కించుకుంది. అదేవిధంగా అత్యధిక గోల్డెన్ గ్లోబ్ అవార్డులు గెలుచుకున్న సినిమాగా కూడా నిలిచింది. బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ మోషన్ పిక్చర్ డ్రామా, బెస్ట్ మేల్ యాక్టర్ అవార్డులతోపాటు బెస్ట్ మేల్ సపోర్టింగ్ యాక్టర్ (రాబర్ట్ డౌనీ జూనియర్), బెస్ట్ ఒరిజినల్ స్కోర్ (లుడ్విగ్ గోరాన్సన్) అవార్డులు కూడా సొంతం చేసుకుంది.

ఆస్కార్స్‌లో ఓపెన్ హైమర్..
ఉత్తమ చిత్రం- ఓపెన్ హైమర్
బెస్ట్ డైరెక్టర్- క్రిస్టోఫర్ నోలన్
బెస్ట్ యాక్టర్- కిలియన్ మర్ఫీ
బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్- రాబర్ట్ డౌనీ జూనియర్
బెస్ట్ ఒరిజినల్ స్కోర్- వాట్ వాజ్ ఐ మేడ్ ఫర్
బెస్ట్ సినిమాటోగ్రఫీ- ఓపెన్ హైమర్
బెస్ట్ ఫిల్మ్ ఎడిటింగ్- జెన్నిఫర్ లేమ్

# దర్శకుడు సూర్య కిరణ్ కన్నుమూత



తెలుగు చిత్ర పరిశ్రమలో విషాదం చోటు చేసుకుంది. నటుడు, దర్శకుడు సూర్య కిరణ్ కన్నుమూశారు. గత కొద్ది రోజులు అనారోగ్యం తో బాధపడుతున్న ఆయన సోమవారం తుది శ్వాస విడిచారు. తెలుగులో సుమంత్ హీరోగా నటించిన 'సత్యం'తో దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఈ మూవీ ఇద్దరి కెరీర్‌కు ఎంతో ఉపయోగపడింది. సూర్యకిరణ్ 'మాస్టర్' సురేష్ పేరుతో 200లకు పైగా చిత్రాల్లో బాల నటుడిగా చేశారు. ఆ తర్వాత సహాయ నటుడిగానూ పలు చిత్రాల్లో కనిపించారు. బాలనటుడిగా, సహాయ నటుడిగా నటించారు. 'సత్యం' తర్వాత 'ధన 51', 'బ్రహ్మాస్త్రం', 'రాజు భాయ్', 'చాప్టర్-6' చిత్రాలకు దర్శకత్వం వహించారు. బిగ్‌బాస్‌సీజన్-4లోనూ కంటెస్టెంట్‌గా పోటీపడ్డారు. సూర్యకిరణ్ టి.ఎస్.మణి, రాధాలకు చెన్నైలో జన్మించారు. వీరి స్వస్థలం కేరళలోని తిరువనంతపురం. సూర్య కిరణ్ సోదరి సుజిత కూడా నటే. తమిళ, తెలుగు చిత్రాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటిస్తున్నారు. కథానాయిక కల్యాణిని సూర్యకిరణ్ ప్రేమ వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత వ్యక్తిగత కారణాలతో ఇద్దరూ విడిపోయారు.

# జపాన్ యానిమేటర్‌కు ఆస్కార్

## 20 ఏళ్ల తరవాత మరోమారు అవార్డు

జపాన్ ప్రఖ్యాత యానిమేటర్ హయావో మియాజాకి ఈ ఏడాది ఆస్కార్ అందుకున్నాడు. ద బాయ్ అండ్ ద హీరన్ చిత్రానికి వర్క్ చేసినందుకు ఆయన్ను ఆ అవార్డు వరించింది. అయితే దాదాపు 20 ఏళ్ల బ్రేక్ తర్వాత హయావో రెండోసారి ఆస్కార్ అవార్డును గెలుచుకోవడం విశేషం. 2003లో తొలిసారి అతను తన ఖాతాలో ఆస్కార్ వేసుకున్నాడు. స్పిరిటెడ్ అవే చిత్రానికి ఆ అవార్డు దక్కింది. ద బాయ్ అండ్ ద హీరన్ చిత్రాన్ని సెమీ ఆటోబయోగ్రఫీ తరహాలో తీశారు. ఆస్కార్స్‌లో బెస్ట్ యానిమేటెడ్ ఫీచర్ క్యాటగిరీలో అది అవార్డును ఎగురేసుకుపోయింది. యానిమేషన్ హౌజ్ స్టూడియో గిబ్లి వ్యవస్థాపకుడు ఈయనే. 2014లో హయావో గౌరవ ఆస్కార్‌ను కూడా అందుకున్నారు. కంప్యూటర్ గ్రాఫిక్స్‌లో ప్రత్యేక శైలితో హయావో ఆకట్టుకున్నాడు. గడిచిన దశాబ్దంలో తాను పనిచేయడం సంతోషకరంగా ఉందన్నాడు. 83 ఏళ్ల జపాన్ యానిమేటర్ హయావో మియాజాకి తీసిన ద బాయ్ అండ్ ద హీరన్ చిత్రానికి గ్లోడెన్ గ్లోబ్ అవార్డు కూడా దక్కింది. డిస్నీ తీసిన ఎలిమెంటల్, స్పైడర్ మ్యాన్ ఎక్రాస్ ద స్పైడర్ వర్స్ చిత్రాలను బీట్ చేసిందా సినిమా. ఓ చిన్న పిల్లోడు రెండో ప్రపంచ యుద్ధ సమయంలో తల్లికి దూరమైన తర్వాత ఓ బాతు లాంటి పక్షికి దగ్గరవుతాడు. ఆ కథాంశంతోనే బాయ్ అండ్ ద హీరన్ చిత్రాన్ని తీశారు.




# విశాఖకు అల్లు అర్జున్

## భారీగా తరలివచ్చి స్వాగతించిన అభిమానులు


అల్లు అర్జున్ 'పుష్ప 2' సినిమా షూటింగ్ కోసం విశాఖపట్నం వెళ్లారు. ఇప్పుడు ఈ రెండో పార్టు ఆగస్టు 15న విడుదలవుతోంది. అందుకోసం షూటింగ్ కూడా త్వరితగతిని పూర్తి చెయ్యడానికి చూస్తున్నారు. ఈ సినిమాకి దర్శకుడు సుకుమార్, నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్. ఇప్పుడు ఈ సినిమా షూటింగ్ కోసమని విశాఖపట్నం వెళ్లిన అల్లు అర్జున్‌కి విశాఖ విమానాశ్రయంలో అయన అభిమానులు ఘన స్వాగతం పలికారు. అతను హైదరాబాదు నుండి విశాఖపట్నం బయలుదేరగానే విశాఖ విమానాశ్రయానికి పెద్ద ఎత్తున అల్లు అర్జున్ అభిమానులు చేరుకున్నారు. విమానాశ్రయం నుండి బయటకి వచ్చిన అర్జున్ అభిమానులకి అభివాదం చేస్తూనే ఇక తాను బస చేసిన హోటల్ వరకు వెళ్లారు. అల్లు అర్జున్ కూడా ఇంతమంది అభిమానులు వస్తారని ముందుగా ఊహించి వుండరు. మామూలుగా సినిమా నటులు హైదరాబాదు నుండి బయట ప్రదేశాలకి వెళ్ళినప్పుడు విమానాశ్రయం దగ్గర కొంతమంది అభిమానులు ఉంటూ వుంటారు. కానీ అర్జున్ విషయంలో అలా కాకుండా కొన్ని వేలమంది అభిమానులు విమానాశ్రయానికి రావటంతో పాటు, తన అభిమాన నటుడు వాహనం ముందు కొన్ని వందల మోటారు సైకిళ్లతో ప్రయాణం చేస్తూ పూల వర్షం కురిపించారు. అల్లు అర్జున్ కి ఇప్పుడు ఎంత క్రేజ్ వుంది అనేది తెలుస్తోంది. సుకుమార్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రాన్ని సుకుమార్ రైటింగ్స్ అసోసియేట్‌తో మైత్రీమూవీ మేకర్స్ నిర్మిస్తుంది. ఈ చిత్రం తాజా షెడ్యూల్ ఈ రోజు నుంచి వైజాగ్‌లో ప్రారంభమైంది. అభిమానులు ఆప్యాయతను చూసి ఐకాన్‌స్టార్ ఫిదా అయిపోయారు.

# ముగ్గురు చెల్లెళ్ల అన్నయ్యగా చిరంజీవి



'జగదేకవీరుడు-అతిలోక సుందరి'లోని వినోదం, 'హిట్లర్'లోని సెంటిమెంట్ రెండూ కలిస్తే 'విశ్వంభర'. ఫిల్మ్ సర్కిల్స్‌లో వినిపిస్తున్న మాట ఇది. చిరంజీవి చాలాకాలం తర్వాత చేస్తున్న సోషియో ఫాంటసీ సినిమా ఇది. ఊహలకందని కథ, కథనాలతో సృష్టి, స్థితి, లయ.. ఈ మూడింటి నేపథ్యంలో ఈ సినిమా సాగుతుందని వినికిడి. ఓవైపు సమకాలీన సమాజంలో కథ నడుస్తూ.. మరోవైపు మానవాతీత శక్తులతో చిరంజీవి పోరాటాలు చేయడం ఇందులో కొత్తగా ఉండే అంశం అని సమాచారం. చిరంజీవికి జోడీగా త్రిష నటిస్తున్నారు. ఇదిలావుంటే.. కథ రీత్యా ఇందులో చిరంజీవికి ముగ్గురు చెల్లెళ్లుంటారని తెలిసింది. ఆ ముగ్గురిలో ఓ చెల్లెలిగా 'నాని గ్యాంగ్‌లీడర్'ఫేం సురభి నటిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. 70శాతం గ్రాఫిక్స్‌తో చిరంజీవి కెరీర్‌లోనే అంత్యంత భారీ బడ్జెట్ సినిమాగా యూవీ క్రియేషన్స్‌వారు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. కథ డిమాండ్ మేరకు 13 భారీ సెట్లను కూడా నిర్మిస్తున్నారట. వశిష్ట దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం సంక్రాంతి కానుకగా విడుదల కానున్న విషయం తెలిసిందే.

# రహస్యతో కిరణ్ అబ్బవరం ప్రేమ



## త్వరలోనే పెళ్లిపీటలు ఎక్కబోతున్నట్లు వెల్లడి

టాలీవుడ్ లో ఇంకో యువ నటుడు పెళ్లి పీటలు ఎక్కబోతున్నాడు. తనదైన శైలిలో, యాసతో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం ఏర్పరచుకున్న యువ నటుడు కిరణ్ అబ్బవరం ఇప్పుడు వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టబోతున్నారు. 'రాజావారు రాణిగారు' సినిమాతో తెలుగులో నటుడిగా ఆరంగేట్రం చేసిన కిరణ్ ఇప్పుడు అదే సినిమాలో కథానాయికగా చేసిన రహస్యని వివాహం చేసుకోబోతున్నాడు. ఈ విషయాన్నీ అయన అధికారికంగా ప్రకటించారు. తన పక్కన కథానాయికగా చేసిన సహచర నటిని కిరణ్ అబ్బవరం పెళ్లిచేసుకోబోతున్నారని ప్రకటించారు. వీరిద్దరూ ఆ సినిమా విడుదలైన దగ్గర నుంచి ప్రేమలో వున్నట్టుగా తెలుస్తోంది. గత కొన్ని నెలలుగా ఇద్దరూ ఇక వివాహ బంధంలోకి అడుగు పెట్టాలని అనుకున్నారని, అందుకు తమ కుటుంబంలోని పెద్దల అనుమతి తీసుకున్నారని తెలిసింది. కిరణ్ అబ్బవరం, రహస్య గత ఐదేళ్లుగా ప్రేమించుకుని, రిలేషన్ షిప్ లో ఉంటున్నారు అని ఈ ప్రకటనలో తెలిపారు. ఈ వారమే ఇరు కుటుంబాల పెద్దల సమక్షంలో వీరి నిశ్చితార్థం జరగనుంది అని తెలిపారు. తన జీవితాన్ని ఎప్పుడూ ప్రైవేట్ గా ఉంచుకుంటారు కిరణ్ అబ్బవరం. తన వ్యక్తిగత విషయాలు బయటకు ఫోకస్ కానివ్వరు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యుల సమక్షంలో సింపుల్ గా, ప్రైవేట్ గా ఈ నిశ్చితార్థ కార్యక్రమం జరగనుంది. ఈ నిశ్చితార్థం, పెళ్లికి సంబంధించిన తేదీలు, ఇతర వివరాలు త్వరలో కిరణ్ అబ్బవరం తరపున అతని టీమ్ వెల్లడించనుంది. కెరీర్ పరంగా చూస్తే కిరణ్ అబ్బవరం ప్రస్తుతం 'దిల్ రూబా' సినిమాతో పాటు 1970వ దశకం నేపథ్యంతో సాగే ఓ పీరియాడిక్ మూవీ చేస్తున్నారు. ఈ చిత్రాల పూర్తి వివరాలు త్వరలో తెలియజేస్తారు.

# ధిక్కార స్వరానికి దక్కిన గౌరవం



## ఉద్యమకారుడు వేణుగోపాల్‌రెడ్డికి టీ-సాట్ సీఈవో పదవి గర్వకారణం

- మీడియా అకాడమీతో కలిసి పని చేయాలి
- మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి
- ప్రభుత్వ రంగ చానెళ్లలో నెం.1గా తీర్చిదిద్దుతాం : బాధ్యతలు స్వీకరించిన బోదనపల్లి వేణుగోపాల్‌రెడ్డి
- ఉద్యమ నాయకులకు పదవులు దక్కడం గర్వకారణం : జనంసాక్షి ఎడిటర్ రహమాన్

టీ-సాట్‌ను మరింత విస్తరించి గ్రామీణులకు చేరువ చేయాలని మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో తెలంగాణ స్కిల్, అకడమిక్ అండ్ ట్రైనింగ్ టి-శాట్ నెట్వర్క్ ఛానళ్ల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్(సీఈవో)గా ప్రముఖ పాత్రికేయులు బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి అధికారిక బాధ్యతలు స్వీకరించారు. మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ ఐటీ శాఖ అదనపు కార్యదర్శి కిరణ్ కుమార్, ఇతర సీనియర్ జర్నలిస్టుల సమక్షంలో బాధ్యతలు తీసుకున్నారు.

- హైదరాబాద్ బ్యూరో, మార్చి 11 (జనంసాక్షి)

జర్నలిస్టు సాధిక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మీడియా అకాడమీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ వేణు ఉద్యమకారుడని, ఉద్యమకారునికి సహజంగా ఆవేశం, ఆలోచన రెండూ ఉంటాయని తెలిపారు. ఆలోచన, ఆవేశం రెండు సమపాళ్లలో ఉన్నవాడు వేణు అన్నారు. వివిధ సంస్థల్లో సీనియర్ జర్నలిస్టుగా పనిచేసి, ఇండిపెండెంట్ జర్నలిస్టుగా ప్రజా సమస్యలను నిరంతరం ప్రశ్న రూపంలో వెలికితెచ్చిన బోదనాపల్లి వేణుగోపాల్ రెడ్డి టి-సాట్ సీఈవోగా నియామకం కావడం గర్వకారణమన్నారు. టీ-సాట్‌ను విస్తరించాలన్నారు. ప్రభుత్వ ఆకాంక్షల మేరకు టీ-సాట్ లక్ష్యం కోసం పని చేయాలన్నారు. మీడియా అకాడమీకి కూడా టీ-సాట్ సహకరించాన్నారు. కొన్ని అంశాలను ప్రజల వద్దకు చేర్చేందుకు సీ-సాట్‌తో మీడియా అకాడమీ కలిసి పని చేస్తుందన్నారు. విలేకరులకు టీ-సాట్ ద్వారా శిక్షణ ఇవ్వవచ్చని సూచించారు. లక్ష్యం నెరవేరేందుకు పట్టుదలతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చే దిశగా నిరుద్యోగులకు కాంపిటిటివ్ ఎగ్జామ్స్‌ను సిద్ధం చేయడం, పాఠశాల పిల్లలకు అకడమిక్ అంశాలను బోధించే కార్యక్రమాల ను రూపొందించడంతో పాటు ఇంకా విస్తరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానంగా వ్యవసాయం, రైతులు, గ్రామీణు లకు, వైద్యానికి సంబంధించిన అంశాలను టి-సాట్ మాధ్యమం ద్వారా చేరవేయాలని, ఆ దిశగా విస్తరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటీ శాఖ అదనపు కార్య దర్శి కిరణ్ కుమార్, అంబేద్కర్ యూనివర్శిటి రిజిస్ట్రార్ ఎవిఆర్ ఎన్ రెడ్డి, తెలంగాణ మాసపత్రిక ఎడిటర్ కోడూరి శ్రీనివాస్‌రావు, మైక్ టీవీ ఛైర్మన్ అప్పిరెడ్డి, సీఈవో సతీష్, ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేష్, బిగ్ టీవీ చీఫ్ ఎడిటర్ పీవీ శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు సారథి, సూరజ్, బుచ్చన్న, సాధిక్, పరిపూర్ణా చారి, సీఈవో కుటుంబ సభ్యులు, టి-సాట్ సిబ్బంది పాల్గొన్నారు.




## టీ-సాట్‌ను మొదటి ర్యాంకుకు తీసుకెళ్తాం


*సీఈవో వేణుగోపాల్‌రెడ్డి*

టీ-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ టీ-సాట్ సీఈవోగా నియమించిందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టీ-సాట్ సిబ్బందిలో ఒకరిగా కలిసి పని చేస్తానని అన్నారు. ప్రభుత్వ నిర్ణయాలను ప్రజల వద్దకు తీసుకెళ్లేందుకు టీ-సాట్ ప్రత్యేక కృషి చేయాలన్నారు. భవిష్యత్‌లో టీ-సాట్‌ను మొదటి ర్యాంకుకు తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వం అందుకు సహకరిస్తుందని తెలిపారు. తెలంగాణ కల్చర్, నూతన వ్యవసాయ విధానాలు, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేర్చేందుకు ఒక బులిటెన్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రెస్ అకాడమీ, జర్నలిస్టుల శిక్షణ కార్యక్రమాలను కూడా టీ-సాట్ ప్రసారం చేస్తుందని తెలిపారు. టీ-సాట్ ద్వారా మరో రెండు చానెళ్లను పెంచుకుంటామని తెలిపారు.

## విద్యార్థి ఉద్యమాల నాయకులు నిస్వార్థంగా పని చేస్తారు

*జనంసాక్షి ఎడిటర్, ఉద్యమ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం రహమాన్*







సీనియర్ జర్నలిస్టు వేణుగోపాల్‌రెడ్డి విద్యార్థి దశనుంచే రాజకీయాలను అలవర్చుకున్నారని జనంసాక్షి ఎడిటర్ ఎంఎం రహమాన్ అన్నారు. విద్యార్థి దశ నుంచే ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి వచ్చిన వెంకట్‌కు, వేణుగోపాల్‌కు పదవులు దక్కడం గర్వకారణమన్నారు. టీ-సాట్ సీఈవోగా వేణుగోపాల్‌రెడ్డిని నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు రాజకీయాలు అవసరమా? అన్న చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఉద్యమ నాయకులకు పదవులు దక్కడం ఎంతో గర్వకారణమన్నారు. ఇది రేవంత్‌రెడ్డి ఇచ్చిన పెద్ద బహుమానంగా చూడాలన్నారు. గత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జర్నలిస్టు తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక కీలక భూమిక పోషించిందన్నారు. అప్పట్లో మాట్లాడటమే నేరంగా ఉన్న పరిస్థితుల్లో, నిర్బంధాలను ఛేదించి వేణుగోపాల్‌రెడ్డి ముందుకు నడిచాడని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, కాబోయే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో నాలుగు గంటలపాటు రాష్ట్రంలో రాజకీయాపైన చర్చించామని, 60-70 సీట్లను గెలుస్తుందని ఎన్నికలకు ముందు చర్చించామని తెలిపారు. విద్యార్థులు రాజకీయాల్లోకి ఇంకా చురుగ్గా రావాలని సూచించారు. యూనివర్సిటీల్లోనూ ఎన్నికలు జరగాలన్నారు. విద్యార్థి దశలో నుంచి రాజకీయాల్లోకి వచ్చినవారు క్రియాశీలకంగా, స్వచ్ఛందంగా ప్రజలకు సేవ చేస్తారని, విద్యార్థి దశలోకి వచ్చినట్లు నుంచి రాజకీయాల్లోకి వచ్చి వారు తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. టీ-సాట్ ద్వారా యువతకు మంచి భవిష్యత్‌ను అందించాలని ఆకాంక్షించారు. అనంతరం ఉద్యమ జర్నలిస్టుల తరుపున సన్మానించారు.

## వేణుకు పదవి దక్కడం గర్వకారణం

*-టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ*



వేణుగోపాల్‌రెడ్డి విద్యార్థి సంఘం నాయకుడిగా తన జీవితాన్ని మొదలుపెట్టి జర్నలిస్టుగా, సామాజిక స్పృహతో ఆయన కృషి చేశారని, అందుకే వేణుగోపాల్‌రెడ్డికి టీ-సాట్ సీఈవోగా అవకాశం వచ్చిందని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ అన్నారు. విద్యార్థి సంఘాలకు, ఉద్యమకారులకు, జర్నలిస్టులకు సరైన గౌరవం దక్కిందని తెలిపారు. వ్యవసాయ, ఇరిగేషన్ రంగాలపై చర్చలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించారన్నారు. వేణుకు గౌరవం దక్కడం అందరికీ గర్వకారణమన్నారు.

## టీజీ వెంకటేశ్ తల్లి దశదినకర్మ కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ గుప్త



**కర్నూలు, మార్చి 11 (జనంసాక్షి) :** మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ తల్లి టీజీ గౌరమ్మ వైకుంఠ సమారాధన కార్యక్రమంలో ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా పాల్గొని నివాళ్లర్పించారు. కర్నూలులోని న్యూ సంకల్‌బాగ్ ఎన్‌ఆర్‌పేట్‌లోని వెంకటేశ్ స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు. ఆయన వెంట ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అదనపు కార్యదర్శి కటకం శ్రీనివాస్, ఐవీఎఫ్ రాష్ట్ర యువజన కోశాధికారి నరేశ్ గుప్తా, ఐవీఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల రజనీకాంత్ ఉన్నారు.

## కాంగ్రెస్ తీర్థం తీసుకున్న దేవకర్ణ..



**గోదావరిఖని, మార్చి 11, (జనంసాక్షి) :** స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కాల్వ లింగస్వామి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్ చేతులమీదుగా మాజీ కౌన్సిలర్ ఆరే దేవకర్ణకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కాలనీ అధ్యక్షుడు గుండేటి రాజేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు యుగంధర్,41వ డివిజన్ అధ్యక్షుడు ఫజల్‌బేగ్, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కుడిదల శివ, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దామూక రాజిరెడ్డి, పవన్, ఉమారాణి, ఖమర్, అబ్బు తదితరులు పాల్గొన్నారు.


## మున్సిపల్ చైర్ పర్సన్‌పై అవిశ్వాసానికి రంగం సిద్ధం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 11 (జనం సాక్షి) :** కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ నిట్టు జాహ్నవిపై అవిశ్వాస తీర్మానానికి రంగం సిద్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు అవిశ్వాసం కోరుతూ జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. కామారెడ్డి పట్టణ మున్సిపల్ ఛైర్ పర్సన్ నిట్టు జాహ్నవిపై మున్సిపల్ కౌన్సిలర్లు సోమవారం అవిశ్వాస నోటీసు ఇచ్చారు. అవిశ్వాసానికి సరిపోయే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు తమ సంతకా లతో కూడిన నోటీసును జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ కు అందజేశారు. అవిశ్వాస ప్రక్రియకు అనుమతించాలని జిల్లా కలెక్టర్ ను డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు కోరారు. అనంతరం వైస్ ఛైర్ పర్సన్ గడ్డం ఇందూ ప్రియ చంద్రశేఖర్ రెడ్డి, ఉరుదొండ వనిత రవి, అధ్వర్యంలో కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న క్యాంపు లో విహారయాత్రలకు వెళ్లారు.

## కెసిఆర్ మళ్లీ వస్తే తెలంగాణ తాకట్టు పెడుతుండే..

- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల ప్రతినిధి, మార్చి 11 (జనంసాక్షి) :** గత అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుంటే రాష్ట్రాన్ని తాకట్టు పెట్టేవాడని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాల పట్టణం లో ని మార్కెండేయ టెంపుల్ అవరణలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ నుండి మున్సిపల్ చైర్మన్ జ్యోతి, ఇద్దరు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం మళ్ళీ వచ్చి ఉంటే కెసిఆర్ తెలంగాణను ఆంధ్రప్రదేశ్ కు తాకట్టు పెట్టావాడని విమర్శించారు. కృష్ణ నది జలాల కేటాయింపు కోసం ఆంధ్ర తో యుద్దానికైనా సిద్ధమని అన్నారు నాకు పదవి వచ్చిన రాకపోయినా నేను జగిత్యాల అభివృద్ధి చేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మూడు నెలల్లోనే 30 వేల ఉద్యోగాలు భర్తీ చేసామని, 5 సంవత్సరాల కాలంలో ఆరు లక్షల ఉద్యోగులు భర్తీ చేస్తామని యువతకు భరోసా ఇచ్చారు. కేటీఆర్, హరీష్ రావులకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఛాలెంజ్ విసిరారు. 2004కు ముందు సిరిసిల్ల, సిద్ధిపేటతో జగిత్యాల లో జరిగిన అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. 100 కోట్ల నిధుల తో జగిత్యాల యావర్ రోడ్డు వెడల్పు చేస్తానని, కాళేశ్వరం ప్రాజెక్ట్ తో దేశంలో తెలంగాణ పరువు పోయిందని గతప్రభుత్వాన్ని విమర్శించారు. సమాచార హక్కుకు చట్టభద్దత కల్పించిది కాంగ్రెస్ పార్టీని గుర్తు చేశారు. సమాచార హక్కు ను నిర్వీర్యం చేసింది బీజేపీ పార్టీనేనని, బీజేపీ అధికారం లో కి వస్తే రాజ్యంగాన్ని మర్చి రిజర్వేషన్ ల ను రద్దు చేసే కుట్ర జరుగుతుందని జాతీయస్థాయి లో మహిళాల కు రైళ్లల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని, బీజేపీ అవినీతి నిర్మూలన మాటలు ఆచరణలో లో నే కార్యరూపందల్చడం లేదని ద్యుయ్యాబట్టారు

మున్సిపల్, పంచాయతీ రాజ్ చట్టాలలో మార్పులు చేసి బలహీన వర్గాల కు అవకాశం కల్పించమని దశబ్ద కాలంగా కెసిఆర్ కు ప్రజలు అవకాశం కల్పించారని కేసిఆర్ ప్రజలను దశబ్దకాలంగా మోసం చేశారని , ప్రజల ఆకాంక్షల ను నెరవేర్చలేక పోయారని, నీటి కేటాయింపులో తెలంగాణకు అన్యాయం జరిగిందని 10 సంవత్సరాల కాలంలో 20 కోట్ల ఉద్యోగాలు ఎమ్ అయ్యాయి మోదీని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆహార భద్రత కల్పించే దిశగా ఆర్ఎఫ్‌సీఎల్

- సీజీఎం సుధీర్‌కుమార్ ఝూ..



**గోదావరిఖని, మార్చి 11, (జనంసాక్షి) :** ఆర్ఎఫ్‌సిఎల్ అనేది దేశంలో వ్యవసాయోత్పత్తిని పెంచడం కోసం రైతులకు సరసమైన ధరలకు తగినంత, సకాలంలో యూరియాను అందించడానికి 'మేక్ ఇన్ ఇండియా'చొరవతో భారత ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్,ఇది పౌరులందరికీ ఆహార భద్రత కల్పించే దిశగా భారతదేశాన్ని తీసుకెళ్లడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.ఆర్ఎఫ్‌సిఎల్ శనివారం నాటికి 2023-2024 ఆర్థిక సంవత్సరంలో రైల్వేల ద్వారా 350 రేక్‌ల యూరియాను పంపింది.ఈ సందర్భంగా ఆర్ఎఫ్‌సిఎల్ సీజీఎం సుధీర్‌కుమార్ ఝూ,ఆర్ఎఫ్‌సిఎల్ అధికారులు, కార్మికులు 350వ యూరియా రవాణా గూడ్స్ రైలును జెండా ఊపి ప్రారంభించారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-2024లో ఆర్ఎఫ్‌సిఎల్ తెలంగాణ, పొరుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు 10.34 లక్షల మెట్రిక్ టన్నుల వేప పూతతో కూడిన యూరియాను పంపింది. ఇందులో తెలంగాణకు 418805.64 మెట్రిక్ టన్నులు, ఆంధ్రప్రదేశ్‌కు 144198.90 మెట్రిక్ టన్నులు, కర్ణాటకకు 166322.70 మెట్రిక్ టన్నులు, మహారాష్ట్రకు 69860.43 మెట్రిక్ టన్నులు, ఛత్తీస్‌గఢ్‌కు 78051.15 మెట్రిక్ టన్నులు, తమిళనాడుకు 93770.73 మెట్రిక్ టన్నులు, మధ్యప్రదేశ్‌కు 63217.98 మెట్రిక్ టన్నులు పంపబడింది.ఆర్ఎఫ్‌సీఎల్ తరపున చీఫ్ జనరల్ మేనేజర్ సుధీర్ కుమార్ ఝూ, పెద్దపల్లి జిల్లా పరిపాలన అండ్ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వంకు, కేంద్ర రసాయన అండ్ ఎరువుల మంత్రిత్వ శాఖకు, భారతీయ రైల్వే అండ్ ఇతర వాటాదారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105